RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:141 SUNDAY ,NOVEMBER 1 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :141 ఆదివారం, నవంబర్ 1, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI







ఆదిలాబాద్‌లో నేడు బీఆర్ఎస్ రైతు గర్జన'

సభకు సర్వం సిద్ధం

కరువు ప్రాంతంగా ప్రకటించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

ప్రధాన ఆకర్షణగా కేటీఆర్ హాజరు గులాబీ మయమైన ఆదిలాబాద్ పట్టణం

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆదిలాబాద్: విమర్శలకు భయపడేది లేదు.. రైతుల కోసమే పోరాటం జోగు రామన్న రైతాంగ సమస్యలే అజెండాగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించనున్న మిగతా2లో

తెలంగాణలో భారీగా రోహింగ్యాల చొరబాట్లు

కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు..!

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అండతోనే విదేశీయులకు పాతబస్తీలో ఓటు హక్కు లభించిందని ధ్వజం..!



తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్ర భద్రతకు తీవ్ర ముప్పుగా మారిన రోహింగ్యాల ఉనికి: పాతబస్తీ వేదికగా రాజకీయ ప్రయోజనాలు పొందుతున్నారని మండిపాటు తెలంగాణ రాష్ట్రంలో భారీ సంఖ్యలో రోహింగ్యాలు చొరబడ్డారని, వారందరికీ ఇక్కడి కొన్ని రాజకీయ పార్టీలు రక్షణగా నిలుస్తున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. మిగతా2లో

గత పాలకుల కంటే

మెరుగైన పాలన అందిస్తున్నాం..

ఎన్టీఆర్, బాబు, వైఎస్సార్, కేసీఆర్‌లను మించిన సంక్షేమ పాలన సీఎం రేవంత్ రెడ్డి

కేసీఆర్ చేసిన అక్రమాలు స్కామ్‌లు మినహా గత పథకాలన్నీ కొనసాగిస్తున్నాం



తెలంగాణ పత్రిక ప్రతినిధి ఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్సార్‌లతో పాటు మాజీ సీఎం కేసీఆర్ కంటే తాను ఎంతో మెరుగ్గా పాలన అందిస్తున్నానని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గత ప్రభుత్వాల హయాంలో అమలు చేసిన మంచి పథకాలను కొనసాగిస్తూనే, ప్రజలకు అదనంగా సరికొత్త సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నామని తెలిపారు. ఢిల్లీలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల ఇష్టాగోష్టి సమావేశంలో ముఖ్యమంత్రి సుదీర్ఘంగా మాట్లాడారు. సంక్షేమంలో సరికొత్త అధ్యాయం: గతంలో ఎన్టీఆర్ రూ.2 కేకిలో బియ్యం ఇస్తే, తమ ప్రజా ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తోందని సీఎం గుర్తుచేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తెచ్చిన ఉచిత విద్యుత్ పథకాన్ని నిరాటంకంగా 2లో

సంక్షేమంలో సరికొత్త అధ్యాయం

నీటిపారుదల రంగానికి జరిగిన అన్యాయానికి కేసీఆరే బాధ్యుడు

మెట్రో ప్రాజెక్టుకు అడ్డుపుల్లలు

మియాపూర్ భూములపై కన్ను

విపక్షాల అడ్డంకులను ఐక్యంగా ఎదుర్కొందాం

ప్రధాని నరేంద్ర మోదీ

దేశంలో మొట్టమొదటిసారిగా ఓట్ చోరీకి పాల్పడింది కాంగ్రెస్ పార్టీయేనని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి: దేశాభివృద్ధిని ఏ శక్తి అడ్డుకోలేదని, విపక్షాల కుట్రలను ప్రజలంతా ఐక్యంగా ఎదుర్కోవాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకునే 'దిమా గీ నక్సల్స్' పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. భారత వ్యతిరేక శక్తులన్నీ ఏకమై, దేశంలో విభజనను ప్రోత్సహించేందుకు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. సామాజిక మాధ్యమాల వేదికగా అబద్ధాలను, వదంతులను వ్యాప్తి చేస్తూ అస్థిరతను సృష్టించే పనిలో నిమగ్నమయ్యాయని మండిపడ్డారు. "ఇప్పుడు 2లో


సన్న బియ్యం ధరలకు చెక్ అక్రమ నిల్వలపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం..!

రూ.66కే బియ్యం లభ్యమయ్యేలా చర్యలు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి

హైదరాబాద్: తెలంగాణలో సన్న బియ్యం ధరల పెరుగుదలపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎల్ నినో పేరుతో ధరలు పెంచినా లేదా అక్రమ నిల్వలతో కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు మరియు రైస్ మిల్లర్లతో జరిపిన చర్చల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై ఉక్కు పాదం మోపుతామని స్పష్టం చేశారు. బిపిటి రకం బియ్యం ధర కిలో రూ.66 మించకుండా చర్యలు 2లో




సన్న ధాన్యం స్వాహా..

దొడ్డు బియ్యంతో దగా..!

- మూడు జిల్లాల్లో 16 మిల్లులపై సీఐడీ అధికారుల మెరుపు దాడులు..!
- రూ.1.69 కోట్ల బోనస్ నిధులు బొక్కేసిన ఘరానా మిల్లర్లు..!
- 14 మంది మిల్లర్ల అరెస్ట్.. రంగారెడ్డి, నల్గొండకూ విస్తరిస్తున్న విచారణ..!

హైదరాబాద్ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ కోసం కేటాయించిన సన్న రకం ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో విక్రయించి, ఆ స్థానంలో చౌకైన దొడ్డు రకం బియ్యాన్ని సరఫరా చేశారనే ఆరోపణలపై తెలంగాణ సీఐడీ విభాగం ఉక్కుపాదం మోపింది.



దేశంలో మొట్టమొదటిసారిగా ఓట్ చోరీకి పాల్పడింది కాంగ్రెస్ పార్టీయేనని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఎన్నికల వ్యవస్థను, ఓటింగ్ ప్రక్రియను దుర్వినియోగం చేస్తూ ఓట్ల అక్రమాలకు తెరలేపిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్నామని చెప్పుకునే కాంగ్రెసే, గతంలో అనేకసార్లు ఎన్నికల నిబంధనలను బొందపెట్టి రాజకీయ ప్రయోజనాలు పొందిందని విమర్శించారు. ప్రస్తుతం ఆ పార్టీ నేతలు సచ్ఛీలత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చేసిన ఓట్ల మోసాలు, అక్రమ రాజకీయాల వల్ల దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతిందని మండిపడ్డారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరని, బీజేపీ ఎల్లప్పుడూ పారదర్శకమైన ప్రజాస్వామ్యానికే కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

సరూర్‌నగర్‌లో అక్రమ సరోగసి గుట్టురట్టు అండాల విక్రయాల మాఫియాపై పోలీసుల ఉక్కుపాదం..!

రహస్య స్థావరంపై పోలీసు దాడులు

పలువురు మహిళలను అదుపులోకి తీసుకున్న అధికారులు

రంగంలోకి దిగిన పోలీసులు: నిందితుల కోసం ముమ్మర దర్యాప్తు




తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్: రాజధాని నగరంలోని సరూర్‌నగర్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న అక్రమ సరోగసి, అండాల విక్రయాల ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా

రైస్ మిల్లుల తనిఖీల్లో తీవ్ర నిర్లక్ష్యం

నిజామాబాద్ డీసీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి సస్పెండ్..

తెలంగాణ పత్రిక ప్రతినిధి నిజామాబాద్: రైస్ మిల్లుల తనిఖీల్లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిన నిజామాబాద్ జిల్లా పౌరసరఫరాల అధికారి డీసీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డిపై ప్రభుత్వం వేటు వేసింది. విధుల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినందుకు ఆయనను సస్పెండ్ చేస్తూ పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ జిల్లాలోని వివిధ రైస్ మిల్లుల్లో మిల్లింగ్ ప్రక్రియ, మిల్లుల్లో నిల్వ ఉండాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) బియ్యంరైస్ మిల్లుల తనిఖీల్లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిన నిజామాబాద్ జిల్లా పౌరసరఫరాల అధికారి డీసీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డిపై ప్రభుత్వం వేటు వేసింది. మిగతా2లో



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

గత పాలకుల కంటే మెరుగైన పాలన అందిస్తున్నాం..

50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నామని వివరించారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు రూ.10 వేల రైతుబంధు ఇస్తే, తమ ప్రభుత్వం రైతుభరోసా కింద రూ.12 వేలకు పెంచిందని తెలిపారు. కేసీఆర్ హయాంలో జరిగిన స్కామ్‌లు, అక్రమాలను పక్కనబెట్టి, మిగిలిన సంక్షేమ పథకాలన్నింటినీ కొనసాగిస్తున్నామని వెల్లడించారు.

నీటిపారుదల రంగానికి జరిగిన అన్యాయానికి కేసీఆరే బాధ్యుడు:

రాష్ట్రంలో గత 30 ఏళ్లుగా వివిధ హోదాల్లో ఉన్న కేసీఆర్ వల్లే జలవనరుల పరంగా తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని రేవంత్ రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టును నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) మార్గదర్శకాల ప్రకారమే పునరుద్ధరిస్తామని స్పష్టం చేశారు. నీళ్లు నిలిపే పరిస్థితి లేకపోవడం వల్లే ప్రాజెక్టును ప్రస్తుతం ఉపయోగించడం లేదని, దీనిపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్థరహితమని ఖండించారు. గోదావరి నీటిని ఆంధ్రప్రదేశ్‌కు ఇస్తున్నారనే ఆరోపణలను తోసిపుచ్చారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 152 మీటర్లకు పెంచేలా మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించామని, కృష్ణాలో 500 టీఎంసీలు, గోదావరిలో 1,000 టీఎంసీలు తెలంగాణ వాడుకోవడానికి ఎన్వోసీ ఇస్తే గోదావరి–కావేరి అనుసంధానానికి తమ అభ్యంతరం లేదని పేర్కొన్నారు.

మెట్రో ప్రాజెక్టుకు అడ్డుపుల్లలు:

హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్రం నిధులు, రుణం రాకుండా కేటీఆర్, కిషన్ రెడ్డి కలసి అడ్డుపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకే ఎల్‌అండ్‌టీ ప్రాజెక్టును టేకోవర్ చేశామని, రుణ సహాయం విడుదలయ్యే సమయంలో రాజకీయ కుట్రలతో ఆపేశారని మండిపడ్డారు.

మియాపూర్ భూములపై కన్ను:

మియాపూర్ ప్రాంతంలో ఉన్న 550 ఎకరాల విలువైన ప్రభుత్వ భూములను కాజేసేందుకు కేసీఆర్ ఆయన బంధువులు తీవ్రంగా ప్రయత్నించారని ముఖ్యమంత్రి ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ భూముల కేటాయింపులు, కేసులపై ప్రత్యేకంగా దృష్టి సారించి దర్యాప్తు వేగవంతం చేశామని స్పష్టం చేశారు. కేబీఆర్ పార్క్ వద్ద ఫ్లైఓవర్ డిజైన్ మార్చడం ద్వారా రూ.2,600 కోట్ల ప్రజాధనాన్ని ఆదా చేశామని వివరించారు. అలాగే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగమంతా జనగణన విధుల్లో నిమగ్నమై ఉన్నందున ఇప్పట్లో జీహెచ్‌ఎంసీ ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదని సీఎం స్పష్టం చేశారు.

ఆదిలాబాద్‌లో నేడు బీఆర్ఎస్ రైతు గర్జన' సభకు సర్వం సిద్ధం

రైతాంగ సమస్యలే అజెండాగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నేడు ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించనున్న బృహత్తర రైతు గర్జన సభకు సర్వం సిద్ధమైంది. పట్టణంలోని డైట్ కళాశాల మైదానంలో సాయంత్రం 5 గంటలకు ఈ సభ ప్రారంభం కానుంది. రైతు గర్జన నేపథ్యంలో ఆదిలాబాద్ పట్టణమంతా గులాబీ జెండాలు, భారీ ఫ్లెక్సీలతో శోభాయమానంగా మారింది. ఈ భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ కార్యవర్గ అధ్యక్షుడు కె.టి.రామారావు (కేటీఆర్) ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జోగు రామన్న వెల్లడించారు. కరువుతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మండిపడ్డారు. ఆదిలాబాద్ జిల్లాను తక్షణమే కరువు ప్రాంతంగా ప్రకటించాలని, పంట నష్టపోయిన ప్రతి రైతుకు తక్షణ ఆర్థిక సాయం అందించాలని ఈ రైతు గర్జన వేదికగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఇదే సమయంలో, సభపై వచ్చిన వివిధ విమర్శలు, చనఖా–కొరటా ప్రాజెక్టుపై ఆరోపణల నిరాధార వ్యాఖ్యలను మాజీ మంత్రి జోగు రామన్న తీవ్రంగా ఖండించారు. తమ హయాంలోనే జిల్లా ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించామని తెలిపారు. రైతుల హక్కులు, సంక్షేమం కోసమే బీఆర్ఎస్ ఈ పోరాటం చేపడుతోందని, విమర్శలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రైతులు, పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై రైతు గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సన్న ధాన్యం స్వాహా.. దొడ్డు బియ్యంతో దగా..!

నిజామాబాద్, కరీంనగర్, ములుగు జిల్లాల్లోని రైస్ మిల్లులపై ఏకకాలంలో దాడులు నిర్వహించి 14 మంది మిల్లర్లను అరెస్ట్ చేసింది. రాష్ట్ర రైస్ మిల్లింగ్ రంగంలో ఈ చర్య తీవ్ర కలకలం రేపింది.

సీఎంఆర్ విధానం.. అక్రమాల వెలుగు

ప్రభుత్వం రైతుల నుంచి సేకరించిన ధాన్యాన్ని మిల్లర్లకు అప్పగించి, దానిని బియ్యంగా మార్చి తిరిగి పొందే ప్రక్రియనే కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) అంటారు. ఈ విధంగా సమకూరిన బియ్యాన్ని భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ)కి అందజేస్తారు. 2025-26 ఖరీఫ్ సీజన్‌లో సన్న రకం బియ్యం సరఫరాలో అక్రమాలు జరిగాయని పౌరసరఫరాల సంస్థ ప్రొక్యూర్‌మెంట్ జనరల్ మేనేజర్ అక్టోబర్ 24న ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సీఐడీ అధికారులు మూడు కేసులు నమోదు చేసి విచారణ వేగవంతం చేశారు. ప్రభుత్వం అందించిన సన్న రకం ధాన్యాన్ని మిల్లు యజమానులు బహిరంగ మార్కెట్‌కు మళ్లించి, ఆ స్థానంలో చౌకగా లభించే దొడ్డు రకం బియ్యాన్ని ఇచ్చారనేది ప్రధాన ఆరోపణగా ఉంది.

వేకువజామున ఆకస్మిక తనిఖీలు

ములుగు, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లోని 16 మిల్లుల్లో అధికారులు వేకువజామున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో 14 మిల్లుల్లో అక్రమాలు జరిగినట్లు అధికారులు గుర్తించారు. అరెస్టయిన వారిలో ములుగు జిల్లాకు చెందిన ఏడుగురు, నిజామాబాద్ జిల్లాకు చెందిన నలుగురు, కరీంనగర్ జిల్లాకు చెందిన ముగ్గురు మిల్లర్లు ఉన్నారు. నిజామాబాద్‌లో దాడుల సమయంలో ఇద్దరు మిల్లర్లు పరారవ్వడంతో వారి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

దొడ్డు బియ్యం సరఫరా.. ప్రభుత్వానికి నష్టం



సీఐడీ ప్రాథమిక విచారణ నివేదిక ప్రకారం, మూడు జిల్లాల్లోని 16 మిల్లులు సన్న రకానికి బదులుగా 3,385.820 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం బియ్యాన్ని సరఫరా చేశాయి. దీనివల్ల బోనస్ చెల్లింపుల రూపంలో ప్రభుత్వానికి సుమారు రూ.1.69 కోట్ల నష్టం వాటిల్లినట్లు అంచనా వేశారు. సరఫరా చేసిన దొడ్డు బియ్యంలో కొంత భాగాన్ని పొరుగు రాష్ట్రాల నుంచి తీసుకువచ్చినట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీంతో సీఎంఆర్ ఒప్పందం కింద సరఫరా చేసిన బియ్యం నాణ్యత, ప్రామాణికతపై తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ములుగు జిల్లాలో బయటపడ్డ వివరాలు

ములుగు జిల్లాకు సంబంధించి సీఐడీ దాఖలు చేసిన రిమాండ్ రిపోర్టులో కీలక అంశాలు వెలుగులోకి వచ్చాయి. 2025-26 ఖరీఫ్ కాలానికి సంబంధించి జిల్లాలోని 25 సీఎంఆర్ మిల్లులకు క్వింటాలుకు రూ.34.21 వ్యత్యాసంతో సన్న రకం ధాన్యాన్ని సాధారణ రకంగా మార్చుకునే వెసులుబాటు కల్పించారు. అయితే, అరెస్టయిన ఏడుగురు మిల్లర్లు సన్న రకం ధాన్యాన్ని బహిరంగ మార్కెట్‌లో విక్రయించి, చౌకైన దొడ్డు బియ్యాన్ని ఎఫ్‌సీఐకి అప్పగించారని సీఐడీ పేర్కొంది. దీనివల్ల సుమారు రూ.67 లక్షల నష్టం వాటిల్లిందని సమాచారం.

సీఎంఆర్ మిల్లింపులు.. నిరంతర సవాలు

రాష్ట్రంలో సీఎంఆర్ ధాన్యం మిల్లింపుల వ్యవహారం దీర్ఘకాలిక సమస్యగా మారింది. సెప్టెంబర్ నెల నివేదిక ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా 89 మిల్లులు 3.72 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని మళ్లించినట్లు వెల్లడైంది. దీని అంచనా విలువ రూ.927.16 కోట్లు. ఆ ఘటనల్లో 50 మంది మిల్లర్లపై 28 క్రిమినల్ కేసులు నమోదు చేసి, 26 మందిని అరెస్ట్ చేసినప్పటికీ మళ్లింపు చర్యలు కొనసాగుతుండడం సీఎంఆర్ పర్యవేక్షణ వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది.

ప్రజాధనానికి గండి.. ప్రజల్లో అసంతృప్తి

ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసే ధాన్యానికి మద్దతు ధరతో పాటు సన్న రకానికి ప్రత్యేక బోనస్ అందిస్తోంది. సన్న ధాన్యం తీసుకుని దొడ్డు బియ్యం అప్పగించడం ద్వారా ప్రభుత్వ ఖజానాకు గండిపడుతోంది. మరోవైపు మార్కెట్‌లో సన్న బియ్యం ధరలు పెరిగి సామాన్యులపై భారం పడుతున్న తరుణంలో, ప్రభుత్వ సన్న ధాన్యం మళ్లడంపై ప్రజాసంఘాలు నిరసన వ్యక్తం చేస్తున్నాయి.

చట్టపరమైన చర్యలు.. దర్యాప్తు విస్తరణ

అరెస్టయిన మిల్లర్లను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మిల్లర్ల కోసం సీఐడీ ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించి నల్గొండ, రంగారెడ్డి, మెదక్ వంటి ఇతర జిల్లాలకు కూడా దర్యాప్తును విస్తరించే అవకాశం కనిపిస్తోంది. సీఎంఆర్ వ్యవస్థను మరింత పటిష్టం చేసి నిందితులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐడీ అధికారులు స్పష్టం చేస్తున్నారు...

తెలంగాణలో భారీగా రోహింగ్యాల చొరబాట్లు కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు..!

రాజధాని హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అక్రమంగా నివసిస్తున్న రోహింగ్యాలను బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తమ స్వార్థ రాజకీయాల కోసం కాపాడుతున్నాయని బండి సంజయ్ మండిపడ్డారు. పాత బస్తీ ప్రాంతంలో చట్టవిరుద్ధంగా విదేశీయులకు ఓటు హక్కు కల్పించారని, దీని వెనుక పెద్ద ఎత్తున రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు. జాతీయ భద్రతకు ముప్పుగా పరిణమించిన ఇటువంటి చొరబాటుదారు లకు కొందరు రాజకీయ నాయకులు కొమ్ముకాయడం అత్యంత విచారకరమని ఆక్షేపించారు. విదేశీయులకు ఓటు హక్కు ఏ ప్రాతిపదికన కల్పించారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, భద్రతను పక్కనబెట్టి ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే ఈ రెండు పార్టీలు రోహింగ్యాలకు ఆశ్రయం ఇస్తున్నాయని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇకనైనా ఇటువంటి చర్యలకు స్వస్తి పలకాలని, చొరబాటుదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు...!

విపక్షాల అడ్డంకులను ఐక్యంగా ఎదుర్కొందాం
ప్రధాని నరేంద్ర మోదీ

భారత వ్యతిరేక శక్తులన్నీ ఏకమై, దేశంలో విభజనను ప్రోత్సహించేందుకు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. సామాజిక మాధ్యమాల వేదికగా అబద్ధాలను, వదంతులను వ్యాప్తి చేస్తూ అస్థిరతను సృష్టించే పనిలో నిమగ్నమయ్యాయని మండిపడ్డారు. "ఇప్పుడు దేశంలో ప్రతిపక్షాలు తమ బాధ్యతలను విడిచిపెట్టాయి. ఇవి నిరసనలకు బదులు అడ్డంకులు సృష్టించేవిగా మారాయి. నిరాశతో ఆ పార్టీలు దేశ అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తున్నాయి. వారు చేస్తున్నది నిరసనలు కావు, అడ్డంకులు. ఈ వ్యవహారాన్నే వాళ్లు రాజకీయంగా మార్చారు. వాళ్లు రాజ్యాంగ మర్యాదలను భగ్నం చేస్తున్నారు. మిత్రులారా.. ఈ శక్తులు దేశాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్నాయి. మాతృభూమి బిడ్డల మధ్య గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు" అని ప్రధాని పేర్కొన్నారు. ప్రజలంతా ఐక్యంగా ఉండాలని ప్రధాని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దేశ ఐక్యతే మనల్ని ఒక జాతిగా ముందుకు నడిపిస్తుందని ఆయన ఉద్ఘాటించారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన మార్గంలోనే నేడు దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని వ్యాఖ్యానించారు...

రైస్ మిల్లుల తనిఖీల్లో తీవ్ర నిర్లక్ష్యం
నిజామాబాద్ డీసీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి సస్పెండ్..

రైస్ మిల్లుల తనిఖీల్లో తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిన నిజామాబాద్ జిల్లా పౌరసరఫరాల అధికారి డీసీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డిపై ప్రభుత్వం వేటు వేసింది. విధుల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించినందుకు ఆయనను సస్పెండ్ చేస్తూ పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర ఉత్తర్వులు జారీ చేశారు. నిజామాబాద్ జిల్లాలోని వివిధ రైస్ మిల్లుల్లో మిల్లింగ్ ప్రక్రియ, మిల్లుల్లో నిల్వ ఉండాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) బియ్యం తనిఖీల విషయంలో అధికారులు ఉదాసీనంగా వ్యవహరించినట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీలలో డీసీఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి విధి నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం వహించినట్లు నిర్ధారణ కావడంతో ఈ సస్పెన్షన్ చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటించకుండా విధుల్లో నిర్లక్ష్యం వహించే ఏ ఒక్క అధికారినీ ఉపేక్షించేది లేదని కఠినంగా హెచ్చరించారు. ప్రభుత్వ ధాన్యాన్ని, రైస్ మిల్లుల నిల్వలను ఎప్పటికప్పుడు కచ్చితమైన లెక్కలతో తనిఖీ చేయాల్సిన బాధ్యత క్షేత్రస్థాయి అధికారులపై ఉందన్నారు. అక్రమాలకు తావిచ్చినా, తనిఖీల్లో ఆలస్యం చేసినా అధికారులపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ ఘటనతో పౌరసరఫరాల శాఖలోని మిగతా అధికారుల్లో కలకలం రేగింది...

సరూర్‌నగర్‌లో అక్రమ సరోగసి గుట్టురట్టు అండాల విక్రయాల మాఫియాపై పోలీసుల ఉక్కుపాదం..!

రాజధాని నగరంలోని సరూర్‌నగర్ పరిధిలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న అక్రమ సరోగసి, అండాల విక్రయాల ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి భారీగా చేరుకుని ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా సరోగసి, అండాల విక్రయాలు సాగిస్తున్న వ్యవహారాన్ని అధికారులు గుర్తించారు. అక్కడ ఉన్న పలువురు మహిళలను పోలీసులు తమ వాహనాల్లో తరలించారు. అక్రమ కేంద్రాల నిర్వాహకులు ఎవరు? దీని వెనుక ఏవైనా ఆసుపత్రులు లేదా ముఠాల హస్తం ఉందా? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. చట్టవిరుద్ధంగా అమాయక మహిళలను ఆసరాగా చేసుకుని అండాల విక్రయాలు సాగిస్తున్న ఈ మాఫియాపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతూ, చట్టపరమైన నిబంధనల ప్రకారం పూర్తి వివరాలు సేకరించి నిందితులపై కేసు నమోదు చేసేందుకు దర్యాప్తును వేగవంతం చేశారు...

సన్న బియ్యం ధరలకు చెక్ అక్రమ నిల్వలపై మంత్రి ఉత్తమ్ ఆగ్రహం..! రూ.66కే బియ్యం లభ్యమయ్యేలా చర్యలు..

బియ్యం ధరల నియంత్రణ కోసం ఐదు శాఖల అధికారులు సమన్వయంతో రంగంలోకి దిగినట్లు మంత్రి తెలిపారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని బేగంబజార్, నాంపల్లి, మహరాజ్‌గంజ్ వంటి ప్రధాన టోకు మార్కెట్లలో విస్తృతంగా దాడులు నిర్వహించి అక్రమ నిల్వలు, అధిక ధరల విక్రయాలపై 12 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. మార్కెట్‌లో ధరలు నియంత్రణలోకి వచ్చే వరకు ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని స్పష్టం చేశారు.

రాష్ట్రంలో బియ్యం నిల్వలు సరిపడా ఉన్నాయని, కొరత వస్తుందనే ఆందోళనతో ప్రజలు అవసరానికి మించి కొనుగోళ్లు చేయవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. నిబంధనలు పాటించే వ్యాపారులకు సహకరిస్తామని, అక్రమాలకు పాల్పడితే మాత్రం చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పకడ్బందీ చర్యలు అమలైతే త్వరలోనే సామాన్యులకు రూ.66కే మేలు రకం సన్న బియ్యం లభించనున్నాయి..

దేశంలో మొట్టమొదటిసారిగా ఓట్ చోరీకి పాల్పడింది కాంగ్రెస్ పార్టీయేనని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు..

హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ఎన్నికల వ్యవస్థను, ఓటింగ్ ప్రక్రియను దుర్వినియోగం చేస్తూ ఓట్ల అక్రమాలకు తెరలేపిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తున్నామని చెప్పుకునే కాంగ్రెసే, గతంలో అనేకసార్లు ఎన్నికల నిబంధనలను బొందపెట్టి రాజకీయ ప్రయోజనాలు పొందిందని విమర్శించారు. ప్రస్తుతం ఆ పార్టీ నేతలు సచ్ఛీలత గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ చేసిన ఓట్ల మోసాలు, అక్రమ రాజకీయాల వల్ల దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ దెబ్బతిందని మండిపడ్డారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మరని, బీజేపీ ఎల్లప్పుడూ పారదర్శకమైన ప్రజాస్వామ్యానికే కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

భువనగిరిలో సైబర్ సెక్యూరిటీ ఫ్లాష్ వాక్

సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యం



అక్టోబర్ 31 భువనగిరి :


పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో సైబర్ సెక్యూరిటీ ఫ్లాష్ వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు సైబర్ భద్రత, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ లావాదేవీలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత సమాచార రక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్ల మోసపూరిత వలలో పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు, ఫోన్ కాల్స్, సందేశాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సైబర్ నేరాల నివారణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రతి ఒక్కరూ సైబర్ భద్రతా నియమాలు పాటిస్తూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని పోలీసులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డీఎస్పీ రవీందర్, సీఐలు వెంకటేశ్వర్లు, చంద్రబాబు, సూర్య నాయక్, ఎస్ఐలు అనిల్, లక్ష్మీనర్సయ్యతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


ప్రారంభోత్సవానికి నోచని బస్ స్టేషన్.. పిచ్చిమొక్కలకు నిలయం, ప్రయాణికులకు నిరీక్షణ!

(మొగుళ్లపల్లి మండలం, అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక)

లక్షలు వెచ్చించి కట్టారు భవనం.. ప్రారంభం కాక బూడిదలో పోసిన పన్నీరాయె ప్రజాధనం! ?భవనం సిద్ధం.. బస్సులు శూన్యం.. ఎండనకా వాననకా ప్రయాణికులకు రోడ్డే దిక్కు మొగుళ్లపల్లి మండలం కేంద్రంలో నిర్మించిన బస్ స్టేషన్ ప్రయాణికులకు ఆశ్రయమివ్వాల్సింది పోయి, పశువుల పాకగా, పిచ్చిమొక్కల స్థావరంగా మారడం పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం. ప్రారంభానికి నోచని బస్ స్టేషన్.. రోడ్లపైనే ప్రయాణికుల అవస్థలు ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలన్న సంకల్పంతో లక్షలాది రూపాయల ప్రజాధనం వెచ్చించి చేపట్టిన బస్ స్టేషన్ నిర్మాణం పూర్తయి సంవత్సరాలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. భవన నిర్మాణం పూర్తయి సిద్ధంగా ఉన్నప్పటికీ, అధికారుల అలసత్వం, ప్రజాప్రతినిధుల సమన్వయ లోపంతో బస్ స్టేషన్ నిరుపయోగంగా పడి ఉంది.

ఎండలో, వానలో రోడ్లపైనే నిరీక్షణ





బస్ స్టేషన్ నిర్మాణం పూర్తి కావడంతో తమ ప్రయాణ కష్టాలు తీరుతాయని ఆశపడ్డ ప్రయాణికులు, విద్యార్థులు, మహిళలకు నిరాశే మిగులుతోంది. సరైన వసతులు అందుబాటులోకి రాకపోవడంతో ప్రయాణికులు ఎండనకా, వాననకా ప్రధాన రహదారిపైనే గంటల తరబడి నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. ముఖ్యంగా వృద్ధులు, పసిపిల్లలతో ప్రయాణించే మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రారంభం కాకపోవడంతో నూతన బస్ స్టేషన్ ప్రాంగణం ప్రస్తుతం పిచ్చిమొక్కలతో, ముళ్లపొదలతో దర్శనమిస్తోంది. సరైన నిర్వహణ, పర్యవేక్షణ లేకపోవడంతో రాత్రివేళల్లో ఇది ఆకతాయిలకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. లక్షల రూపాయల ప్రభుత్వ సొమ్ము వెచ్చించి నిర్మించిన భవనం ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడకుండా ఇలా శిథిలావస్థకు చేరే పరిస్థితి రావడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి, తక్షణమే అవసరమైన మిగిలిన చిన్నపాటి వసతులను పూర్తి చేసి బస్ స్టేషన్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. నిర్లక్ష్యం వీడి వెంటనే బస్సు సర్వీసులను ఈ నూతన బస్ స్టేషన్ ద్వారా నడపాలని కోరుతున్నారు.

ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించిన జడ్జీలు

-సురక్షిత్ బచ్పన్ అభియాన్'లో భాగంగా పాఠశాలల్లో న్యాయ అవగాహన శిబిరాలు

ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

ఫోక్స్ చట్టంపై వివిధ వాదాల్లో ఉన్న న్యాయమూర్తులు విద్యార్థినిల్లో గత 6రోజులుగా అవగాహన కల్పించారు. బాలల హక్కుల పరిరక్షణ, బాలలపై లైంగిక నేరాల నివారణపై విద్యార్థుల్లో అవగాహన కల్పించే లక్ష్యంతో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సురక్షిత్ బచ్పన్ అభియాన్ లో భాగంగా జిల్లాలోని పలు పాఠశాలల్లో న్యాయ అవగాహన శిబిరాలు అక్టోబర్ 26 నుంచి 31 వరకు నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఖమ్మం యూనిట్‌కు చెందిన న్యాయాధికారులు పాఠశాలలను సందర్శించి విద్యారులకు బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం, 2012 పోక్సో యాక్ట్ పై అవగాహన కల్పించారు. ప్రధాన సివిల్ జడ్జి కె. జ్యోతిర్మయి, మొదటి అదనపు



జూనియర్ సివిల్ జడ్జి బి. రజిని, 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎ. ప్రవీణ్, 4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి. నాగలక్ష్మి వివిధ పాఠశాలల్లో న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి పి. దేవి మనస విద్యార్థినులకు పోక్సో చట్టం గురించి వివరించారు. పోక్సో చట్టంలోని ముఖ్యమైన నిబంధనలు, బాలల హక్కులు, వ్యక్తిగత భద్రత, లైంగిక వేధింపులను గుర్తించడం, వాటి నుంచి రక్షణ పొందేందుకు అందుబాటులో ఉన్న చట్టపరమైన మార్గాల గురించి చెప్పారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. సామాజిక మాధ్యమాలు, ఇంటర్నెట్ వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని కూడా విద్యార్థులకు వివరించారు. పి. దేవి మనస మాట్లాడుతూ, బాలలపై నేరాలను నిరోధించడంలో చట్టాలపై అవగాహన కీలకమని, ప్రతి బాలుడు, బాలిక తమ హక్కులను తెలుసుకుని సురక్షిత వాతావరణంలో విద్యను అభ్యసించేలా చూడటం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాలల రక్షణకు సమస్యలు ఎదురైనప్పుడు న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించి అవసరమైన న్యాయ సహాయం పొందవచ్చని అన్నారు. సురక్షిత్ బచ్పన్ అభియాన్' ద్వారా పాఠశాల స్థాయిలోనే బాలలకు చట్టపరమైన అవగాహన కల్పిస్తూ, బాలలపై నేరాల నివారణకు అవసరమైన చైతన్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

యాసంగిలో వరికి బదులు అంతర పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

-నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలి.. పంట అవశేషాలను కాల్చవద్దు: మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్.

రాయికల్ మండలం, తెలంగాణ పత్రిక, అక్టోబర్ 31:

రాయికల్ మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా మూట పల్లి గ్రామ పంచాయతీలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ముక్తేశ్వర్ మాట్లాడుతూ, వరి కోతల అనంతరం పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమి ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు వాతావరణ



కాలుష్యం ఏర్పడుతుందని తెలిపారు. అంతేకాకుండా భూమిలోని సూక్ష్మపోషకాలు, సూక్ష్మజీవులు నశిస్తాయని వివరించారు.పంట అవశేషాలను కాల్చకుండా పశువుల పశుగ్రాసంగా వినియోగించుకోవాలని సూచించారు. భూమి సారాన్ని కాపాడాల్సిన బాధ్యత రైతులపై ఉందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో రాబోయే యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా పెసర, మినుములు, కొయ్య మక్క, నువ్వులు, కూరగాయలు వంటి అంతర పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు. నీటి వనరులను వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సౌందర్య,ఉద్యాన విస్తరణ అధికారి రాజేష్, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి పట్టభద్రుడి ఓటు కీలకం:ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి,అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక):

వరంగల్–ఖమ్మం–నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు నమోదుకు 2026 నవంబర్ 6 చివరి గడువు అని పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరూ నిర్ణీత గడువులోగా ఫారం–18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని,గతంలో పట్టభద్రుల ఓటరుగా నమోదైన వారు సైతం ఈసారి కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని,ఎవరూ ఈ అవకాశాన్ని కోల్పోవద్దని,పాలకుర్తి నియోజకవర్గంలోని పట్టభద్రులందరూ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని,తమ అమూల్యమైన ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని, పట్టభద్రుల ఓటు కేవలం ఒక ఎన్నికకే పరిమితం కాదని,విద్యావంతుల అభిప్రాయాలకు,యువత భవిష్యత్తుకు, నిరుద్యోగుల ఆశలకు,సమాజ అభివృద్ధికి ప్రతిబింబమని,ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు ఎంతో విలువ ఉందని,అర్హులైన పట్టభద్రులందరూ ఓటరు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకుని,ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని,విద్యావంతులైన పట్టభద్రులు చైతన్యవంతమైన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయవచ్చని, విద్య, ఉపాధి, యువతకు అవకాశాలు,ప్రజా సమస్యలపరిష్కారం,ప్రాంత అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చే ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రులు చురుకుగా పాల్గొనాలని,పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధితో పాటు విద్యావంతు లు,నిరుద్యోగ యువత ఆకాంక్షలకు ప్రాధాన్యత కల్పించేందుకు తాను నిరంతరం కృషి చేస్తానని,ప్రతి పట్టభద్రుడు తన ఓటు హక్కును బాధ్యతగా భావించి,ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే దిశగా ముందుకు రావాలని, మీ ఓటు మీ హక్కు మాత్రమే కాదు..మీ



భవిష్యత్తును నిర్ణయించే శక్తి కూడా.. ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వామి కావాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కోరారు.

రాష్ట్రంలో సమస్యలు పరిష్కరించకుండా 'చలో రామ్‌లీలా మైదాన్' అంటూ కాంగ్రెస్ కాలయాపన

రాజేంద్రనగర్ ప్రతినిధి,అక్టోబర్ 30 తెలంగాణ పత్రిక .



తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంపై దృష్టి సారించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీ పర్యటనలకే ప్రాధాన్యత ఇస్తోందని బిఆర్ఎస్ పార్టీ శంషాబాద్ మండల యువనాయకులు అన్నెపు ప్రభువు ముదిరాజ్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నప్పటికీ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోకుండా, 'చలో రామ్‌లీలా మైదాన్' అంటూ కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తోందని ఆరోపించారు. ప్రజల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించి, ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు

ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించిన

– చైర్ పర్సన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ



ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

వైరాలో నూతనంగా నిర్మిస్తున్న100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం చైర్ పర్సన్ కాపా చంద్రకళ మురళి కృష్ణ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం రోగులకు వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య శిబిరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు రోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాణ్యమైన ఉచిత వైద్య సేవలు అందిస్తుందని, ప్రభుత్వ దవాఖానాలోనే వైద్య సేవలు పొందాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ బత్తినేని హర్ష, మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లా గంగారావు, మండల అధ్యక్షులు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పొదిల హరినాథ్, కొల్లి రమేష్, మిట్టపల్లి శ్రీనివాసరావు, ఆనందరావు, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

ముధోల్:31అక్టోబర్(తెలంగాణ పత్రిక)



మండలంలోని చించాల గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 151వజయంతి వేడుకలను సర్పంచ్ దొడ్డికింది సర్వేష్, ఉప సర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్ ల ఆధ్వర్యం లో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.దేశ సమగ్రత కోసం అలుపెరుగని ఉక్కు సంకల్పంతో సంస్థానాల విలీనంలో కీలకపాత్ర పోషించారన్నారు. స్వతంత్ర భారత తొలి ఉప ప్రధాని,మాజీ హోం శాఖ మంత్రి గా దేశాన్ని ఏకఖండంగా తీర్చిదిద్ది మనలో సమైక్యతను నింపిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీ య ఐక్యత దినోత్సవంగా జరుపు కుంటున్నామని తెలిపారు. ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోత్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో మాక్ పార్లమెంట్

-ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన పెంపొందించుకున్న విద్యార్థులు

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 31



ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. పార్లమెంటు సమావేశాలు ఏ విధంగా జరుగుతాయి? ప్రజాప్రతినిధుల బాధ్యతలు ఏమిటి? చట్టాల రూపకల్పనలో సభ్యుల పాత్ర ఎలా ఉంటుంది? అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పార్లమెంటు సభ్యులు, ప్రధానమంత్రి, మంత్రులు, ప్రతిపక్ష నాయకులు, స్పీకర్ తదితర పాత్రలను పోషిస్తూ మాక్ పార్లమెంట్ సమావేశాన్ని నిర్వహించారు. సభలో ప్రశ్నలు అడగడం, వాటికి సమాధానాలు ఇవ్వడం, ప్రజా సమస్యలపై చర్చించడం, సమస్యల పరిష్కారానికి సూచనలు చేయడం వంటి అంశాలను విద్యార్థులు కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ ప్రాముఖ్యత, పార్లమెంటరీ విధానాలు, ప్రజాప్రతినిధుల బాధ్యతల గురించి ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, వాక్చాతుర్యం, సమయస్ఫూర్తి, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కల్పించడం వల్ల భవిష్యత్తులో బాధ్యతగల పౌరులుగా ఎదిగేందుకు దోహదపడుతుందని తెలిపారు. మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు చూపిన ప్రతిభను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రామకృష్ణ ఎన్ శ్రీనివాస్ జి రవి ఈ శ్రీనివాస్ జానీ పద్మావతి సంజీవ్ ప్రతిభ రమ్య తో పాటు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కరువు మండలాలుగా ప్రకటించాలని కలెక్టర్ కు వినతి

-మాజీ ఎమ్మెల్యే గడ్డి గారి విట్టల్ రెడ్డి

ముధోల్:31అక్టోబర్(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గంలోని బాసర, ముథోల్, తానూర్, లోకేశ్వరం, నర్సాపూర్ (జి) మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని మాజీ ఎమ్మెల్యే గడ్డిగారి విఠల్ రెడ్డి శనివారం నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతులను తగిన న్యాయం చేసి ఆదుకోవాలన్నారు.ైతులకు పంట నష్టపరిహారంతో పాటు ఇన్‌పుట్ సబ్సిడీ, ప్రభుత్వం అందించే ఇతర సహాయ సదుపాయాలను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దీంతోపాటు తాగునీటి అవసరాల కోసం బోర్లు మంజూరు చేయాలని, పశువులకు సరిపడా మేత సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌ను కోరారు. నియోజకవర్గం లోని రైతులు, గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.

శక్తిస్థల్‌లో ఇందిరా గాంధీకి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నివాళులు

-కాంగ్రెస్ అగ్రనేతలతో కలిసి పుష్పాంజలి ఘటించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

భారత మాజీ ప్రధాని దివంగత ఇందిరా గాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకుని షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ ఢిల్లీలో ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. శనివారం ఢిల్లీలోని శక్తిస్థల్‌కు చేరుకున్న ఆయన కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలతో కలిసి ఇందిరా గాంధీ స్మారక స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు. దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఆమె తీసుకున్న నిర్ణయాలు, ప్రజా సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు భారత రాజకీయ, సామాజిక రంగాలపై చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. కాగా, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా సైతం శక్తిస్థల్‌లో ఇందిరా గాంధీకి నివాళులర్పించారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించి ఆమె త్యాగాలను, సేవలను స్మరించుకున్నాయి.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎస్‌జీఎఫ్ అండర్

-19 అథ్లెటిక్స్, పెంటాథ్లాన్, ఆర్చరీ పోటీలు

కరీంనగర్ అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక



జిల్లాస్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కరీంనగర్, అక్టోబర్ 31: ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఎస్‌జీఎఫ్ అండర్--19 జూనియర్ కళాశాలల బాలబాలికల అథ్లెటిక్స్, మోడ్రన్ పెంటాథ్లాన్ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌ను కరీంనగర్‌లోని రీజినల్ స్పోర్ట్స్ స్కూల్, ఎల్ఎండీలో నిర్వహించారు. అదేవిధంగా ఆర్చరీ టోర్నమెంట్ కమ్ సెలక్షన్స్‌ను తిమ్మాపూర్‌లోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్‌జీఎఫ్ అండర్--19 ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఎల్. బన్సీలాల్ క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అథ్లెటిక్స్ క్రీడల ప్రాముఖ్యతను వివరిస్తూ, విద్యార్థుల శారీరక దృఢత్వం, మానసిక వికాసం, క్రమశిక్షణ, పట్టుదలతో పాటు క్రీడా నైపుణ్యాల పెంపులో అథ్లెటిక్స్ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. క్రీడాకారులు నిరంతర సాధన, అంకితభావంతో కృషి చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. జిల్లాస్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని, వారిలో ప్రతిభావంతులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు కార్యదర్శి ఎల్. బన్సీలాల్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో కూడా క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకొని ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీలు అశోక్, బి. రాజశేఖర్, బానోతు రాజు, వరలక్ష్మి, విష్ణు చందు, సుమన్, అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

-ఏంఎస్ - జెఏసి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలతో నిరసన

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 31



ఏంఎస్ – జేఏసీ మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఐదు రోజుల ఉద్యమ కార్యాచరణలో భాగంగా రెండవ రోజున ఓదెల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులందరూ మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి,తమ న్యాయమైన డిమాండ్లు అయిన 010 పద్దు ద్వారా వేతనాల చెల్లింపు,317 జి ఓ అమలు చేసి పదోన్నతులు చేపట్టడం,మరణించిన ఉపాధ్యాయుల అర్హులైన కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు కల్పించడం,టీజీటీలకు నోషనల్ ి.ట్ చెల్లింపు,పెండింగ్ లో ఉన్న డిఏ ఏరియర్స్ చెల్లింపు, ఔట్ సోర్సింగ్ విధానములో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడం,గంటల ప్రాతిపదికన పని చేయుచున్న ఉపాధ్యాయులకు కనీస వేతన చెల్లింపు వంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమస్యల సాధన కోసం శాంతియుతంగా నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ ఇంచార్జీ ప్రిన్సిపల్ డి. సుజాత, పి ఆర్ పి యు టిఎస్ స్టేట్ సీక్రెటరీ మండ తిరుపతి,ఉపాధ్యాయులు మధుకర్, సుధాకర్, ప్రసాద్ విజయలక్ష్మి సుజాత,కుమార్,తిరుపతి, రాజయ్య సంధ్య,ప్రత్యూష కృష్ణవేణి పాల్గొన్నారు.

సింగరేణిలో 'జాతీయ ఐక్యతా దినోత్సవం'



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 31





భారతరత్న సర్దార్ వల్లభాయి పటేల్ కృషి వల్లనే సమగ్ర భారత దేశం అవతరించింది– డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ డైరక్టర్(పిడిపి) కె.వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో ఉక్కుమనిషి, స్వతంత్ర భారత తొలి హోమ్ శాఖ మంత్రి భారతరత్న సర్దార్ వల్లభాయి పటేల్ జన్మదిన సందర్భంగా నిర్వహించుకునే "జాతీయ ఐక్యతా దినోత్సవ" కార్యక్రమాన్ని శనివారం నాడు సింగరేణి ప్రధాన కార్యాలయము లోని హెచ్ఆర్‌డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద జరుపుకోవటం జరిగినది. జిఎం(పర్సనల్) ఐఆర్ ఉ పిఎం జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ విశిష్ట అతిథిగా డైరక్టర్(పిడిపి) కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ 2014 నుండి ప్రతీ సంవత్సరం అక్టోబర్–31 న భారత దేశ తొలి హోంమంత్రి ఉప ప్రధాని గౌరవ భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యతా దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని, కార్పొరేట్ కార్యాలయం లో మాత్రమే కాకుండా సింగరేణి వ్యాప్తముగా కూడా ఈ "జాతీయ ఐక్యతా దినోత్సవ" వేడుకలను జరుపుకుంటున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం రాక ముందు మన దేశం అనేక సంస్థానాలుగా ఉండేదని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ కృషి వల్లనే స్వాతంత్ర్యానంతరం అన్ని సంస్థానాల విలీనం జరిగి సమగ్ర భారత దేశం అవతరించిందని అన్నారు. ఐకమత్యంతో జాతి మత విభేదాలు లేకుండా ఉంటే ఏదైనా సాధించవచ్చని, రాష్ట్రాన్ని దేశాన్ని కూడా కాపాడుకోవటంతో పాటు దేశాన్ని అభివృద్ధి పధం వైపు నడిపించటమే ఈ "జాతీయ ఐక్యతా దినోత్సవ" ముఖ్య ఉద్దేశం అని అన్నారు.సర్దార్ వల్లభాయి పటేల్ జయంతి సంధర్భముగా ప్రతీ ఏడాది దేశ వ్యాప్తముగా విజిలెన్స్ అవగాహనా కార్యక్రమాలను కూడా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. గౌరవ భారత రత్న సర్దార్ వల్లభాయి పటేల్ స్ఫూర్తి తో ఐకమత్యం తో అన్నీ కార్మిక సంఘాలు, అధికారులు, కార్మికులు ఒకే కుటుంబంలా పని చేసినట్లయితే మన సంస్థ కూడా రక్షణతో ఉత్పత్తి ఉత్పాదకతను పెంచుకొని మరిన్ని లాభాలను సాధిస్తుంది అని తెలిపారు. అనంతరం భారత దేశ తొలి హోంమంత్రి ఉప ప్రధాని గౌరవ భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ముఖ్య అతిథులు, జనరల్ మేనేజర్లు, శాఖాధిపతులు, అధికారులు ఉద్యోగులు ఆయన చిత్రపటానికి ఘనంగా పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. అనంతరం డివై.పిఎం కే.శివ కుమార్ సమగ్రతా ప్రతిజ్ఞ ను ఉద్యోగులతో చేయించారు. జిఎం(పర్సనల్) ఐఆర్ ఉ పిఎం జి.వి.కిరణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమములో డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్.వి.సూర్యనారాయణ, డైరక్టర్ (పిడిపి) కే.వెంకటేశ్వర్లు తో పాటు, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ ఎస్.వి.రమణ మూర్తి, ఐఎన్‌టియూసికార్పొరేట్ పిట్ సెక్రెటరీ ఆర్.సంజీత్, కార్పొరేట్ సిఎంఓఏఐ ప్రతినిధి హరి ప్రసాద్, కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు, డిజిఎం(పర్సనల్) బి.శివ కేశవ రావు, అధికారులు, ఉద్యోగులు పాల్గొని ప్రతిజ్ఞ చేశారు.

పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవ(ఏక్తా దివాస్) వేడుకలు



-దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 31





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హేమచంద్రపురంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, భారతదేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అనేక సంస్థానాలను ఏకీకృతం చేసి, భారతదేశ సమగ్రతకు, ఐక్యతకు పునాది వేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి అపారమని కొనియాడారు. ఆయన దృఢ సంకల్పం, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడటంలో పోలీస్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని, ప్రజలకు న్యాయం అందించేలా, చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. పోలీసింగ్‌లో క్రమశిక్షణ, నిబద్ధత, పారదర్శకత, ప్రజల పట్ల గౌరవం ఎంతో ముఖ్యమని తెలిపారు. ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అందరూ దేశ ఐక్యత, సమగ్రత, భద్రతను కాపాడటానికి అంకితభావంతో పనిచేస్తామని, దేశ సమైక్యతను మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్య నాయక్, పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కోటగిరిలో ఏఐటియుసి జెండాను ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పి. సుధాకర్



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 31.



కోటగిరి మండల కేంద్రంలో ఏఐటీయూసీ 107వ. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐటియుసి జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమం సందర్భంగా సభను ఉద్దేశించి సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్, సిపిఐ బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జి దుబాస్.రాములు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు అంబాటి విట్టల్ గౌడ్ మాట్లాడుతూ.... 1920 అక్టోబర్ 31న బొంబాయిలో ఏర్పడ్డ ఏఐటియుసి ఆనాడు దేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని, కార్మిక చట్టాల కోసం పోరాడి బ్రిటిష్ కాలంలోనే కార్మిక హక్కులు సాధించడం జరిగిందని, దేశానికి స్వతంత్రం వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాగించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీజీ రద్దుచేసి 4 లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికుల గొంతు కోస్తున్నారని ఇప్పటికైనా లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి నల్ల. గంగాధర్, సిపిఐ పోతంగల్ మండల కార్యదర్శి కొట్టే ప్రసాద్, నాయకులు బర్ల. సునీల్ కుమార్, మేస్త్రి యూనియన్ నాయకులు నీలి శంకర్, దుధ్య నాయక్, సోమ వీరేశం, శివరాజ్, పోశెట్టి,సాయిలు, రాజు, దత్తు తదితరులు పాల్గొన్నారు

ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయము నందు "జాతీయ ఐక్యతా దినోత్సవ" వేడుకలు







భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 31

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత దేశ వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ రంగ సంస్థలలో ఉక్కుమనిషి, స్వతంత్ర భారత తొలి హోమ్ శాఖా మంత్రి భారతరత్న సర్దార్ వల్లభాయి పటేల్ జన్మదినం సందర్భంగా నిర్వహించుకునే "జాతీయ ఐక్యతా దినోత్సవ" కార్యక్రమాన్ని శనివారం నాడు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్.వెంకట రమణ హాజరయ్యారు. భారత దేశ తొలి హోంమంత్రి ఉప ప్రధాని గౌరవ భారత రత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ముఖ్య అతిది కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్.వెంకట రమణ తో పాటు యూనియన్ నాయకులు, శాఖాధిపతులు, అధికారులు ఉద్యోగులు ఆయన చిత్రపటానికి ఘనంగా పూలమాలలతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సిహెచ్.వెంకట రమణ మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాక ముందు మన దేశం అనేక సంస్థానాలుగా ఉండేదని, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయి పటేల్ కృషి వల్లనే స్వాతంత్ర్యానంతరం అన్ని సంస్థానాల విలీనం జరిగి సమగ్ర భారత దేశం అవతరించిందని అన్నారు. ఐకమత్యంతో జాతి మత విభేదాలు లేకుండా ఉంటే ఏదైనా సాధించవచ్చని, రాష్ట్రాన్ని దేశాన్ని కూడా కాపాడుకోవటంతో పాటు దేశాన్ని అభివృద్ధి పధం వైపు నడిపించటమే ఈ "జాతీయ ఐక్యతా దినోత్సవ" ముఖ్య ఉద్దేశం అని అన్నారు. అనంతరం డివై.పిఎం జి.హరీష్ సమగ్రతా ప్రతిజ్ఞ ను ఉద్యోగులతో చేయించారు. ఈ కార్యక్రమం లో జనరల్ మేనేజర్ సిహెచ్.వెంకట రమణ తో పాటు ఎస్ఓ టు జిఎం ఎం. గోవింద రావు, ఏఐటి యూసి బ్రాంచ్ సెక్రటరీ జే.గట్టయ్య, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, డివై.పిఎం జి.హరీష్, జిఎం కార్యాలయం లోని అన్ని విభాగాల అధిపతులు, ఏఐటి?యూసి పిట్ సెక్రెటరీ కే.సొజన్య, ఐఎన్టియూసి పిట్ సెక్రెటరీ సిహెచ్.సాగర్, జిఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

నవంబర్ 6 తర్వాత కూడా ఓటరు నమోదుకు అవకాశం

- అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి

ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

నవంబర్ 6 తర్వాత కూడా వరంగల్-- నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అవకాశం ఉందని అదనపు సీఈఓ డాక్టర్ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం ఖమ్మం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తో కలిసి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు సీఈఓ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియలో మంచి పురోగతి సాధించారని అధికారులను అభినందించారు. నవంబర్ 6 చివరి తేదీగా భావించి రాజకీయ పార్టీల నుంచి తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని, అందిన దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ కూడా వేగవంతం కావాల్సి ఉందని అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈసారి ఖమ్మం జిల్లాలో పట్టభద్రుల ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉందని, అందుకు అనుగుణంగా ఫారం-18 దరఖాస్తుల స్వీకరణతో పాటు వాటి పరిశీలనను వేగవంతం చేయాలని సూచించారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటరు నమోదుకు అర్హులని, అదే తేదీన డిగ్రీ పరీక్షల ఫలితాలు ప్రకటించబడిన వారు కూడా అర్హులేనని తెలిపారు. ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్ అందుబాటులో లేని సందర్భాల్లో సంబంధిత విద్యాసంస్థ అధిపతి ధృవీకరించిన సర్టిఫికెట్‌ను కూడా పరిశీలనకు స్వీకరించవచ్చని తెలిపారు. విద్యార్హత ధృవీకరణతో పాటు దరఖాస్తుదారుల సాధారణ నివాస స్థితిని క్షేత్ర స్థాయిలో తప్పనిసరిగా పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో ఎస్ఐఆర్ 2026 ప్రక్రియను అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) సమర్థవంతంగా నిర్వహించిన తీరును అభినందించారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం బీఎల్ఓలందరూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో నివాస ధృవీకరణను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. అభ్యర్థుల నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు కూడా ఫారం-18 దరఖాస్తులు సమర్పించవచ్చని, నిబంధనల ప్రకారం వాటిని స్వీకరించడం జరుగుతుందని వివరించారు. ఒకే ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో ఆన్‌లైన్ దరఖాస్తులు రావడం, ఒకే ఐడీ ద్వారా వందల సంఖ్యలో దరఖాస్తులు సమర్పించడం వంటి సందర్భాల్లో ప్రత్యేక అప్రమత్తత అవసరమని పేర్కొన్నారు. ఒకే ఐడీ ద్వారా పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చినప్పుడు వాటిని క్షుణ్ణంగా పరిశీలించి, వాస్తవాలను ధృవీకరించిన తర్వాతే ఆమోదించాలని సూచించారు. అనుమానాస్పద దరఖాస్తుల విషయంలో క్షేత్రస్థాయి విచారణ చేపడుతూనే, అర్హులైన పట్టభద్రులందరూ ఓటర్లుగా నమోదు కావచ్చనే సానుకూల సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఫారం-18 దరఖాస్తుల పరిశీలన అనంతరం పోలింగ్ కేంద్రాల కేటాయింపును కూడా జాగ్రత్తగా ప్రణాళిక రూపొందించి చేపట్టాలని సూచించారు. ఓటర్లకు సౌకర్యంగా ఉండేలా పోలింగ్ కేంద్రం ఉండే విధంగా ప్రతిపాదనలు రూపొందించాలని, అవసరమైన జంబో బ్యాలెట్ బాక్సులను ముందుగానే గుర్తించాలని తెలిపారు. ఒక వ్యక్తి ఒకటి కంటే ఎక్కువ చోట్ల ఓటరుగా నమోదు కావడం చట్టరీత్యా నేరమని, డబుల్ ఓటు నమోదు చేసుకునే వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయనే విషయాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని అన్నారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు అర్హులైన పట్టభద్రులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం



చేసుకొని తమ పేర్లను ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని సూచించారు. 2024 ఎన్నికల సమయంలో ఖమ్మం జిల్లా నుంచి మొత్తం 83,879 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారని, ప్రస్తుత నమోదు ప్రక్రియలో ఇప్పటివరకు 73,898 దరఖాస్తులు అందాయని కలెక్టర్ తెలిపారు. ఈసారి జిల్లాలో 1.5 లక్షలకు పైగా పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహిస్తూ, వారి సూచనలు, సలహాలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రతి అర్హులైన పట్టభద్రుడు ప్రస్తుత ప్రక్రియలో తప్పని సరిగా కొత్తగా దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. 2023 అక్టోబర్ 31 నాటికి డిగ్రీ పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ముఖ్యంగా 25 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల పట్టభద్రులను గుర్తించి, వారికి ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఓటరు నమోదుకు సంబంధించి సందేహాలను నివృత్తి చేసేందుకు కాల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. నవంబర్ 6 తర్వాత కూడా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు అవకాశం ఉందనే సమాచారాన్ని క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి నివాస స్థితిని ధృవీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూఫారం-18 దరఖాస్తుల విచారణ బాధ్యతలను రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్ఐలు), సీనియర్ అసిస్టెంట్ కేడర్ సిబ్బందికి అప్పగించినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో అందిన ఫారం-18 దరఖాస్తులను ప్రతిరోజూ డౌన్‌లోడ్ చేసుకొని పరిశీలించాలని అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం దరఖాస్తుల కేటాయింపు కోసం 118 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నవంబర్ 6వరకు అందే దరఖాస్తుల ఆధారంగా పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ప్రతిపాదనలను నవంబర్ 10లోగా సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యంతరాలను డిసెంబర్ 25లోగా పరిష్కరించి, 30న తుది పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం అదనపు కలెక్టర్ డీ. వేణుగోపాల్, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, కొత్తగూడెం ఆర్డీవో మధు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘం అభివృద్ధికి నిరంతర కృషి

రాయికల్ మండల అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక)

జగిత్యాల జిల్లా రాయికల్ మండల అల్లీపూర్ సహకార సంఘాన్ని ఆర్థికంగా మరింత అభివృద్ధి చేయడానికి నిరంతరం పాలకవర్గం కృషి చేయాలని సంఘ అధ్యక్షులు తంగేళ్ల రమేష్ కోరారు. సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాలకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు సేవలందించడంలో సహకార సంఘాలు నిరంతరం కృషి చేస్తున్నాయని అన్నారు. పాలక వర్గ సభ్యుల సలహాలతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని అన్నారు. సంఘ పరిధిలోని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎరువుల నిలువలు అందుబాటులో ఉంచుతామని, కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తామని తెలిపారు. రైతులకు బంగారు ఆభరణాలకు రుణాల అందిస్తున్నామని ఇతర బ్యాంకుల కంటే డిపాజిట్లపై ఎక్కువ వడ్డీని అందిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పాలక వర్గ సభ్యులు కొండల్ రెడ్డి, ఎల్లయ్య, వేణు రావు, బాలయ్య, సుజాత, వరమ్మ, రాజబోసు, మల్లేశం, రాజేశం సంఘ కార్యదర్శి ఉపేందర్ రావు, సిబ్బంది సురేష్, గంగాధర్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అఖండ భారత దేశ నిర్మాణానికి విశేష కృషి చేసిన ఉక్కుమనిషి సర్దార్ పటేల్

-వేముల మహేందర్ గౌడ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31



స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ ఉప తొలి ప్రధాని, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ఆ మహనీయునికి ఘనంగా నివాళులర్పించారు. శనివారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, దేశంలోని వందలాది సంస్థానాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి అఖండ భారతదేశ నిర్మాణానికి విశేష కృషి చేసిన ఉక్కుమనిషి సర్దార్ పటేల్ అని మహేందర్ గౌడ్ కొనియాడారు. సర్దార్ పటేల్ సేవలను స్మరిస్తూ..ఆయన జయంతిని పురస్కరించుకొని నిర్వహించే 'జాతీయ ఐక్యతా దినోత్సవం' సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు పునరంకితం కావాలని మహేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.

పలుశుభకార్యాలల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి: (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31

జయశంకర్ భూపాలపల్లి నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి హన్మకొండ లోని జిఏంఆర్ గార్డెన్స్ నందు జరిగిన సదా అఖిల్ రెడ్డి - ఆరాధ్య (రమ్య) కుమార్తె చి॥వామిక మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్ని చిన్నారిని, అఖిల్ దంపతులను ఆశీర్వధించారు. అదే విధంగా కొత్తపల్లి గోరి గ్రామ వాస్తవ్యులు బైకని అహల్య - శ్రీనివాస్ కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్ని నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

షాద్‌నగర్ గర్భిణి మృతి ఘటనపై బీఎస్పీ తీవ్ర ఆగ్రహం

-వైద్యుల నిర్లక్ష్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

-బాధిత కుటుంబానికి రూ.50 లక్షల పరిహారం, ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి దొడ్డి శ్రీనివాస్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక)



షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణి రాధా, ఆమె కడుపులోని శిశువు మృతి చెందిన ఘటనపై బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) తీవ్రంగా స్పందించింది. ఈ ఘటనకు బాధ్యులైన వైద్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రికి నమ్మకంతో వచ్చిన నిరుపేద కుటుంబానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. గర్భిణి పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సిన అధికారులు, అసలు ఘటనను పక్కదారి పట్టించే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. భార్యను, బిడ్డను కోల్పోయిన భర్త రమేష్‌ను అదుపులోకి తీసుకోవడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. వైద్యుల బాధ్యతారాహిత్యాన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తే బీఎస్పీ చూస్తూ ఊరుకోదని, అవసరమైతే తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. బాధిత కుటుంబానికి రూ. 50 లక్షల ఆర్థిక సహాయంతో పాటు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఘటనకు బాధ్యులైన వైద్యాధికారులపై చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు పార్టీ తరపున పోరాటం కొనసాగిస్తామని దొడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు.

లివెంకటాపూర్‌లో చిరువెల్లి సునందనమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కల్వకుర్తి మాజీ శాసన సభ్యులుజైపాల్ యాదవ్



కల్వకుర్తి అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక

తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన చిరువెల్లి జగన్నాధ రావు సతీమణి లిశ్రీమతి చిరువెల్లి సునందనమ్మ పరమపదించిన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు, కల్వకుర్తి బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ జైపాల్ యాదవ్ వెంకటాపూర్ గ్రామానికి చేరుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా సునందనమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ మరియు చెన్నంపల్లి వెల్జాల్ గ్రామ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డికి బీఆర్ఎస్ నాయకుల ఘన నివాళి

-దశదినకర్మకు హాజరై కుటుంబ సభ్యులను పరామర్శించిన తాటి కృష్ణ



మంగపేట, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):

ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామానికి చెందిన అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో శనివారం ఆయన స్వగృహంలో నిర్వహించిన దశదినకర్మ కార్యక్రమానికి ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకులు తాటి కృష్ణ హాజరై నివాళులర్పించారు. శ్రీనివాసరెడ్డి చిత్రపటానికి పూలు చల్లి ఆయనకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు తాటి కృష్ణ నేతృత్వంలో పార్టీ నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన అన్న అన్నపురెడ్డి రాణా ప్రతాపరెడ్డితో పాటు కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు తాటి కృష్ణ, పుల్సాం పురుషోత్తం, చిట్టిమల్ల సమ్మయ్య, కర్ర రవీందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాస్, పబ్బోజు సత్యనారాయణ, ఎలవర్తి శ్రీనివాస్, అంతటి విజయ నాగరాజు, జంపాల కర్ణాకర్, పగడాల వెంకట్ రెడ్డి, గంగుల శ్రీను, బత్తుల వెంకన్న, దోమల నరసయ్య, అంతేనా భతుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా ప్రజాసేవ చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం లక్ష్యం వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు అజీజ్



కల్వకుర్తి అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక

కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన మాదాయ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామ గ్రామానికి చెందిన బూషముని శారద, సనాతన మల్లేశ్వరి ఇరువురి ఆరోగ్యం బాగులేక వివిధ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొంది హాస్పిటల్ పేపర్లను ముఖ్యమంత్రి సహాయనిధి కోసం వెల్జాల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీజ్ ఇవ్వడంతో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేయడం జరిగింది ఎమ్మెల్యే సహకారంతో మంజూరైన చెక్కులను ఈరోజు లబ్ధిదారులు మల్లేశ్వరి భర్త పేరు గన్నోజు శివాచారి, 25500 చెక్కును మరియు భుషముని శారద భర్త పేరు రామస్వామి 16000చెక్కులను వెల్జాల్ కాంగ్రెస్ నాయకులు అజీజ్ మాదాయ పల్లి గ్రామ నాయకులు, గ్రామ ఉపసర్పంచ్ చిలకం ఆంజనేయులు, ఏ శ్రీనివాస్ గౌడ్, ఎం.యాదయ్య, బి చంద్రమౌళి. బి రవికుమార్, టీ.భాస్కర్ చిలకం చంద్రయ్య, మది గట్ల అమరేందర్, ముదిగొండ ఎల్లయ్య, చిలకం రవి తదితరులు పాల్గొన్నారు...

ఐసిఐ లో బెస్ట్ పర్ఫార్మెన్స్ అవార్డు పొందిన విస్డం విద్యార్థిని మన్హా మోబిన్

-అతిపిన్న వయసులోనే ప్రొవిజినల్ ట్రైనర్ గా ఘనత

-అభినందించిన పాఠశాల యాజమాన్యం

రాయికల్ మండల అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక):

ఇంపాక్ట్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ (ఐ సి ఐ) మంచిర్యాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన (ట్రైన్ ద ట్రైనర్ వర్క్ షాప్) శిక్షకుల సదస్సు లో 13 సంవత్సరాల అతి చిన్న వయసు గల శిక్షకురాలిగా ఉన్నత పాఠశాలకు చెందిన మనోబిన్ బెస్ట్ పర్ఫార్మెన్స్ ఆఫ్ ది ఇయర్ గా ఎంపికయ్యారు. విస్డం హైస్కూల్ రాయికల్ కు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థిని మన్హా మోబిన్ ప్రొఫెషనల్ ట్రైనర్ ఆఫ్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం లో పాల్గొన్న 30 మందిలో బెస్ట్ పర్ఫామెన్స్ అవార్డు పొందింది. ఇందులో పాల్గొన్న 30 మంది 35 సంవత్సరాల పైబడిన వారు



కావడం గమనార్హం. ట్రైనింగ్ పూర్తి చేసుకొని తాను చదువుతున్న విస్డం పాఠశాలలో గోల్ సెట్టింగ్,టైమ్ మేనేజ్మెంట్ అనే విషయం పైన విద్యార్థులకు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అవగాహన కల్పించ డం జరిగింది . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాం డెంట్ ఎ. ఎం.రాజు రెడ్డి ఆమెను ఘనంగా సన్మానిం చారు. వారు మాట్లాడుతూ మన్హా మోబిన్ అనే వి ద్యార్థిని నర్సరీ నుండి నేటి వరకు మా పాఠశాలలోనే విద్యనభ్యసిస్తుందని, విద్యార్థులకు చదువుతోపాటు, స్టేజి ఫియర్ పోగొట్టే విధంగా ప్రతిరోజు పబ్లిక్ స్పీకింగ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దని, విద్యార్థి యొక్క సర్వాంగీన వికాసమే నిజమైన అభివృద్ధి అని, మా పాఠశాల యొక్క మోటో "మీ పిల్లలను మాకు ఇవ్వండి... నాయకులుగా తిరిగి తీసుకెళ్లండి" (గివ్ యువర్ చైల్డ్... టేక్ బ్యాక్ ఆస్ ఎ లీడర్) అని అన్నారు.విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి లో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నివేదిత రెడ్డి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని రాజన్నకు మొక్కులు



-కంచర్ల రవిగౌడ్ సంకల్ప పాదయాత్రకు వేములవాడ బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం

వేములవాడ,అక్టోబర్, 31, తెలంగాణ పత్రిక.

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ సిరిసిల్ల నుంచి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం వరకు సంకల్ప పాదయాత్ర చేపట్టిన సిరిసిల్ల బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ కు వేములవాడ బీఆర్ఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.తొలి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుందని, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉంటారని అన్నారు. నాడు రాష్ట్రం సిద్ధించక ముందు కరువుతో అల్లాడిన పరిస్థితి



మళ్లీ దాపురించిందని విమర్శించారు.అనంతరం వేములవాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ పట్టణ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్ తో పాటు యువజన నాయకులు మంత సందీప్, బొల్లం దేవరాజు, మామిండ్ల కనకయ్య, నిమ్మశెట్టి రాజు, మిర్యాల సంతోష్, ఆంజత్ పాషా, నరాల దేవేందర్, రావికంటి సాయి, గోపు మధు, ఆసద్, చిట్యాల విజయ్, పర్వేజ్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు. పాదయాత్రకు మద్దతుగా నిలిచి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

స్పర్శ' విధానంతో పాఠశాలలపై ఆర్థిక భారం

-పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని పెల్లి ఆనంద్ రావు

జగిత్యాల అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూడూరు పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేస్తున్న ఉమాదేవి స్కూల్ అసిస్టెంట్ (జీవ శాస్త్రం) సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పాఠశాలలకు కేటాయించే కాంపోజిట్ స్కూల్ గ్రాంట్ ల వినియోగం నుంచి చిన్నచిన్న మరమ్మతుల బిల్లుల సమర్పణ వరకు అనేక నిబంధనలు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇచ్చే గ్రాంటు పరిమితంగా ఉంటే దాని వినియోగానికి మాత్రం కొటేషన్లు, వెండర్ వివరాలు,డీడీ ఓ అనుమతులు తప్పనిసరి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.ఈ నేపథ్య ంలో స్పర్శ్ విధానంలో మార్పులు తీసుకురావాలని,



లేదంటే పాత విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.పాఠశాలలకు నిధులు కేటాయించినప్పటికీ వాటిని అవసరమైన సమయంలో వినియోగిం చుకోవడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆన్నారు.స్టేషనరీ కొనుగోలు అటో ఛార్జ్,కుళాయిల మరమ్మత్తులు వంటి చిన్నచిన్న ఖర్చులకు సైతం కొటేషన్లు,వెండర్ వివరాలు,డీడీ ఓ అమోదం అవసర మవడం పనిభా రాన్ని పెంచుతోందని అంటున్నారు. అన్ని అనుమతులు పూర్తయిన తర్వాత కూడా వెండర్ ఖాతాలో డబ్బులు జమ కావడానికి సుమారు 15 రోజుల సమయం పడుతోందని, అలాంటప్పుడు వ్యాపారులు పాఠశాలలకు ఉద్దెరపై సరుకులు ఇచ్చేందుకు ఎలా ముందుకొస్తారని ప్రశ్నిస్తున్నారు. హెచ్ఎంలు, సిబ్బందికి నేరుగా డబ్బులు తీసుకునే అవకాశం లేకపోవడంతో ముందస్తు ఖర్చులు ఎవరు భరించాలనే సమస్య తలెత్తుతోందని అవేదన వ్యక్తం చేసారు.అనంతరం ఉమాదేవి ని ఘనంగా సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరాజు, పిఆరి ్యు టిఎస్ రాష్ట్ర కార్యదర్శి మంజుల,జిల్లా కార్యదర్శి విజయ,మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాస్,అంజయ్య,ప్రభుదాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు

దేశ సేవలో చెరగని ముద్ర వేసిన ఇందిరా గాంధీ

-మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్.

జగిత్యాల (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31

జగిత్యాల పట్టణంలో భారత తొలి మహిళ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని మున్సిపల్ చైర్‌పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, జాతీయ భద్రతతో పాటు అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ ప్రతిష్ఠను పెంపొందించడంలో ఆమె కీలక పాత్ర పోషించారని



తెలిపారు. దేశం పట్ల అంకితభావంతో పనిచేసిన ఇందిరా గాంధీ సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆమె నాయకత్వం, ధైర్యం, దేశం కోసం చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ ఆశయాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని చైర్‌పర్సన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమ ంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు కౌన్సిలర్లు మానపురి పవిత్ర మహేష్, సుంకేటి మమత రామకృష్ణ రెడ్డి, కోరే జయ గంగమల్లు, పులి రమ (శ్రీధర్), చేట్పే గంగాధర్, బొలుసాని శ్రీనివాస్, పిట్ట ధర్మరాజు, ఖాజా కమలుద్దీన్, వసుకుద్దీన్ అన్సారీ, చీటి లక్ష్మీనారా యణ, క్యాదసు నవీన్, కో-ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్, పద్మజ శ్రీనివాస్, తదితర నాయకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంటలో ఇసుక కొరతతో స్తంభించిన నిర్మాణాలు

- పర్మిషన్లు ఇవ్వని అధికారులు

ఇల్లంతకుంట అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో ఇసుక కొరత తీవ్రంగా ఉంది. అధికారులు ఇసుక పర్మిషన్లు ఇవ్వకపోవడంతో మండల వ్యాప్తంగా గృహ నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయి.గత కొన్ని రోజులుగా ఇసుక సరఫరా లేకపోవడంతో ఎక్కడా ఇళ్ల నిర్మాణ పనులు జరగడం లేదు. దీంతో రోజువారీ కూలీ పనులపై ఆధారపడి జీవనం సాగించే వందలాది మంది కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.స్లాబ్ పనులు, ప్లాస్టరింగ్, సెంట్రింగ్, బిల్డింగ్ మేస్త్రీ పనులు చేసుకునే కూలీలకు ఉపాధి లేకుండా పోయింది. చేతిలో పని లేక కుటుంబాన్ని పోషించడం కష్టంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇటు లక్షలు పెట్టుబడి పెట్టి ఇళ్లు కట్టుకుంటున్న యజమానుల పరిస్థితి దయనీయంగా మారింది. ఇసుక లేక ఇళ్ల నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోవడంతో ఏం చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారు.ఇసుక పర్మిషన్లను వెంటనే మంజూరు చేసి, ఇసుక కొరతను తీర్చి భవన నిర్మాణ కార్మికులను, గృహ యజమానులను ఆదుకోవాలని ప్రజలు, కూలీలు అధికారులను కోరుతున్నారు.

దేశ ఐక్యతకు మార్గదర్శకుడైన వల్లభాయ్ పటేల్ స్ఫూర్తిని స్మరించుకుందాం

-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్.

-సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం నిర్వహణ.

జగిత్యాల (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31

స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, భారతరత్న సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ పాల్గొని,ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం రాష్ట్రీ య ఏక్తా దివస్ ని పురస్కరించుకుని ఎస్పీ ఆద్వ ర్యంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయటం జరిగింది. ఈ ప్రతిజ్ఞలో భాగంగా మన దేశం యొక్క



ఐక్యతను, సమగ్రతను మరియు భద్రత ను కాపాడ టానికి నన్ను నేను అంకితం చేస్తున్నానని,నా తోటి ప్రజల్లోకి ఈ సందేశాన్ని పంపించడానికి నా వంతు కృషి చేస్తున్నానని ప్రమాణం చేయటం జరిగిం ది.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఆయన దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. సర్దార్ పటేల్ సేవలను స్మరిస్తూ వారి జయంతిని పురస్కరి ంచుకుని నిర్వహించే 'జాతీయ ఐక్యతా దినోత్సవం' సందర్భంగా దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పునఃంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు వేణు, సైదులు, శ్రీధర్, ఆర్ ఎస్ ఐ లు,జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

అరంగేట్ర ప్రదర్శనతో అలరించిన వేద సహితి

-భారతీయ శాస్త్రీయ కళలకు యువత ప్రాధాన్యతనివ్వాలి

-తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి నిత్యానందరావు.

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు శాస్త్రీయ నృత్యకళలు అద్దం పడతాయని, వాటిని కాపాడు కుంటూ భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలుగు విశ్వవిద్యాలయం ఉపకుల పతి నిత్యానందరావు అన్నారు. ఆధునిక సాంకేతిక రంగంలో యువత ఎంతగా అభివృద్ధి సాధిస్తున్న ప్పటికీ, మన సంస్కృతి సంప్రదాయాలను విస్మరిం చకూడదని సూచించారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని గోల్కొండ తారామతి బారాదరి ఆడిటోరియంలో వేద సహితి కె. భరతనాట్యం అరంగేట్ర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి నిత్యానందరావు మాట్లాడుతూ వేద సహితి నృత్య ప్రతిభను అభినందించారు. అరంగేట్రం అనేది కళా సాధనకు ముగింపు కాదని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకునేందుకు తొలి అడుగు అని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే కూచిపూడి నృత్యాన్ని అభ్యసించి, అనంతరం భరతనాట్యంలో శిక్షణ పొందిన వేద సహితి, ఇంజినీరింగ్ విద్యను పూర్తి చేసి



సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే నృత్య సాధనను కొనసాగించడం అభినందనీ యమ న్నారు. వృత్తి జీవితాన్ని, కళా సాధనను సమన్వయం చేసుకోవడం ఆమె క్రమశిక్షణ, పట్టుదలకు నిదర్శన మని కొనియాడారు. ఈ సందర్భంగా నృత్య గురువు వైదేహి సుభాష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. మయూరి డాన్స్ అకాడమీ ద్వారా ఎంతోమంది విద్యా ర్థులకు నృత్యంలో శిక్షణనిస్తూ భారతీయ కళా సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్తున్న ఆమె కృషి ప్రశంసనీయమన్నారు. ఒక కళాకారిణి విజయానికి గురువు మార్గదర్శకత్వంతో పాటు కుటుంబ సభ్యుల ప్రోత్సాహం కూడా ఎంతో అవసరమని పేర్కొన్నారు.




వేద సహితి తల్లిదండ్రులు విద్యావతి, కృష్ణ కప్పగంటి, అపర్ణాదేవి, కిషోర్ కుమార్ కేశవరాజులను అభినంది ంచారు. విద్యతో పాటు కళలకు కూడా సముచిత స్థానం కల్పించాలని, విశ్వవిద్యాలయాలు సాంస్కృతిక కళారూపాల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. భవిష్యత్తులో వేద సహితి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి గొప్ప నృత్య కళాకారిణిగా గుర్తింపు పొందాలని నిత్యానందరావు ఆకాంక్షిస్తూ ఆశీస్సులు అందజేశారు. కార్యక్రమంలో కళాభిమానులు, కుటు ంబ సభ్యులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యంగా అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీ పనిచేయాలి

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని జిల్లా స్థాయి అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయంతో, సమర్థవంతంగా పనిచేయా లని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిర ంలో నూతనంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి అగ్రిస్టాక్ టాస్క్ ఫోర్స్ కమిటీతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించు కునేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వ్యవసా యం, దాని అనుబంధ రంగాల్లో డిజిటల్ విధానాల



ను అమలు చేస్తూ రైతులకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారా నికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ వ్యవసాయ పథకాలు అర్హులైన రైతులందరికీ పారదర్శకంగా అందేలా చూడాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖకు సమాచారం, గణాంకాల నిర్వహణ ఎంతో కీలకమని, అందువల్ల వ్యవసాయ సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించి, ఖచ్చితత్వంతో డేటాను నిర్వహించాలని సూచించారు. అగ్రిస్టాక్ ద్వారా వ్యవసాయ రంగంలో డిజిటల్ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు వెంకట మాధవరావు, రాథోడ్ రమేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సుజాత, ఉద్యానవన శాఖ అధికారి రమణ, డీఆర్డీఓ విజయలక్ష్మి, సీపీఓ గంగారెడ్డి, డీసీఎస్ఓ రాజేందర్, డీవీఏహెచ్ఓ సురేష్, ఏడీ ల్యాండ్ సర్వే అండ్ రికార్డ్స్ విఠల్, ఎల్డీఎం రామ్ గోపాల్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


రాష్ట్రస్థాయి అండర్-14 వాలీబాల్ జట్టుకు జడ్పీహెచ్ఎస్ గూడూరు విద్యార్థి వరుణ్ ఎంపిక

-ఉమ్మడి వరంగల్ జిల్లా జేఎన్ఎస్ గ్రౌండ్‌లో నిర్వహించిన పోటీలో ఎంపిక

-వరుణ్‌కు ఎంఈఓ పోతుగంటి నర్సయ్య అభినందనలు

పాలకుర్తి, అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక):

క్రీడా రంగంలో పాలకుర్తి మండలానికి మరోసారి గుర్తింపు లభించింది. మండలంలోని గూడూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) విద్యార్థి వరుణ్ రాష్ట్రస్థాయి అండర్-14 బాలుర వాలీబాల్ జట్టుకు ఎంపికయ్యాడు. ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని జేఎన్ఎస్ గ్రౌండ్‌లో శనివారం నిర్వహించిన అండర్-14 బాలుర వాలీబాల్ ఎంపిక పోటీల్లో వరుణ్ పాల్గొని తన అద్భుతమైన ఆటతీరుతో ప్రతిభను చాటుకున్నాడు. పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి జట్టులో చోటు సంపాదించాడు. విద్యార్థి వరుణ్ సాధించిన విజయంపై మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. చిన్న వయస్సులోనే క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ ఆసక్తి కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐ. శైలజ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి క్రీడలు ఎంతో దోహదపడ తాయని, క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే ఉన్నత విజయాలు సాధించవచ్చని తెలిపారు. వరుణ్‌కు ప్రత్యేక శిక్షణ అందించి రాష్ట్రస్థాయికి ఎదిగేలా ప్రోత్సహించిన వ్యాయామ ఉపాధ్యాయుడు చిట్యాల యాదిని పలువురు అభినందించారు. ప్రధానోపాధ్యాయురాలు ఐ. శైలజతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు వరుణ్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



రాష్ట్రస్థాయి పోటీల్లోనూ వరుణ్ అద్భుత ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, గూడూరు గ్రామానికి, పాలకుర్తి మండలానికి మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతి వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31

భారతదేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారత తొలి ఉప ప్రధానమంత్రి, హోంశాఖ మంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 151వ జయంతిని పురస్కరించుకొని శనివారం ఐడీఓసీ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వసంత కుమారి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని అన్ని సంస్థానాలను భారత యూనియన్‌లో విలీనం చేసి, దేశ ఐక్యతకు, సమగ్రతకు బలమైన పునాది వేసిన మహనీయుడు సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అని కొనియాడారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి, చూపిన దూరదృష్టి భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి అధికారులతో, సిబ్బందితో జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. దేశ ఐక్యత, సమగ్రత, అంతర్గత భద్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాసులు వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 42వ వర్ధంతి వేడుకలు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ 42వ వర్ధంతిని పురస్కరించుకొని మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మొగుళ్లపల్లి మండల అధ్యక్షులు రఫీ, నాయకులు బండి సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, నడికోడు రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు చాట్ల రవి, మంగళపల్లి శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్



వేములవాడ, అక్టోబర్, 31, తెలంగాణ పత్రిక.

వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీభీమేశ్వర స్వామివారిని శనివారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.?ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు, వేద పండితులు 'స్వస్తి' వచనాలతో ఘనంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం స్వామివారి మండపంలో వేద పండితులు ఆయనకు వేదాశీర్వచనం అందజేశారు.?ఈ సందర్భంగా ఆలయ డిఈఓ ప్రతాప నవీన్ కుమార్ ఎమ్మెల్యే కి స్వామివారి శేష వస్త్రాన్ని సమర్పించగా, ఆలయ పిఆర్ఓ పెరిక శ్రీనివాస్ స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.



ఘనంగా ఇందిరా గాంధీ 42 వ వర్ధంతివేడుకలు

-నివాళులు అర్పించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31

జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండల కేంద్రంలో భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ప్రధానిగా ఆమె తీసుకున్న నిర్ణయాలు, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేపట్టిన కార్యక్రమాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించు కున్నాయని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఇందిరా గాంధీ ఆశయాలను, సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచులు, మండల అధ్యక్షుడు, ఉపసర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా బండారు వెంకన్న గౌడ్

పెద్దవంగర అక్టోబర్ 31: తెలంగాణ పత్రిక



పెద్దవంగర మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తనకు బాధ్యతలు అప్పగించిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిలకు బండారు వెంకన్న గౌడ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో కీలక బాధ్యతలు అప్పగించడం గౌరవంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని తెలిపారు.

జాతీయ సమైక్యతకు పటేల్ బాటలు

-543 సంస్థానాల విలీనంలో కీలక పాత్ర


-తొలి ఉప ప్రధాని, హోంమంత్రిగా విశేష సేవలు

-సంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కోణం విఠల్



పెద్ద శంకరంపేట: దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని సంగారెడ్డి జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. శనివారం పటేల్ జయంతిని పురస్కరించుకుని పెద్ద శంకరంపేటలోని బీజేపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానంతరం దేశవ్యాప్తంగా 543 సంస్థానాల విలీనంలో పటేల్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. తొలి ఉప ప్రధానిగా, హోంమంత్రిగా దేశ ఐక్యత కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. తెలంగాణ సంస్థానం భారతదేశంలో విలీనం కావడంలోనూ ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా నిర్వహించడం ఆయన సేవలకు తగిన గుర్తింపన్నారు.ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణ, బీజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ, నాయకులు బోలా శంకర్, వెంకయ్య, నారాయణ, బాగయ్య తదితరులు పాల్గొన్నారు..

నూతన తహసీల్దార్‌కు ఘన సన్మానం



తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 31

ఓదెల తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎండీ షఫీకి శాలువాతో సత్కారం. ఓదెల మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎండీ షఫీనిశనివారంమర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రంగు రవి, ఓదెల ఎంపీడీవో వి. అనిల్ రెడ్డి, ఓదెల మండల సూపరింటెండెంట్ ఎండీ సాదిక్ పాషా, ఆరేపల్లి మాజీ సర్పంచ్ దేవేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన పరకాల ఏసీపీ





-వార్షిక తనిఖీల్లో భాగంగా రికార్డుల నిర్వహణ పోలీస్ స్టేషన్ పనితీరు, కేసుల పురోగతిపై సమీక్ష

ఆత్మకూరు, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):

పోలీస్ శాఖలో వార్షిక తనిఖీల్లో భాగంగా పరకాల ఏసీపీ సతీష్ బాబు శనివారం ఆత్మకూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలను, రికార్డులను పరిశీలించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రోజువారీ విధులు, కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై సంబంధిత పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డుల నిర్వహణ, సిబ్బంది విధుల నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న పోలీస్ సేవలను సమీక్షించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని, ఫిర్యాదులపై సత్వరమే స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు.వార్షిక తనిఖీల్లో భాగంగా నిర్వహించిన ఈ పరిశీలనతో పోలీస్ స్టేషన్ పనితీరు, పరిపాలనా అంశాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ బాబులాల్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తిగత అభివృద్ధి నుంచి సామాజిక విముక్తి వరకు

-సమానత్వ సమాజ నిర్మాణానికి బలమైన సంస్థాగత ఉద్యమం అవసరం

-విద్య, ఐక్యత, రాజ్యాంగ విలువలే సామాజిక మార్పునకు పునాదులు

-లింగంపల్లి దయానంద్, సామాజిక కార్యకర్త

హన్మకొండ: అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక



సమాజంలోని ప్రతి ఒక్కరికీ విద్య, గౌరవం, సమాన అవకాశాలు, ఆత్మగౌరవం లభించినప్పుడే నిజమైన సామాజిక అభివృద్ధి సాధ్యమవుతుందని సామాజిక కార్యకర్త లింగంపల్లి దయానంద్ పేర్కొన్నారు. వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, ఇందుకు బలమైన సంస్థాగత ఉద్యమాలు అవసరమని అభిప్రాయపడ్డారు. హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్న బామ్‌సెఫ్ తెలంగాణ రాష్ట్ర మహాసభల నేపథ్యంలో ఆయన సామాజిక మార్పు, విద్య, సమానత్వం, ఉద్యోగుల సామాజిక బాధ్యత, సంస్థాగత ఉద్యమాల ఆవశ్యకతపై తన అభిప్రాయాలను వెల్లడించారు. సమాజ అభివృద్ధి అంటే కొంతమంది ఆర్థికంగా ఎదగడం మాత్రమే కాదని, సమాజంలోని అట్టడుగు వ్యక్తికి సైతం సమాన హక్కులు, అవకాశాలు కల్పించడమే నిజమైన అభివృద్ధి అని పేర్కొన్నారు. కుల వివక్ష, సామాజిక అసమానతలు తొలగి ప్రతి మనిషికి గౌరవం లభించే మానవీయ సమాజ నిర్మాణం జరగాలని ఆకాంక్షించారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే, సావిత్రిబాయి ఫూలే, ఛత్రపతి సాహు మహారాజ్, పెరియార్, బిర్సా ముండా, డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ వంటి మహనీయులు చూపిన మార్గం సమాజానికి నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేయడం మాత్రమే నివాళి కాదని, వారి ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని స్పష్టం చేశారు.

విద్యావంతులదే కీలక బాధ్యత

విద్యావంతులైన ఉద్యోగులు తమ వ్యక్తిగత అభివృద్ధికే పరిమితం కాకుండా సమాజంలోని వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి తమ జ్ఞానం, అనుభవాన్ని వినియోగించాలని అన్నారు. ఉపాధ్యాయులు పేద విద్యార్థులకు మార్గదర్శకత్వం అందించాలని, వైద్యులు ఆరోగ్య అవగాహన కల్పించాలని, న్యాయవాదులు రాజ్యాంగ హక్కులపై ప్రజలకు చైతన్యం కల్పించాలని సూచించారు. నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండాలని, పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, వసతి సదుపాయాలు, పోటీ పరీక్షలకు మార్గదర్శకత్వం కల్పించాలని పేర్కొన్నారు. ప్రతి జిల్లాలో విద్యావంతుల సహకారంతో విద్యా మార్గదర్శక బృందాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

మహిళలు, యువత భాగస్వామ్యంతోనే మార్పు

సామాజిక అభివృద్ధిలో మహిళలకు సమాన అవకాశాలు, నాయకత్వ బాధ్యతలు కల్పించాలని అన్నారు. యువతలో అధ్యయనం, నాయకత్వ లక్షణాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యత పెంపొందించాలని సూచించారు. మూఢనమ్మకాలను విడనాడి శాస్త్రీయ దృక్పథం, హేతుబద్ధమైన ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం ప్రతిపాదించిన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకి రావాలని పేర్కొన్నారు. కులాలు, ఉపకులాలు, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా సామాజిక న్యాయం, ఆత్మగౌరవం అనే ఉమ్మడి లక్ష్యంతో ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.

క్షేత్రస్థాయిలో సంస్థాగత నిర్మాణం బలోపేతం కావాలి

బామ్‌సెఫ్ వంటి సంస్థలు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేసుకోవాలని సూచించారు. అధ్యయన కేంద్రాలు, యువతకు నాయకత్వ శిక్షణ, విద్యార్థులకు మార్గదర్శకత్వం, మహిళలకు ప్రత్యేక అవకాశాలు కల్పించాలని అన్నారు. మహాసభల్లో తీసుకునే తీర్మానాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అభిప్రాయపడ్డారు. వ్యక్తుల కంటే ఆశయం గొప్పదిగా, పదవుల కంటే బాధ్యత ముఖ్యమైనదిగా సంస్థలు పనిచేయాలని పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రతిష్ఠ కంటే సామూహిక ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఒక వ్యక్తి ఆలోచన ఒక కుటుంబాన్ని మార్చగలదని, ఒక బృందం కృషి ఒక గ్రామాన్ని మార్చగలదని, బలమైన సంస్థాగత ఉద్యమం సమాజ భవిష్యత్తును మార్చగలదని లింగంపల్లి దయానంద్ పేర్కొన్నారు. చదువుకుందాం.. సంఘటితం అవుదాం.. సామాజిక మార్పు కోసం ప్రజాస్వామ్యబద్ధంగా పనిచేద్దాం.. సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు.జై ఫూలే.. జై భీమ్!

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో ముందుకు సాగాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

-కలెక్టరేట్ లో ఘనంగా ఐక్యతా దినోత్సవ వేడుకలు.

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)



సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో మనమంతా ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పిలుపునిచ్చారు. భారత తొలి ఉప ప్రధాని, మాజీ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 151 వ జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అధికారులు సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించడమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి పటేల్ అని కొనియాడారు. అధికారులు, సిబ్బంది అంతా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాలని తెలిపారు. ఈ ఐక్యతా దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్లు రాథోడ్ రమేష్, వెంకట మాధవ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాత్రి కురిసిన అకాల వర్షానికి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి

-రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 31:(తెలంగాణ పత్రిక):-

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో నిన్న రాత్రి వచ్చిన అకాల వర్షానికి కోత దశకు వచ్చినటువంటి పొలాలు నేల పాలు కావటం చాలా దురదృష్టకరమని తెలంగాణ రాష్ట్ర రైతు.సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు అన్నారు. రైతులు ఆరు కాలం కష్టపడి పండిస్తే ఒకేసారి గాలి వాన రావడంతో వరి మొత్తం నేలపాలైనది అని వారన్నారు రైతులు వెల్ నీనో ప్రభావంతో వర్షాలు లేక బోర్లు పోసి పోయాక పొలాలు ఎండిపోయే సమయంలో నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ద్వారా నీరు అందించి పంట పొలాలను కాపాడినారు రైతులు వారం పది రోజుల్లో వరి కోసుకుందామని సమయములు నిన్న రాత్రి ఒకేసారి గాలి పిడుగులతో కూడిన



వర్షం రావడంతోనే నిలబడి ఉన్న పొలాలు నేలమట్టమై రైతుల ఆశలను నీరుగార్చే ప్రయత్నం జరిగింది. కావున ఈ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులతోని మండలాల వారీగా నష్టపరిహారం అంచనా వేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని వారన్నారు. ఇప్పటికే మూలిగే నక్కపై తాటిపండు పడ్డ అన్న చందంగా ఈ వర్షం పూర్తిగా రైతులను సంపేసిందని రైతే ఈ దేశానికి వెన్నుముకని పాలకులు చెప్పినటువంటి మాటలు నిజం కావాలంటే రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందని దీనికి సంబంధించినటువంటి నష్టపరిహారాలను వ్యవసాయ అధికారుల ను గ్రామాలకు పంపించి నష్టపరిహారం అంచనా వేయించి నేరుగా రైతుల ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం డిమాండ్ చేస్తుందని వారన్నారు లేని పక్షంలో రైతులని సమీకరణ చేసి ప్రజా పోరాటాలు చేస్తామని వారన్నారు. ఈ పంట పొలాల పరిశీలనలో రైతులు గువ్వల రామలింగం, గువ్వల నగేష్, బంటు సతీష్, చిమ్మా అంజనేయులు, మల్లెబోయిన మట్టయ్య, గువ్వల శీను, బంటు ధర్మయ్య, దుండియాల శీను, గువ్వల మహేష్ వెంకన్న అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల జాప్యం.. రైతుకు తప్పని నష్టం!

-నంగునూరును కరువు మండలంగా ప్రకటించాలి బీఆర్ఎస్ డిమాండ్

నంగునూరు, అక్టోబరు 31(తెలంగాణ పత్రిక):

పంట చేతికొచ్చినా కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వ జాప్యం అన్నదాతలకు నష్టాన్ని మిగులుస్తోందని విమర్శించారు. సిద్దిపేట జిల్లాలోని నంగునూరు మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నంగునూరులోని ప్రైవేట్ వేదుక మందిరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఉమ్మడి మెదక్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపీపీ జూప శ్రీకాంత రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, నంగునూరు పీఏసీఎస్ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, నంగునూరు సర్పంచి సనాదుల బాల పోచయ్య, మండల బీ ఆర్ ఎస్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రేకులపల్లి సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు కోల శ్రీధర్ గౌడ్, రైతు బంధు సమితి మండల మాజీ సమన్వయకర్త బద్దిపడగ కిష్టారెడ్డి, నంగునూరు గ్రామ శాఖ బీ ఆర్ ఎస్ అధ్యక్షుడు ఉల్లి మల్లయ్య, నాయకులు కరెడ్ల లక్ష్మారెడ్డి, కోల మహేందర్ గౌడ్, చౌడుచర్ల జయపాల్ రెడ్డి, వల్లపురెడ్డి రాంరెడ్డి, రంగు రాజు, అనగోని పరశురాములు గౌడ్, బెదురు తిరుపతి,



ఎండి అజీజ్, బొంగోని శ్రీనివాస్, బండి మల్లేశం తదితరులు మాట్లాడారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంట కోతలు పూర్తై రోజులు గడుస్తున్నా ప్రభుత్వ యంత్రాంగం స్పందించక పోవడం బాధాకరమన్నారు. గన్నీ బ్యాగుల కొరత రైతులకు సమస్యగా మారిందని తెలిపారు. దీంతో రైతులు ప్రైవేటు వ్యాపారులు, దళారుల వైపు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మద్దతు ధర అందక తక్కువ ధరలకు ధాన్యాన్ని విక్రయిస్తూ అన్నదాతలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. “చివరి గింజ వరకు మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి” అని నాయకులు డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాలను వెంటనే పూర్తిస్థాయిలో ప్రారంభించాలని కోరారు.

కరువు మండలంగా ప్రకటించాలి

నంగునూరు మండలంలో వర్షాభావ పరిస్థితులు వ్యవసాయంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని నాయకులు తెలిపారు. రైతుల పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని నంగునూరును కరువు మండలంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు, పంట సహాయం, ఇతర ప్రభుత్వ ప్రయోజనాలను రైతులకు అందించాలని విజ్ఞప్తి చేశారు. రంగనాయక సాగర్ వంటి ప్రాజెక్టుల ప్రయోజనాలు ఈ ప్రాంత రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని నాయకులు డిమాండ్ చేశారు. గన్నీ బ్యాగుల కొరతను నివారించి కొనుగోళ్లను వేగవంతం చేయాలని కోరారు. నంగునూరును కరువు మండలంగా ప్రకటించి అన్నదాతకు అండగా నిలవాలి అని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు.

కలెక్టర్ భవేశ్ మిశ్రాకు ఉద్యోగ, పెన్షనర్ల సంఘాల సంఘీభావం

-నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన.. వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

భైంసా పురపాలక సంఘ కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ అమలుపై నిర్వహించిన సమావేశానికి హాజరైన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాపై పలువురు చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం టీజీఈజేఈసీ, పెన్షనర్ల సంఘం నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రాను కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయిలో నిజాయితీ, నిబద్ధత కలిగిన ఐఏఎస్ అధికారిగా గుర్తింపు



పొందిన కలెక్టర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, ప్రజల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేస్తున్న అధికారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. భైంసా పట్టణ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న కలెక్టర్‌కు ఉద్యోగ, పెన్షనర్ల సంఘాలు ఎల్లవేళలా అండగా ఉంటాయని స్పష్టం చేశారు. కలెక్టర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని బేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించినా, అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఈసీ గౌరవాధ్యక్షుడు ఎం.సి. లింగన్న, చైర్మన్ వి. ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి పి.సి. రెడ్డి, టీజీవో ప్రధాన కార్యదర్శి రమేష్, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి రవికుమార్, పెన్షనర్ల సంఘం నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాలుగు దశాబ్దాలకు పైగా ప్రజాసేవలో.. పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీస్ ఉద్యోగులు

-ఎస్ఐ ఎం. హన్మాండ్లు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎం. జ్యోతిరామ్‌కు ఘన సన్మానం

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక

పోలీసు ఉద్యోగం అంటే ప్రజల భద్రత కోసం రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తూ, పండుగలు, కుటుంబ వేడుకలకు సైతం దూరంగా ఉండే బాధ్యతాయుతమైన సేవ. కుటుంబానికి, పిల్లలకు సమయం కేటాయించలేకపోయినా ప్రజల రక్షణకే ప్రాధాన్యతనిస్తూ నాలుగు దశాబ్దాలకు పైగా సేవలందించిన ఇద్దరు పోలీసు ఉద్యోగులు శనివారం పదవీ విరమణ పొందారు. మామడ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. హన్మాండ్లు 01-11-1985న పోలీసు శాఖలో చేరి 41 సంవత్సరాల పాటు సేవలందించారు. ఆరు క్యాష్ రివార్డులు, నాలుగు గుడ్ సర్వీస్ ఎంట్రీలు, రెండు ప్రశంసాపత్రాలతో పాటు 2024లో సర్వీస్ మెడల్ అందుకున్నారు. అదేవిధంగా నిర్మల్ డీఏఆర్ ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ 907 ఎం. జ్యోతిరామ్ 13-12-1984న పోలీసు శాఖలో చేరి 41 సంవత్సరాలకు పైగా సేవలందించారు. నాలుగు క్యాష్ రివార్డులు, ఏడు గుడ్ సర్వీస్ ఎంట్రీలతో పాటు 2019లో సర్వీస్ మెడల్, 2024లో బెస్ట్ సర్వీస్ మెడల్ పొందారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి ప్రసంగిస్తూ, పోలీసు ఉద్యోగంలో ఎదురయ్యే సవాళ్లు, కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజల భద్రత కోసం సిబ్బంది చేసే త్యాగాలను వివరించారు. ఇద్దరి సుదీర్ఘ సేవలను అభినందిస్తూ, వారి అనుభవం యువ పోలీసు సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్‌తో కలిసి వారిని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు తమ అనుభవాలను పంచుకుంటూ, పండుగలు, పెళ్లిళ్లు, ఇతర కుటుంబ వేడుకలకు



రావాలని కోరినా విధుల కారణంగా హాజరుకాలేకపోయిన సందర్భాలను గుర్తుచేసుకున్నారు. పిల్లలు, కుటుంబ సభ్యులతో గడపాల్సిన సమయాన్ని కూడా ప్రజాసేవ కోసం త్యాగం చేశారని భావోద్వేగంగా వివరించారు. పోలీసు ఉద్యోగుల వెనుక కుటుంబ సభ్యులు చేసే త్యాగాలు కూడా ఎంతో ఉన్నాయని వారి మాటలు తెలియజేశాయి. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు గోవర్ధన్ రెడ్డి, సమ్మయ్య, ఎస్ఐలు లింబాద్రి, గోపి, జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు డి. సాయికుమార్, ఉపాధ్యక్షులు ఎం. కృష్ణ (సీఐ), కే. సాయికృష్ణ (ఆర్ఎస్ఐ), జాయింట్ సెక్రటరీ సంతోష్, కోశాధికారి మాధవ్, కమిటీ సభ్యులు మహేందర్ రెడ్డి, సాయికిరణ్, వెంకటరమణ, గంగాధర్, పోలీస్ అసోసియేషన్ సభ్యులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అధికారులు వారి సేవలను అభినందిస్తూ, పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

నూకపల్లి పీఎంశ్రీ పాఠశాలలో ప్రాక్టికల్ రోబోటిక్స్ వర్క్ షాప్



జగిత్యాల, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లాలోని పీఎంశ్రీ టీజీఎంఎస్ నూకపల్లి గ్రామంలో సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ కు చెందిన రోబోటిక్స్ ఇన్ అకాడిమిక్స్ ఆధ్వర్యంలో హెచ్డిఎఫ్సి సహకారంతో శనివారం ప్రాక్టికల్ రోబోటిక్స్ వర్క్ షాప్ ను విజయవంతంగా నిర్వహించారు. పాఠశాలలో తొలిసారిగా రోబోటిక్స్ క్లబ్ ను ఏర్పాటు చేశారు. 88 మంది విద్యార్థులు 48 మంది బాలికలు 40 మంది బాలురు పాల్గొన్నారు. సెన్సర్లు మోటార్లు సర్క్యూట్ బిల్డింగ్ రోబోటిక్ పార్ట్స్ వినియోగంపై ప్రత్యక్ష శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు స్వయంగా మోడల్స్ తయారు చేసి నైపుణ్యాలను పెంపొందించుకున్నారు. రియా ఇన్నోవేషన్ మీల్స్ ఇన్నోవేషన్ ఛాలెంజ్ ల గురించి వివరించారు. ముగింపులో సర్టిఫికెట్లు రోబోటిక్స్ ప్రాక్టీస్ కిట్ హ్యాండౌట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిటీ ఏటీఎల్ ఇన్‌చార్జ్ లు ప్రవీణ్ కుమార్ యశ్వంత్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ సత్యనారాయణ పాల్గొన్నారు. హెచ్డీఫ్సీ జిల్లా అధికారులకు ఉపాధ్యాయులకు రియో ధన్యవాదాలు తెలిపారు.

పోరండ్ల పాఠశాలలో ఘనంగా ఏఐక్స్ఎల్ ల్యాబ్ ప్రారంభం



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31

మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పోరండ్లలో శనివారం ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యా నైపుణ్యాల అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన ఏఐక్స్ఎల్ ల్యాబ్‌ను గ్రామ సర్పంచ్ నక్క హరీష్, ప్రధానోపాధ్యాయులు మురళి మోహన చారి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లేశం గౌడ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్య, ఒకటో వార్డు సభ్యుడు బాలు, పాఠశాల నిర్వహణ కమిటీ అధ్యక్షుడు, ప్రధానోపాధ్యాయురాలు సుజాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుక

-పూలమాలతో కాంగ్రేసు నాయకుల నివాళులు



పాలకుర్తి,అక్టోబర్ 31(తెలంగాణ పత్రిక):



భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళ ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, ఆత్మ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు మార్కెట్ చైర్మన్ లావుడియా మంజుల భాస్కర్ మాజీ అధ్యక్షుడు గిరగాని కుమార్ వులి గణేష్ బై కానీ ఐలేష్ బాల గాని యాకయ్య వల్లపు రవి నాయకులు గ్రామ పార్టీ అధ్యక్షులు సర్పంచులు జిల్లా ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు పాల్గొని ఇందిరాగాంధీ సేవలను స్మరించుకున్నారు.

మాడుగుల మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి




కల్వకుర్తి అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక

ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులను ఆదుకోవాలి మాడుగుల మండలం కుంభ్యా తండా గ్రామఎ ంచాయతీకి చెందిన ఒకటో వార్డు సభ్యులు నేనావత్ శ్రీనివాస్ నాయక్ ఆయన మాట్లాడుతూ ఒక వైపు రైతులు పంటలు పండక ఆర్థిక ఇబ్బందులలో కన్నీరు పెడుతుంటే మరోవైపు ప్రభుత్వం పట్టించుకోక పోవడం లేదని కుంభ్యా తండా గ్రామపంచాయతీకి చెందిన 1 వార్డు సభ్యులు శ్రీనివాసు నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు మాడుగుల మండ లాన్ని తక్షణమే కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు మాడుగుల మండలంలో 80 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు వర్షాభావ పరిస్థితులు కారణంగా రైతులు త్రీ వ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు ముఖ్యంగా పేద రైతులు కౌలు రైతులు పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసినప్పటికీ ఆశించిన ఫలితాలు లేక అప్పుల బాధతో సతమతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలం గా ప్రకటించాలని కోరారు.

మియాపూర్ లో ఉన్న ప్రభుత్వ భూములను నిరుపేద బీసీలకు ఇవ్వాలి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసి విజ్ఞప్తి చేసిన బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్


మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 31:(తెలంగాణ పత్రిక):-



మియాపూర్‌లో ఉన్న ప్రభుత్వ భూములను విక్రయించాలనే ఆలోచ నను ప్రభుత్వం విరమించుకోవాలని, ఆ భూములను నిరుపేద బీసీ కుటుంబాల సంక్షేమానికి వినియోగిం చాలని కోరుతూ ఈరోజు ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాసి విజ్ఞప్తి చేసినట్టు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ప్రభుత్వ భూములు అనేవి ప్రజలం దరికీ చెందిన విలువైన ఆస్తులని, వాటిని విక్రయించడం ద్వారా ప్రభుత్వానికి తాత్కాలికంగా ఆదాయం సమకూరవచ్చేమో కానీ, భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విలువైన భూములను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది నిరుపేద బీసీ కుటుంబాలు సొంత ఇల్లు, నివాస స్థలం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, అలాంటి పేద కుటుంబాలకు ప్రభుత్వ భూములను కేటాయించి గృహ నిర్మాణానికి అవకాశం కల్పించాలని కోరారు. ముఖ్యంగా మియాపూర్ లోని ప్రభుత్వ భూముల్లో కొంత భాగాన్ని నిరుపేద బీసీలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించడంతో పాటు,బీసీ విద్యార్థుల కోసం హాస్టళ్లు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు కోచింగ్ సెంటర్లు బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేయాలని ప్రజా సంక్షేమం,సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ భూముల వినియోగంలో ప్రాధాన్య తగా ఉండాలని, నిరుపేదల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమ ంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని జాజుల లింగం గౌడ్ కోరారు.

భూగర్భ జలాల పరిరక్షణకు ఇంకుడు గుంతలు ఎంతో కీలకం

-ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణంపై ప్రజలకు అవగాహన కల్పించిన సర్పంచ్ పారిజాత సురేష్



పెద్దవంగర అక్టోబర్ 31: తెలంగాణ పత్రిక

భూగర్భ జలాల పెంపు, వర్షపు నీటి సంరక్షణే లక్ష్యంగా పెద్దవంగర గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణంపై శనివారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ ప్రజలకు ఇంకుడు గుంతల ఆవశ్యకతను వివరిస్తూ, ప్రతి ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి ఇంకేలా చర్యలు తీసుకోవడం ద్వారా భూగర్భ జలమట్టం పెంపొందించవచ్చని వివరించారు. నీటి వనరుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అనపురం వినోద్, గ్రామ పంచాయతీ సిబ్బందిఅ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాజ్యాధికార పార్టీ పిఆర్పిలో భారీ చేరికల పర్వం

-ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో పలు సంఘాల నాయకులు టిఆర్పి పార్టీలోకి చేరికలు

-జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న

జగిత్యాల, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):

మెట్పల్లి తెలంగాణ రాజ్యాధికార పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయి. కోరుట్ల నియోజకవర్గం లోని ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామానికి చెందిన 30 మందికి పైగా యువకులు పలు సంఘూ ల నాయకులు జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాపన్న మాట్లాడు



తూ బీసీలకు రాజ్యాధికారం సాధించాలనే లక్ష్యంతో కొనసాగుతున్న బీసీ రాజ్యాధికార పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. సామాజిక న్యాయ ం సమాన అవకాశాలు వెనకబడిన వర్గాల రాజకీయ సాధికారత కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ చేస్తున్న పోరాటానికి మద్దతుగా వివిధ వర్గాల ప్రజలు పార్టీలో చేరుతున్నారని కోరుట్ల నియోజకవర్గంలో జరుగుతున్న ఈ చేరికలు క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతానికి తోడ్పడనుందని అన్నారు. బీసీల రాజకీయ చైతన్యాన్ని పెంపొందిస్తూ రాజ్యాధికారమే లక్ష్యంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ గడ్డం సతీష్ జగిత్యాల జిల్లా మండల నాయకుడు ఆరే శేఖర్ రజక సంఘం అధ్యక్షుడు మేర గంగాధర్ వంజరి సంఘం అధ్యక్షు డు వంజరి మల్లేష్ కుమ్మరి సంఘం అధ్యక్షుడు ఆరేపల్లి సురేష్ పుట్టకొక్కుల నర్సయ్య ఆవుల చిన్న రాజేశ్వర్ గుజ్జరి నరేష్ సల్కం పెద్ద గంగాధర్ దోమకొండ నడిపి భాజన్న అరెపెల్లి సాయన్న దర్శనం మల్లేష్ సాల్వల వెంపేట రాజన్న ఆరేపెల్లి దశరథం గొర్రె రాజన్న ఆరేపెల్లి పెద్ద సాయన్న ఆరేపెల్లి ఎర్రన్న గడ్డం ప్రవీణ్ తోకల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

బాలల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- సురక్షిత్ బచ్పన్ అభియాన్ బాలలపై లైంగిక నేరాల నిరోధానికి పాఠశాలల్లో అవగాహన కార్యక్రమం ప్రారంభం
- పోక్సో చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి,
- సిరిసిల్ల .పి.లక్ష్మణాచారి

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:



బాలల రక్షణ బాలలపై లైంగిక నేరాలను నిరోధించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి, సిరిసిల్ల .పి.లక్ష్మణాచారి అన్నారు.శనివారం రోజున జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నెహ్రూ నగర్ లో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాలతో, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి.పి.నీరజ సూచనలతో బాలల హక్కులపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా "సురక్షిత్ బచ్పన్ అభియాన్" పేరుతో జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్న పాఠశాల స్థాయి అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మాట్లాడుతూ పిల్లలకు తమ హక్కుల గురించి, మంచి స్పర్శ--చెడు స్పర్శ గురించి, అపరిచితులు లేదా తెలిసిన వ్యక్తుల నుంచి ఎదురయ్యే ప్రమాదాల గురించి వయస్సుకు తగిన రీతిలో అవగాహన కల్పించడం ఎంతో అవసరమని తెలిపారు. పోక్సో చట్టంలోని నిబంధనలపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పాఠశాలలు విద్యాబోధనకు మాత్రమే పరిమితం కాకుండా, పిల్లల భద్రతకు కూడా అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రిన్సిపల్ భాగ్య రేఖ, జిల్లా బాలల సంరక్షణ అధికారి కవిత, లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్, న్యాయవాదులు పెంట శ్రీనివాస్, ఆడెపు వేణు, కళ్యాణి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇందిరా గాంధీ సేవలు, దేశ చరిత్రలో చిరస్మరణీయం



- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 31:(తెలంగాణ పత్రిక):-

భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరా గాంధీ 42వ వర్ధంతి వేడుకలను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వ ర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా తొలుత మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రాజీవ్ భవన్)లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇందిరా గాం ధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం పట్టణంలోని ఇందిరా గాంధీ




విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మరియు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఆమె చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమ ంత్రిగా ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు, చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతా యని అన్నారు. దేశ సమగ్రత, సమైక్యత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆమె చూపిన ధైర్యసాహసాలు, తీసుకున్న సాహసోపేత నిర్ణయాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన



కృషి, సామాజిక న్యాయం కోసం అనుసరించిన విధా నాలు భారతదేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిం చాయని తెలిపారు. ముఖ్యంగా మహిళలు రాజకీయ, సామాజిక రంగాల్లో ఉన్నత స్థానాలకు చేరుకోవ డానికి ఇందిరా గాంధీ నాయకత్వం గొప్ప స్ఫూర్తినిచ్చి ందన్నారు. ఆమె ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తిని కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల సంక్షేమం, దేశాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతి నిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కలెక్టర్. ఎస్పీ తెలుగు ఫోక్ అసోసియేషన్ ఆహ్వానం



రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:

జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్, జిల్లాఎస్పీ మహేష్ బీ గీతే లకు ఆవిర్భావ వేడుకల ఆహ్వాన పత్రిక అందజేస్తున్న తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ప్రతినిధులు

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్, జిల్లా ఎస్పీ మహేష్ బీ. గీతేలను శనివారం మర్యాదపూర్వకంగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రోగ్రాం ఇన్చార్జి ఎండి సత్తార్ లు కలిసి నవంబర్ 3వ తేదీ మంగళవారం నిర్వహించనున్న తెలుగు ఫోక్ అసోసియేషన్ తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలకు హాజరుకావాలని నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. తెలుగు ఫోక్ అసోసియేషన్, తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ



ఆవిర్భావ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్, ఎస్పీని కోరారు.ఈ కార్యక్రమంలో ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షుడు పత్తిపాటి రమణాకర్, ఉపాధ్యక్షుడు జి.ఎల్. నాందేవ్, ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య, గౌరవ సభ్యులు ఎడుమల శ్రీధర్ రెడ్డి, మాట్ల తిరుపతి, నక్క శ్రీకాంత్, మ్యూజిక్ డైరెక్టర్లు కాయితోజు ప్రవీణ్, సాంబారి నవీన్, వేముల సతీష్, శ్రీరాముల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు గొర్రెల కాపరి మృతి

-భార్య, కుమార్తె కన్నీరుమున్నీరు.. మాచారంలో విషాదఛాయలు

సూర్యాపేట, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):



సూర్యాపేట జిల్లాలో పిడుగుపాటు ఓ గొర్రెల కాపరి ప్రాణాలను బలిగొంది. పెన్‌పహాడ్ మండలం మాచారం గ్రామానికి చెందిన దూబని నాగయ్య (32) శుక్రవారం పిడుగుపాటుకు గురై మృతి చెందాడు. శుక్రవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తున్న సమయంలో గ్రామంలోని రాయి చెరువు సమీపంలో ఉన్న గొర్రెల మంద వద్దకు నాగయ్య వెళ్లాడు. ఈ క్రమంలో ఒక్కసారిగా పిడుగు పడటంతో తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. నాగయ్య మృతితో మాచారం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న నాగయ్య మరణంతో భార్య సంధ్య, కుమార్తె లాస్విక కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. వారి రోదనలు గ్రామస్థులను కంటతడి పెట్టించాయి. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ ఇటికాల శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, మాజీ సర్పంచ్ బొల్లక బొబ్బయ్య నాగయ్య కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు.

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కరాటే పోటీల్లో కామారెడ్డి క్రీడాకారుల సత్తా

-9 పతకాలు కైవసం!



కామారెడ్డి , అక్టోబర్ 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

అక్టోబర్ 29,30,31 తేదీ లలోజగిత్యాలలో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ అండర్-14 రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో కామారెడ్డి జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి మొత్తం 9 పతకాలు సాధించారు. ఇందులో 5 రజతాలు, 4 కాంస్య పతకాలు ఉన్నాయి.

రజత పతక విజేతలు:

20 కిలోల విభాగం -- వై. విశాల్
30 కిలోల విభాగం -- ఎన్. వశికర్
45 కిలోల విభాగం -- పి. బాలాజీ
50 కిలోల విభాగం -- శివ విష్ణేష్
24 కిలోల విభాగం -- ఈ. అక్షయ

కాంస్య పతక విజేతలు:

46 కిలోల విభాగం -- బి. అవంతి
30 కిలోల విభాగం -- సి.హెచ్. శరణ్య
38 కిలోల విభాగం -- ఎన్. నిత్యశ్రీ
35 కిలోల విభాగం -- కె. నవనీత్ కుమార్

ఈ కార్యక్రమంలో మేనేజర్ గా కామిండ్ల నవీన్, కోచ్ గా కొండ లక్ష్మినర్సు, సాత్విక్, రాజేష్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా కామారెడ్డి డిస్ట్రిక్ట్ SGF సెక్రటరీ శ్రీధర్ సర్ గారు మరియు కామారెడ్డి డిస్ట్రిక్ కరాటే ప్రెసిడెంట్ గ్రాండ్ మాస్టర్ కామిండ్ల రాజయ్య గారు క్రీడాకారులను అభినందించారు. గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు సైతం విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి కామారెడ్డి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

భూముల రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

-భూముల రీ సర్వే పై అధికారులతో టెలీ కాన్ఫరెన్స్

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:



భూముల రీ సర్వే జరుగుతున్న తీరును తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో కచ్చితంగా పరిశీలించి, సర్వే పారదర్శకంగా జరిగేలా చూడాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. భూముల రీ సర్వే పురోగతిపై శనివారం సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు, తహసీల్దార్లు, మండల సర్వేయర్లతో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఐడీఓసీ నుంచి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి, పలు సూచనలు చేశారు. రీ సర్వే సమయంలో భూముల హద్దులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సరిహద్దులను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. యజమానులకు ఇబ్బందులు తలెత్తకుండా, సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టాలన్నారు. సర్వే నిర్వహించే సమయంలో భూముల రికార్డులు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలిం చాలని తెలిపారు. సర్వేలో గుర్తించిన అంశాలను సంబంధిత రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని, ఏవైనా సమస్యలు ఉంటే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.జిల్లాలోని అన్ని మండలాల్లో నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు, మండల, లైసెన్సుడ్ సర్వేయర్లతో మొత్తం 26 బృందాలు భూముల రీ సర్వే ప్రక్రియలో నిమగ్నమై ఉన్నాయని, నిర్దేశించిన లక్ష్యాల మేరకు ప్రక్రియను పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

-సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన

-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

-దేశ ఐక్యత, సమగ్రతకు పటేల్ చేసిన కృషి చిరస్మరణీయం.



రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:

సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.దేశ ఐక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమన్నారు. స్వాతంత్ర్యం అనంతరం దేశంలోని సంస్థానాలను విలీనం చేసి అఖండ భారత నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన ఆయన దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.పటేల్ ఆలోచనలు, ఆశయాలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ముఖ్యంగా యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ ఐక్యత, సమగ్రత పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ భారతీయులమనే భావనతో ఐకమత్యంగా ఉండాలని, జాతి ఐక్యతను కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయడమే సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు అర్పించే నిజమైన నివాళి అని ఎస్పీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, ఆర్.ఐ లు సురేష్, రమేష్ సిఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, మధుకర్, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎల్లారెడ్డిపేట పోలీసులు

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:



ప్రజా రక్షణే కాదు.. ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం అందించడం కూడా పోలీసుల బాధ్యత అని నిరూపించిన ఎల్లారెడ్డిపేట పోలీసులు. ఎల్లారెడ్డిపేట మండలంలోని మొదటి బైపాస్ రోడ్డుపై ఉదయం ఓ మహిళ అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో రోడ్డుపై కుప్పకూలిపోయింది. అదే సమయంలో విధి నిర్వహణలో భాగంగా అటుగా వెళ్తున్న బ్లూకోట్ పోలీస్ కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డు శ్రీనివాస్ చారిలు ఈ విషయాన్ని గమనించారు. వెంటనే స్పందించిన వారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా మహిళ వద్దకు చేరుకుని మానవతా దృక్పథంతో ప్రథమ చికిత్స అందిస్తూ, ఆమె చేతులు, కాళ్లు రుద్దడంతో కొద్దిసేపటికే ఆ మహిళ స్పృహలోకి వచ్చింది. విధి నిర్వహణలో ఉన్నప్పటికీ తోటి మనిషి ప్రాణాపాయ పరిస్థితిలో ఉండటాన్ని గమనించి వెంటనే స్పందించిన కానిస్టేబుల్ ప్రశాంత్, హోంగార్డు శ్రీనివాస్ చారిల లను ఎల్లారెడ్డిపేట మండల ప్రజలు అభినందిస్తున్నారు.





అందుబాటులో ఉండి.. సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:

ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని.. సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా అధికారులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలించారు. సేవలపై ఆరా తీశారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ. కుల, ఆదాయం, నివాసం ఇతర ధృవీకరణ పత్రాల కోసం, రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే అర్జీదారులకు అందుబాటులో ఉండి.. సేవలు అందించాలని సూచించారు. భూముల రీ సర్వే పనులు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, ఆయా శాఖల అధికారులు సమన్వయంతో ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి.. పకడ్బందీగా పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

బ్యాంకు ఫీల్డ్ ఉద్యోగినిపై సహా ఉద్యోగి కత్తితో దాడి

ఖమ్మం ప్రతినిధి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

వైరాలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు బ్రాహ్మణపల్లి శాఖలో పనిచేస్తున్న ఫీల్డ్ ఆఫీసర్ తేజశ్రీపై సహా ఉద్యోగి కత్తితో దాడి చేసిన సంఘటన కలకలం రేపింది ఈ బ్యాంకులో ఫీల్డ్ ఆఫీసర్లుగా పిల్లి ప్రదీప్, తేజశ్రీ పని చేస్తున్నారు శనివారం మధ్యాహ్నం తేజశ్రీపై పిల్లి ప్రదీప్ అగస్మాత్తుగా కత్తితో దాడికి పాల్పడ్డాడు ఆమె భయంతో అరుస్తూ చేతులు అడ్డు పెట్టడంతో చేతివేళ్ళకి మోకానికి గాయాలయ్యాయి వెంటనే బ్యాంకు సిబ్బంది పక్కనే ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ లో చేర్పించారు. దాడికి పాల్పడ్డ ప్రదీప్ ను వైరా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. పట్టపగలు బ్యాంకులో మహిళా ఉద్యోగినిపై సహా ఉద్యోగి దాడి చేయడంపై బ్యాంకు సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా జపమాల మాసం ముగింపు ప్రార్థనా వేడుకలు



ధర్మసాగర్, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):

ధర్మసాగర్ సహాయమాత కొండ వద్ద జపమాల మాసం ముగింపు ప్రార్థనా వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ నెలను ఏసుక్రీస్తు తల్లి మరియమాతకు అంకితం చేసిన సందర్భంగా నెల చివరి రోజున ధర్మసాగర్ విచారణ గురువు ఫాదర్ జోజి బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక దివ్యపూజా బలి సమర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఫాదర్ తాటికొండ జోసెఫ్, ఫాదర్ మాచర్ల నవీన్ దివ్యపూజా బలిని సమర్పించారు.ఈ సందర్భంగా ఫాదర్ తాటికొండ జోసెఫ్ మాట్లాడుతూ మరియమాతను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ దైవానుగ్రహం, ఆశీర్వాదాలు పొందాలని అన్నారు. మరియమాత ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతిరూపమని, ఆమెను ఆధ్యాత్మిక తల్లిగా స్వీకరించి విశ్వాసంతో అనుసరించాలనిసూచించారు. మరియమాతను అనుసరించడం ద్వారా దేవుని వాక్యాన్ని శ్రద్ధగా వినడంతో పాటు ఆధ్యాత్మిక జీవితంలో ఎదగవచ్చని పేర్కొన్నారు. త్రినగరి దాహం తీర్చే ధర్మసాగర్ సహాయమాత పుణ్యక్షేత్రంగా మరింత వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అనంతరం ప్యారిష్ కౌన్సిల్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో ధర్మసాగర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కతోలిక క్రైస్తవ సంఘస్తులు, ఉపదేశి కమలాకర్, మఠకన్యలు, ప్యారిష్ కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో భారీగా గంజాయి పట్టివేత!

-120 కిలోల గంజాయి స్వాధీనం.. ఇద్దరు స్మగ్లర్లు అదుపులోకి

-రాజమండ్రి నుంచి బెంగళూరుకు తరలిస్తుండగా పోలీసుల వల



సూర్యాపేట, అక్టోబరు 31, తెలంగాణ పత్రిక, జిల్లా రిపోర్టర్

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో భారీగా గంజాయి పట్టుబడటం కలకలం రేపింది. అక్రమంగా గంజాయిని తరలిస్తున్న స్మగ్లర్లపై నిఘా పెట్టిన కోదాడ పట్టణ పోలీసులు పక్కా సమాచారంతో వలపన్ని 120 కిలోల గంజాయిని పట్టుకున్నారు. రాజమండ్రి నుంచి బెంగళూరుకు గంజాయిని తరలిస్తుండగా పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకుని తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీ మొత్తంలో గంజాయి పట్టుబడినట్లు సమాచారం. ఈ ఘటనకు సంబంధించి ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. గంజాయి ఎక్కడి నుంచి తీసుకొచ్చారు? దీని వెనుక ఎవరెవరి ప్రమేయం ఉంది? ఈ అక్రమ రవాణాలో ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు పోలీసుల అధికారిక ప్రకటన వెలువడిన తర్వాత తెలియాల్సి ఉంది.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా బిజినెస్

నేరగాళ్లకు ఇక సూర్యాపేట జిల్లాలో నో ఎంట్రీ!

-రౌడీషీటర్లు, నేర చరిత్ర కలిగిన వారిపై జిల్లా బహిష్కరణ అస్త్రం!

-పీడీ యాక్ట్ ప్రయోగానికి పోలీసుల సిద్ధం.. ఎస్పీ నరసింహ కీలక కార్యాచరణ

-ఈ దీపావళి నుంచి నేరగాళ్లపై ఉక్కుపాదం.. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిఘా

సూర్యాపేట, అక్టోబరు 31, తెలంగాణ పత్రిక, జిల్లా ప్రతినిధి



జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు సూర్యాపేట జిల్లా ఎస్పీ కె. నరసింహ కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నారు. నేరాలకు పాల్పడుతూ ప్రజల ప్రశాంత జీవనానికి విఘాతం కలిగిస్తున్న రౌడీషీటర్లు, పోకిరీలు, నేర చరిత్ర కలిగిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకునేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు సమాచారం. అవసరమైన సందర్భాల్లో చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా జిల్లా బహిష్కరణ చర్యలు చేపట్టడంతో పాటు, అర్హమైన కేసుల్లో పీడీ యాక్ట్ ప్రయోగించే దిశగా పోలీస్ యంత్రాంగం దృష్టి సారించింది. జిల్లాలోని ఏ ప్రాంతంలో నేరం జరిగినా నిందితులు తప్పించుకోలేని విధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ పటిష్ట నిఘా ఏర్పాటు చేయనున్నారు. నేర పరిశోధనలో సరికొత్త వ్యూహాలను అమలు చేస్తూ, నేరాల నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ దీపావళి నుంచి రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెంచి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఉక్కుపాదం మోపేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని, చట్టపరిధిలో కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించినట్లు సమాచారం. ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం పనిచేస్తుందని, నేరరహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఈ కార్యాచరణ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది.

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు హాస్యస్పందంగా ఉన్నాయిద

-భారత దేశ పౌరునికి ఆధార్ కార్డు గుర్తింపు కాదా? ఓటర్లను ఎందుకు తొలగిస్తున్నారు

-జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెల్ల రవీందర్ బండి పై మండిపాటు

జగిత్యాల, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వాక్యాలు హాస్యాస్పదంగా ఉన్నాయని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రద్దు చేయండి మేము ఎనిమిది మంది ఎంపీలను కూడా రాజీనామా చేస్తామని అనడం ఆయన అసమర్థతకు నిదర్శనమని జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జెల్ల రవీందర్ బండి పై మండిపడ్డారు. బ్యాలెట్ ద్వారా ఎన్నికలకు వెళ్దామని సవాలు విసరడం కాదు భారతదేశంలో ప్రతి పౌరునికి ఆధార్ కార్డు గుర్తింపు కార్డు కాదా ఆధార్ కార్డు ఉండగా ఓటర్లను ఎందుకు తొలగిస్తారని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు . అయ్యా బండి సంజయ్ మీరు కేంద్ర మంత్రి అయి ఉండి కూడా సర్ ప్రోగ్రాం కు వ్యతిరేకంగా కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను తొలగించాలని కేంద్ర హోం శాఖ మంత్రి ప్రధాన మంత్రి కూడా ఆలోచన చేస్తే దేశ వ్యాప్తంగా ఉద్యమం చేస్తుంటే కేంద్ర మంత్రి బండికి కనిపించడం లేదా అని దేశ వ్యాప్తంగా జరుగుతున్న సర్ ప్రోగ్రాంలో సుమారుగా 13 కోట్ల ఓటర్లను తొలగిస్తుంటే దానికి నిరసనగా నేడు నవంబర్ 1న ఇండియా కూటమి ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసన కార్యక్రమం జరుగుతుంటే కేంద్ర మంత్రి పిల్లి కూతలు కూస్తున్నారని దేశ వ్యాప్తంగా ఓటు చోరీ గద్ది చోర్ జరిగిందని దానికి నిరసన తెలుపుతూ "ఓటు బచావో దేశ్ బచావో" అనే నినాదంతో ఢిల్లీలో దేశ ప్రజలందరూ కదం తొక్కుతుంటే బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయండి బ్యాలెట్ ద్వారా ఎన్నికలకు వెళ్దామని అనడం ఆయన అసమర్థతకు ఇదే నిదర్శనమని విరుచుకుపడ్డారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే కేంద్ర ప్రభుత్వాన్ని రద్దు చేసి ఇప్పుడున్న ఓటర్ లిస్ట్ కు బ్యాలెట్ ద్వారా ఎన్నికలకు వెళ్లాలని రవీందర్ డిమాండ్ చేశారు.

యువకులే దేశ భవిష్యత్తుకు పునాదిరాళ్లు

-యువత పొగాకు వ్యసనానికి దూరంగా ఉండాలి

నంగునూరు, అక్టోబరు 31(తెలంగాణ పత్రిక):





యువకులు దేశ భవిష్యత్తుకు పునాదిరాళ్ళని సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం. శివకుమార్ అన్నారు. యువతను పొగాకు ఉత్పత్తుల వినియోగం, వ్యసనాల బారిన పడకుండా కాపాడటమే లక్ష్యంగా చేపట్టిన 'పొగాకు రహిత యువజన ప్రచారం--4.0' కార్యక్రమంలో భాగంగా నంగునూరులో విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గట్లమల్యాల వైద్యాధికారి డాక్టర్ ఎం. శివకుమార్ ఆధ్వర్యంలో నంగునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల నంగునూరులో విద్యార్థులకు పొగాకు ఉత్పత్తుల వాడకం వల్ల కలిగే తీవ్రమైన దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ, యువత పొగాకు, గుట్కా, సిగరెట్లు వంటి హానికరమైన వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపడమే కాకుండా, శారీరకంగా, మానసికంగా, ఆర్థికంగా కూడా వ్యక్తి జీవితాన్ని దెబ్బతీస్తుందని వివరించారు. చిన్న వయస్సులో స్నేహితుల ప్రభావం, ఆసక్తి లేదా సరదా కోసం పొగాకు ఉత్పత్తులను వినియోగించడం ప్రారంభిస్తే, క్రమంగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని తెలిపారు. పొగాకు వినియోగం వల్ల నోటి సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల సమస్యలు, గుండె సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. ఆరోగ్యవంతమైన యువత ఆరోగ్యవంతమైన సమాజానికి, అభివృద్ధి చెందిన దేశానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండటంతో పాటు, తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల్లో కూడా వాటి వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుళ ప్రయోజన ఆరోగ్య విస్తరణ అధికారి కనకయ్య, సహాయక నర్సు సామ్రాజ్యం, ఆశా కార్యకర్త రజిత, ఉన్నత పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయుడు దుబ్బుడు రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులు కన్యాలాల్, వంశీ కృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివకోటి, అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉంటామని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకుంటామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

జలసిరి పనులు ముమ్మరంగా చేపట్టాలి

-ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి చేయించాలి

-తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, వీబీ జీ రామ్ జీ పనులపై

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:



తెలంగాణ జలసిరి కింద నీటి సంరక్షణ పనులను పెద్ద సంఖ్యలో చేయించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. తెలంగాణ జలసిరి పనులు, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి, వీబీజీ రామ్ జీ పనులపై జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, హౌసింగ్ ఏఈలు, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓలతో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు.

పనులు వేగంగా చేయాలి

భూగర్భ జలాల వృద్ధికి వీబీ జీ రామ్ జీ లో భాగంగా తెలంగాణ జలసిరి కింద జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని రెసిడెన్షియల్, ఇతర విద్యాలయాల్లో ఇంకుడు గుంతల నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ .. పనులు చేయించాలని సూచించారు. జిల్లాలో పంట కోతలు ముగిసిన వెంటనే పామ్ పాండ్ పనులు రైతులు మొదలుపెట్టేలా అవగాహన కల్పించి పనులు చేయించాలని స్పష్టం చేశారు. వీబీజీ రామ్ జీ లో తెలంగాణ జలసిరి కింద చేపట్టిన పనుల వివరాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీయగా.. ఇప్పటి వరకు ఫామ్ ఫాండ్ లు 82 పూర్తి అయ్యాయని, బోర్ వెల్ రీచార్జ్ నిర్మాణాలు 102, మ్యాజిక్ సోక్ పిట్లు 237, రూఫ్ టాప్ హార్వెస్టింగ్ నిర్మాణాలు 18 పూర్తి అయ్యాయని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయా పనులను జిల్లాలోని అన్ని మండలాల్లో యుద్ధప్రాతిపదికన చేపట్టేందుకు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళున్నామని డీఆర్డీఓ పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై ఆరా

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. జిల్లాలో మొదటి దశలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితి, ప్రారంభమైన నిర్మాణాలు, పూర్తయిన ఇండ్ల వివరాలను మండలాల వారీగా అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. జిల్లాలో ఇప్పటివరకు 3,969 ఇండ్ల నిర్మాణం పూర్తి అయిందని వెల్లడించారు. ముగ్గు పోసిన వారికి ఇంటి నిర్మాణ పనులు మొదలు పెట్టించాలని, బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వారిని గోడల వరకు, అక్కడి నుంచి స్లాబ్ లెవెల్ కు, తుది దశ పనులు పూర్తి చేసేలా.. ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని ఆదేశించారు.

రెండో దశలో ఇందిరమ్మ ఇళ్ల ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలను ఆరా తీశారు. ప్రతి ఇంటి నిర్మాణం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

వీబీ జీ రామ్ జీ కింద...

వీబీ జీ రామ్ జీ కింద జిల్లాలో 167 వీఓ భవనాల పనులు మొదలు పెట్టగా, 34 పూర్తి అయ్యాయని, మిగతా పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అలాగే గ్రామ పంచాయతీ భవనాలు 92 చేపట్టగా 35 నిర్మాణాలు పూర్తయ్యాయని వెల్లడించారు. అంగన్వాడి భవనాలు 94 చేపట్టగా.. ఇప్పటివరకు 12 పూర్తయ్యాయని మిగతా భవనాల పనులు పురోగతిలో ఉన్నాయని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, ఇంచార్జి హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఖాజా ముజాఫరుద్దీన్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు.

యూడీఐడీ దరఖాస్తులను పెండింగ్ ఉండవద్దు





-సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్

-హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:

యూడీఐడీ దరఖాస్తుల పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించాలని సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ ఆదేశించారు. యూడీఐడీ దరఖాస్తులు, విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ అంశంపై సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ శనివారం జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, వైద్యులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. యూడీఐడీ దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని సూచించారు. సెర్ప్ నుంచి అన్ని జిల్లా దవాఖానలకు పంపిన వైద్య పరీక్షల యంత్రాలు పూర్తి స్థాయిలో వినియోగించాలని సూచించారు. వైకల్య నిర్ధారణ పరీక్షలు వచ్చే వారికి అన్ని పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. వచ్చిన రోజే పూర్తి స్థాయిలో అన్ని పరీక్షలు చేసి పంపేలా సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసి ముందుకు వెళ్లాలని స్పష్టం చేశారు. అలాగే ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ ఆరా తీసి విద్యార్థులకు అందేలా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాలయాల విద్యార్థులకు రెండు జతల యూనిఫాంల పంపిణీ పూర్తి అయిందని అధికారులు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో యూడీఐడీ దరఖాస్తులను సకాలంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 2025 మార్చి 1 నుంచి ఇప్పటి వరకు మొత్తం 3,590 యూడీఐడీ కార్డులు జారీ చేశామని వెల్లడించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శరత్, జీ జీ హెచ్ సూపరింటెండెంట్ ప్రవీణ్ కుమార్, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ తదితరులు ఉన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

ఢిల్లీ లో నిర్వహించే మహా ధర్నాకు భారీ సంఖ్యలో బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

-గడ్డం వేణుగోపాల్ రెడ్డి మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

మాడుగులపల్లి//నల్గొండ//అక్టోబర్ 31:(తెలంగాణ పత్రిక):-



దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటర్ల జాబితాలో అక్రమాల నిరసనగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇండియా కూటమి పిలుపునిచ్చిన 'చలో ఢిల్లీ' మహా ర్యాలీలో పాల్గొనేందుకు తెలంగాణకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఢిల్లీకి చేరుకున్నారు. నవంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నిర్వహించనున్న ఈ భారీ బహిరంగ సభకు మద్దతుగా తెలంగాణ నుంచి ఎమ్మెల్సీ శంకర్ నాయక్,తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, మాడుగులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మిర్యాలగూడ మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిరుమర్రి కృష్ణయ్య తదితరులు ఢిల్లీకి వెళ్లారు. ఎన్నికల ఓటర్ల జాబితాలో అక్రమాలు, కేంద్ర ప్రభుత్వం మరియు ఎన్నికల సంఘం వ్యవహారశైలికి నిరసనగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఈ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ పరిరక్షణతో పాటు ఓటు హక్కు పవిత్రతను కాపాడటమే లక్ష్యంగా ఈ ఉద్యమానికి ఇండియా కూటమి పిలుపునిచ్చింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాస్వామ్యవాదులు ఈ మహా ర్యాలీకి తరలివస్తుండగా, తెలంగాణ నాయకులు సైతం ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యేందుకు ఢిల్లీ చేరుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

-నంగునూరులో ఘన నివాళులు

-దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆమె చేసిన కృషి చరిత్రాత్మకం

-ధైర్యం, దూరదృష్టి, నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం

-ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్

నంగునూరు, అక్టోబరు 31(తెలంగాణ పత్రిక):



దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని సిద్దిపేట జిల్లా నంగునూరు ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ అన్నారు. దేశ రాజకీయ చరిత్రలో తనదైన ముద్ర వేసిన భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని నంగునూరులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఆమె సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నంగునూరు ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఆమె అసాధారణ ధైర్య సాహసా లతో కీలక నిర్ణయా లు తీసుకుని భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించారని పేర్కొన్నా రు. పేదల సంక్షేమం, దేశాభివృద్ధి, జాతీయ సమగ్రత కోసం ఇందిరా గాంధీ తీసుకున్న నిర్ణయాలు దేశ చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోతాయన్నారు. దేశ ప్రయోజనాల కోసం ఆమె చూపిన దృఢ సంకల్పం, చేసిన త్యాగాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయక మని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను భావితరాలకు చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల శాఖ మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ మాట్లాడుతూ, ఇందిరాగాంధీ చూపిన ధైర్యం, పట్టు దల, దూరదృష్టి, నాయకత్వ లక్షణాలు నేటి యువ తకు ఆదర్శప్రాయమని అన్నారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ దేశ ప్రయోజనాల కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు ఆమె అసమాన నాయకత్వానికి నిదర్శనమని పేర్కొ న్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అంకితభావంతో కృషి చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్ట ర్లు జీవన్ నాయక్, పిడిశెట్టి ప్రభాకర్, పీఏసీఎస్ డైరెక్టర్ కరెడ్ల వెంకట్ రెడ్డి, గడ్డం కరుణాకర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, లింగంపల్లి అజయ్, భాను, బోజు బాబు, శంకరయ్యతో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, యువకులు, గ్రా మస్తులు పాల్గొని ఇందిరాగాంధీకి నివాళులర్పించారు.

వాతావరణ మార్పుల దృశ్య ఎల్ నినో ప్రభావం

-తాగునీరు వృధా చేస్తున్న యజమానులపై జరిమానాలు

-ఎజెండాలోని 21 అంశాలకు ఆమోదం

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 31 :





వాతావరణ మార్పుల దృష్ట్యా ఎల్ నినో ప్రభావం కారణంగా ఎండల తీవ్రత పెరిగి, నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున, తాగునీటిని పొదుపుగా వినియోగించు కోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి కోరారు. శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళాచక్రపాణి అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మొత్తం 21 అంశాలతో సమావేశం నిర్వహించగా మొత్తం అంశాలు ఆమోదించారు. తాగునీరు వృధా కాకుండా కనెక్షన్లకు ఆన్ ఆఫ్ వాల్వులు ఏర్పాటు చేయకుండా, నీటిని వృధా చేసే ఇంటి యజమానులకు మున్సిపల్ నిబంధనల ప్రకారం అపరాధ రుసుము రూ. 2000 వరకు జరిమాన వేయుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. తాగునీరు వినియోగించు కొనుటకు సిరిసిల్ల పట్టణంలోని మున్సిపల్ నల్ల కనెక్షన్లు కలిగిన ప్రతి ఇంటి యజమాని తమ నల్ల కనెక్షన్లకు తప్పనిసరిగా ఆన్ ఆఫ్ వాల్వులు ఏర్పాటు చేసుకోవాలని, తద్వారా అవసరమైనప్పుడు మాత్రమే నీటిని వినియోగించుకోవడంతో పాటు, నీటి వృథాను అరికట్టాలని, మున్సిపల్ నల్ల కనెక్షన్లకు ఆన్ ఆఫ్ వాల్వులు ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని గృహాలకు, వాణిజ్య సముదాయాలు, అలాగే ప్రజానివాసాలలో ఘన వ్యర్థాల నిర్వహణ కొరకు, వ్యర్థాలను తడి వ్యర్థాలు, పొడి వ్యర్థాలు, సానిటరీ వ్యర్థాలు, హానికర వ్యర్థాలుగా వేరు చేయుటకు నాలుగు రకాల డస్ట్ బిన్స్ పంపిణి కొరకు డస్ట్ బిన్స్ కొనుగోలు నిమిత్తం రూ. 12.50 లక్షలకు పరిపాలనపరమైన మంజూరి ఇస్తూ తీర్మానించారు. సిరిసిల్ల పట్టణంలో సానిటేషన్ నిర్వహణ కొరకు ట్రాక్టర్లు, వాటర్ సప్లై కొరకు టాంకర్లు కొనుగోలు కొరకు రూ. 55.00 లక్షలు కేటాయిస్తూ పరిపాలనపరమైన మంజూరి చేశారు. సిరిసిల్ల పట్టణంలో వార్డు నెం. 9 సర్దాపూర్ లో స్మశాన వాటిక అభివృద్ధి పరుచుటకు రూ. 12.00 లక్షలు కేటాయిస్తూ పరిపాలనపరమైన మంజూరి ఇస్తూ తీర్మానించారు. పట్టణంలో వివిధ వార్డులలో డ్రైనేజిల నిర్మాణం, సి.సి. రోడ్డు నిర్మాణ పనులు, అలాగే ఇతర అభివృద్ధి పనులు చేపట్టుటకు మొత్తం 14 పనులకు గాను రూ. 29.00 లక్షలు కేటాయిస్తూ పరిపాలనపరమైన మంజూరి ఇచ్చారు. ఈ సమావేశంలో వైస్ చైర్మెన్ దార్ల సందీప్, మున్సిపల్ కమిషనర్ ఎండి ఖదీర్ పాషా, వార్డు సభ్యులు, కో-అప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సిరిసిల్ల పద్మశాలి సంఘం ఐక్యతా నినాదం 2,500 మైలురాయి దాటిన సభ్యత్వ నమోదు

-నూతన కార్యాలయ శుభారంభం ఇచ్చే నవోత్సాహం

-వార్డు స్థాయి కమిటీలతో పద్మశాలి సంక్షేమ ప్రస్థానం

-కులబంధువులందరినీ కలుపుకొని బహుత్తర లక్ష్యాల దిశగా పద్మశాలి సంఘం అడుగులు

-విశేష స్పందనతో రూపుదిద్దుకుంటున్న వార్డు కమిటీలు నాయకులు నాగుల శ్రీనివాస్ పిలుపు

రాజన్న సిరిసిల్ల,తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:



సిరిసిల్ల పట్టణ పద్మశాలి సమాజం ఐక్యత, సంక్షేమం, సమగ్ర వికాసమే ధ్యేయంగా పట్టణ పద్మశాలి సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలు నిరంతరం ప్రశంసలందుకుంటున్నాయి. నూతన కార్యాలయం ప్రారంభమై విజయవంతంగా 18 రోజులు పూర్తి చేసుకున్న ఈ శుభ తరుణంలో, పట్టణంలోని ప్రతి పద్మశాలి ఇంటికి సంఘం సేవలను చేర్చాలనే ఆశయంతో నాయకులు ముందుకు సాగుతున్నారు. పద్మశాలి కులబాంధవుల నుంచి లభిస్తున్న అపూర్వమైన ఆదరణ, నమ్మకానికి ప్రతీకగా ఇప్పటివరకు ఏకంగా 2,500 సభ్యత్వ నమోదు ప్రక్రియ పూర్తయి సరికొత్త మైలురాయిని తాకింది. సిరిసిల్ల పట్టణంలోని ప్రతీ కులబంధువుకు సంఘం అండుబాటులో ఉండాలనే సంకల్పంతో వార్డు స్థాయి కమిటీల ఏర్పాటు ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. ఇప్పటికే 3 వార్డులకు సంబంధించిన కమిటీలను విజయవంతంగా పూర్తి చేయగా, మిగిలిన వార్డులలో కూడా అతి త్వరలోనే కమిటీల ప్రక్రియను పూర్తి చేసేందుకు కార్యచరణ సిద్ధం చేశారు. పద్మశాలి సమాజ శ్రేయస్సు కోసం, సంఘం బలోపేతం కోసం స్వచ్ఛందంగా పనిచేయడానికి ముందుకు వచ్చే ప్రతీ ఒక్క కులబాంధవుడిని గౌరవంగా వార్డు కమిటీల్లో భాగస్వాములను చేస్తామని నాయకులు స్పష్టం చేశారు. ప్రణాళికాబద్ధంగా వార్డు కమిటీలను సమాయత్తం చేస్తూ నిర్దేశించుకున్న బృహత్తర సభ్యత్వ లక్ష్యాన్ని నిర్ణీత సమయం కంటే ముందే చేరుకోవడానికి శ్రమిస్తున్నట్లు వెల్లడించారు. సిరిసిల్ల పట్టణ పద్మశాలీల సంక్షేమం, సామరస్యం, భవిష్యత్తు తరాల సమగ్ర అభివృద్ధికి ఈ వార్డు కమిటీలు వెన్నుముకలా నిలుస్తాయని నిర్వాహకులు తెలిపారు. పట్టణంలోని పద్మశాలి సోదర సోదరీమణులందరూ ఈ మహత్తర కార్యంలో భాగస్వాములై, విధిగా సభ్యత్వాలు స్వీకరించి, సంఘాన్ని మరింత శక్తివంతమైన వ్యవస్థగా తీర్చిదిద్దాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మాదాస్ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుంటుక పురుషోత్తం, సహాయ కార్యదర్శి జిందం రవీందర్, కోశాధికారి దాసరి వెంకటేష్, కార్యవర్గ సభ్యులు గాజుల సదానందం, కుందన సాయి శరత్, 35వ వార్డు కార్యదర్శి గజ్జెల్లి శ్రీధర్, సభ్యులు గజ్జల్లి వేణుతో పాటు పలువురు కుల ప్రముఖులు, కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు..

తుంకిమెట్లలో ఎంపీ డీకే అరుణను కలిసిన పార్టీ కార్యకర్తలు

-మండల సీనియర్ నాయకులు రాజారాం రెడ్డి.



బొంరాస్‌పేట్(అక్టోబర్ 31) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

రాజకీయాల్లో సామాన్య కార్యకర్తల పాత్ర ఎంతో కీలకమని, పార్టీ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేసే కార్యకర్తలే ప్రధాన బలమని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బొంరాస్‌పేట్ మండలంలోని తుంకిమెట్ల గ్రామంలో శనివారం మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణను పార్టీకి చెందిన సామాన్య కార్యకర్తలు కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ తన బిజీ షెడ్యూల్‌లోనూ సామాన్య కార్యకర్తలను కలిసేందుకు ప్రత్యేకంగా సమయం కేటాయించడం పట్ల నాయకులు, కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. కార్యకర్తలు తనను కలిసేందుకు వచ్చినప్పుడు వారి కోసం సమయం కేటాయించి, ఆగి మాట్లాడటం పట్ల ఆమెకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేసే సామాన్య కార్యకర్తలకు సముచిత ప్రాధాన్యత ఇవ్వడం నాయకత్వంలోని గొప్ప లక్షణమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలతో నాయకులు ఆత్మీయంగా మెలగడం, వారి అభిప్రాయాలకు సమయం ఇవ్వడం వారిలో మరింత ఉత్సాహాన్ని నింపుతుందని ఈ సందర్భంగా నాయకులు అభిప్రాయపడ్డారు. సామాన్య కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించి, వారిని కలిసేందుకు సమయం కేటాయించిన ఎంపీ డీకే అరుణకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పు జగదీశ్వర్, సేవ్యా నాయక్, మాజీ మండల అధ్యక్షుడు సి. నర్సింలు, శివ, మహేందర్ గౌడ్, గణేష్, అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు వార్తలు నమ్మవద్దు

కరీంనగర్ అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక



కరీంనగర్లో స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 17 క్రికెట్ టోర్నమెంట్లో అవకతవకలు జరిగినట్టు వచ్చిన వార్తలు నిజం లేదని జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ బన్సీలాల్ ఒక ప్రకటనలో తెలిపారు కరీంనగర్ జిల్లా కేంద్రంలో కరీంనగర్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు మాత్రమే సెలక్షన్ జరిగాయని రాష్ట్రస్థాయి పోటీలు సెలక్షన్ జరగవనితెలిపారు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా అందరి సహాయ సహకారాలతో అండర్ 17 క్రికెట్ సెలక్షన్ నిర్వహించారు అని కొందరు రాష్ట్రస్థాయి సెలక్షన్ కరీంనగర్లో జరిగినట్టు తప్పుడుగా పత్రికలకు సమాచారం అందించారని ద్వారా వార్తలు తప్పుడు వార్తలు వస్తున్నాయి అని తెలిపారు కరీంనగర్ జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి సెలక్షన్ మాత్రమే జరుగుతుంది స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ బన్సీలాల్ తెలిపారు.

కొత్త పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలి శ్రీనివాస్ నాయక్

కల్వకుర్తి అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక



మాడుగుల మండలం కుంభ్యాతండాకు చెందిన అర్హులైన పేద ప్రజల కుకొత్త పెన్షన్ దరఖాస్తులను అధికారులు త్వరగా పరిశీలి ంచి కొత్త పెన్షన్లు మంజూరు చెయ్యాలని కుంభ్యా తండా గ్రామపం చాయతీ 1 వార్డ్ సభ్యులు నేనావత్ శ్రీనివాస్ నాయక్ విజ్ఞప్తి చేశారు గ్రామంలో పెన్షన్ కోసం అనేకమ ంది వృద్దులు వికలాంగులు వితంతువులు ఎదురు చూస్తున్నారని తెలిపారు సంబంధి త అధికారులు స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన వేగవంతం చేసి అర్హులకు న్యాయం చేయాలని నేనావత్ శ్రీనివాస్ నాయక్ కోరారు.

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో ముందుకు సాగాలి

-అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

-ఐడీఓసీలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ -31:



సర్దార్ వల్లభాయ్ పటేల్ ఐక్యతా స్ఫూర్తితో ముందుకు సాగాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు. భారత తొలి ఉప ప్రధాని, మాజీ హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా శనివారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జాతీయ ఐక్యతా దినోత్సవం రాష్ట్రీయ ఏక్తా దివస్ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఉద్యోగులు, సిబ్బంది ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర ఉద్యమంలో కీలక భూమిక పోషించడమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతరం అనేక సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి పటేల్ అని కొనియాడారు. కార్యక్రమంలో ఏవో రాంరెడ్డి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ వారసులెక్కడ.. ఓదెల మండలంలో కనిపించని వర్ధంతి వేడుకలు!



తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 31

ఓదెల: భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీ 42వ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. అయితే పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలో మాత్రం ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు ఎక్కడా కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీకి పునాదులు వేసిన మహానేతల్లో ఇందిరాగాంధీ ఒకరు. దేశ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన ఆమె సేవలను స్మరించుకోవాల్సిన రోజున ఓదెల మండలంలో కనీసం నివాళుల కార్యక్రమాలు కూడా నిర్వహించకపోవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇందిరాగాంధీ పేరు చెప్పుకునే నాయకులు, ఆమె ఆశయాల వారసులమని చెప్పుకునే నేతలు వర్ధంతి రోజున ఎక్కడ ఉన్నారనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. పార్టీ కార్యక్రమాలు, రాజకీయ సమావేశాల్లో చురుగ్గా కనిపించే నాయకులు ఇలాంటి ముఖ్యమైన సందర్భాల్లో ఎందుకు ముందుకు రావడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పార్టీకి నాయకత్వం వహించే వారు మహానేతల జయంతులు, వర్ధంతులను నిర్వహించడం ద్వారా వారి త్యాగాలను, సేవలను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇందిరాగాంధీ ఆశయాలు మాటల్లోనేనా? ఆచరణలో కనిపించేదెప్పుడు? అనే ప్రశ్న ప్రస్తుతం ఓదెల మండలంలో చర్చకు దారితీస్తోంది.

మార్కోడులో ఘనంగా దుర్గమ్మ బోనాలు



ఆళ్లపల్లి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

మండలంలోని మార్కోడు గ్రామంలో దుర్గమ్మ ఆలయంలో బోనాల పండుగ వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా జరిగాయి. దుర్గమ్మ విగ్రహ ప్రతిష్టాపన పూర్తయిన సందర్భంగా గ్రామస్తులు ఆలయాన్ని రంగురంగుల తోరణాలు, పూలతో అందంగా అలంకరించారు. ఉదయం నుంచే అమ్మవారికి అభిషేకాలు, కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం మహిళా భక్తులు సంప్రదాయ బద్దుగా తలపై బోనాలు ఎత్తుకొని, డప్పు వాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకుని అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు ప్రశాంతంగా జరిగేందుకు గ్రామ పెద్దలు, యువకులు సహకరించారు.

ఓట్ చోరీకి వ్యతిరేకంగా ఛలో ఢిల్లీ



జూబ్లీహిల్స్ తెలంగాణ పత్రిక

నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్: ఓట్ చోరీకి వ్యతిరేకంగా నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాలొనేందుకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఢిల్లీకి బయలుదేరారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ఓటు హక్కుల సంరక్షణ లక్ష్యంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొని తమ నిరసనను తెలియజేయనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

-పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్

పెద్దవంగర, అక్టోబర్ 31: తెలంగాణ పత్రిక

భారతదేశ ఐక్యత, సమగ్రతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషి, భారత తొలి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను శనివారం పెద్దవంగర గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ చిత్రపటానికి గ్రామ సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.దేశ సమైక్యత, సమగ్రత కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, దేశ ఐక్యతా స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అనపురం వినోద్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కార్యకలాపాల నియంత్రణ, ప్రజా శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా ఆపరేషన్ చబుత్రా

-బెల్ట్ షాపులపై 03 కేసులు నమోదు, 03 డీజే సౌండ్ సిస్టమ్స్ సీజ్.

-మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు.





రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 31:

సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ చబుత్రా నిర్వహించిన సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ చబుత్రా నిర్వహించారు.ఈఆపరేషన్‌లో భాగంగా పోలీసులు డాగ్ స్క్వాడ్ సహాయంతో అనుమానిత ప్రాంతాల్లోని ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటుగా అనుమానిత వ్యక్తులకు గంజాయి గుర్తింపు కిట్ల ద్వారా పరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ముగ్గురిపై మూడు కేసులు నమోదు చేసి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందిపై , అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై ఐదు కేసులు నమోదు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న మూడు డీజే సౌండ్ సిస్టమ్‌లను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మద్యం మత్తులో నిర్లక్ష్యంగా, ప్రమాదకరంగా వాహనాలు నడుపుతున్న రెండు బోర్‌వెల్ లారీలు, ఒక కారుపై కూడా కేసులు నమోదు చేశారు. ప్రజాభద్రత, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని, అక్రమ కార్యకలాపాల నియంత్రణకు పోలీసుల తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఈసందర్భ ంగా డిఎస్పీ తెలిపారు.ఈఅపరేషన్ లో సిఐ లు శ్రీనివాస్ , నాగేశ్వరరావు, ఎస్.ఐ లు , సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

-ప్రభుత్వం నిర్లక్ష్యం చేతగానితనం వల్ల విద్యార్థులు జీవితాలు అస్తవ్యస్తం.

-పెరిగిపోతున్న రియంబర్స్మెంట్ బకాయిలు సందిగ్ధం లో విద్యార్థుల జీవితాలు.

-తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 31:(తెలంగాణ పత్రిక):-

తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్య తరగతి విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు పోగుల సైదులు గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 12 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర ప్రస్థానంలో తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆరఎస్ ప్రభుత్వం ఏమీ చేయలేదు. తరువాత తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది మేమే అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వ ధోరణిలోనే కొనసాగుతున్నది. రాష్ట్రంలో ప్రభుత్వాలు మారి ముఖ్యమంత్రులు మారుతున్నారు. కానీ పేద, మధ్యతరగతి విద్యార్థుల గురించి ఎవరూ మాట్లాడటం లేదు. అధికార ప్రతిపక్ష నాయకులు ఒకరినొకరు తిట్టుకుంటున్నారు. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల గురించి మాట్లాడటం లేదు. విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎవరు చెల్లించాలి? ప్రభుత్వంలో ఉన్నవారే చెల్లించాలి కదా పేద విద్యార్థులు ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ భరోసాతో కష్టపడి చదివి సీటు సంపాదించుకుంటే చదువు పూర్తి చేసుకున్న తరువాత కాలేజీ వారు ఫీజు బకాయిలు ఉండటంతో కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదు అని అన్నారు. ఆ సర్టిఫికెట్లు రాకపోవడంతో ఉద్యోగాలకు వెళ్లలేక విద్యార్థులు ముఖ్యంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు బాగా ఇబ్బందులు పడుతున్నారు. సెప్టెంబర్ 2026 నాటికి ఉన్న అక్షరాల రూ.8,592 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఎవరు చెల్లించాలి తొమ్మిదిన్నర సంవత్సరాల బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో మొత్తం వ్యవస్థనే నాశనం చేశారు. 2016నుంచే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు మొదలయ్యాయి. 2018లో కాలేజీ యాజమాన్యాలు బయటకు వచ్చి రూ. 2వేల కోట్లు బకాయిలు ఉన్నాయని మాట్లాడారు. తరువాత కూడా కాలేజీ యాజమాన్యాలు బకాయిల గురించి మాట్లాడుతూనే ఉన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాలపై విద్యార్థులు, ఎవరైనా మాట్లాడితే వారిపైన లాఠీఛార్జీ చేస్తున్నారు. విద్యార్థులకు ఇచ్చే సర్టిఫికెట్లను ఎందుకు ఆపుతున్నారని ప్రభుత్వం కఠినమైన ఆదేశాలను కాలేజీ యాజమాన్యాలకు ఎందుకు ఇవ్వలేకపోతున్నది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలపై ప్రభుత్వ విధానమేమిటో శ్వేతపత్రాన్ని విడుదల చేయాలి. తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడంలో యువత పాత్ర ముఖ్యంగా విద్యార్థుల పాత్ర ఎంతో ప్రాధాన్యత ఉంది. గత బీఆరఎస్ ప్రభుత్వం కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అని చెప్పి దానిని ఎక్కడా అమలు చేయలేదు. మిగులు రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించలేని పరిస్థితికి తీసుకొచ్చింది గత బీఆరఎస్, కేసీఆర్ ప్రభుత్వమే. ప్రస్తుత ప్రభుత్వం దీనిని కొనసాగిస్తున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే చెల్లించి విద్యార్థులు జీవితాలు ఇబ్బందికరంగా లేకుండా చూడాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కర్నాటి శివరామకృష్ణ, మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు వడ్డెబోయిన సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ విశ్వవిద్యాలయ దక్షిణ ప్రాంగణంలో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

-సర్దార్ వల్లభభాయ్ పటేల్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

-ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్



కామారెడ్డి, అక్టోబర్ 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ విశ్వవిద్యాలయం దక్షిణ ప్రాంగణంలో జాతీయ ఐక్యతా దినోత్సవం (ఏక్తా దివస్) వేడుకలను జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారతదేశ ఉక్కు మనిషి, జాతీయ సమైక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా దక్షిణ ప్రాంగణ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. రాజేశ్వరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్. సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ, జాతీయ సమైక్యత మన బలం -- దేశ సమగ్రత మన బాధ్యతఅని పేర్కొంటూ, విద్యార్థులు దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె. రాజేశ్వరి మాట్లాడుతూ, భిన్న భాషలు, మతాలు, సంస్కృతులు, సంప్రదాయాలు కలిగిన భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వం మన దేశానికి ప్రత్యేక గుర్తింపు అని పేర్కొన్నారు. డాక్టర్ ఎస్. నారాయణ గుప్త మాట్లాడుతూ, నేటి యువత సర్దార్ వల్లభభాయ్ పటేల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలకు ప్రాథమిక హక్కుల కోసం కృషిని, రైతుల కోసం ఉద్యమాలను దేశ ఐక్యత కోసం పటేల్ చేసిన కృషి, హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్‌లో విలీనం చేయడంలో ఆయన పోషించిన కీలక పాత్ర, అఖిల భారత సివిల్ సర్వీసుల బలోపేతానికి చేసిన కృషిని వివరించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ, సర్దార్ పటేల్ సేవలు భారతదేశ చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ డాక్టర్ జి. సునీత, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ హరిత, డాక్టర్ టి. ప్రతిజ్ఞ, డాక్టర్ లలిత, డాక్టర్ కవిత, ఏపీఆర్ఓ డాక్టర్ పి. సరిత, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ నిరంజన్ శర్మ, శ్రీకాంత్, డాక్టర్ పోతన్న, కిషన్ తదితర అధ్యాపకులు, వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

భారత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా నిర్మల్ పట్టణంలోని కూచాడి శ్రీహరి రావు క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీ కూచాడి శ్రీహరి రావు మాట్లాడుతూ... భారతదేశ చరిత్రలో ఇందిరా గాంధీ గారికి ఒక ప్రత్యేకమైన స్థానం ఉందని, దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ దేశ పరిపాలనలో తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. దేశ సమగ్రత, సమైక్యత, సార్వభౌమత్వ పరిరక్షణ కోసం ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యంగా బ్యాంకుల జాతీయీకరణ, రాజభరణాల రద్దు వంటి కీలక నిర్ణయాలతో దేశ ఆర్థిక, సామాజిక రంగాల్లో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆమె ప్రవేశపెట్టిన కార్యక్రమాలు భారత రాజకీయ చరిత్రలో ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు. దేశం ఎదుర్కొన్న అనేక క్లిష్ట పరిస్థితుల్లో ధైర్యంగా నిర్ణయాలు తీసుకున్న నాయకురాలిగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు, ఆమె చేసిన త్యాగాలు, దేశం పట్ల చూపిన నిబద్ధత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధి, ప్రజాసేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రీహరి రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ఇందిరా గాంధీ అభిమానులు తదితరులు పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.

కులమతాలు వేరైనా.. మనుషులంతా ఒక్కటేనని చాటిన మహనీయుడు వల్లభాయ్ పటేల్

-జాతీయ ఐక్యతకు ప్రతిరూపం ఉక్కుమనిషి సర్దార్ పటేల్: సర్పంచ్ దంతాలపల్లి పరశురాములు

-వడ్డేకొత్తపల్లిలో ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

పెద్దవంగర, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):

కులమతాలు, ప్రాంతీయ విభేదాలకు అతీతంగా భారతీయులంతా ఒక్కటేనని చాటిచెప్పిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని వడ్డేకొత్తపల్లి గ్రామ సర్పంచ్ దంతాలపల్లి పరశురాములు అన్నారు. శనివారం పెద్దవంగర మండలంలోని వడ్డేకొత్తపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో భారత తొలి ఉప ప్రధాని, ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.



అనంతరం సర్పంచ్ పరశురాములు మాట్లాడుతూ.. భారతదేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రతీకగా నిలిచారని కొనియాడారు. దేశంలోని సంస్థానాలను ఏకీకృతం చేసి, భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ గొప్పతనమని ప్రపంచానికి చాటిచెప్పిన మహానేత అని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు కులమత, ప్రాంతీయ భేదాలను పక్కనపెట్టి ముందుగా భారతీయుడిగా గర్వపడాలని ఆయన సందేశాన్ని గుర్తుచేశారు. దేశ సమైక్యత కోసం పటేల్ చేసిన సేవలకు గుర్తుగా ఆయన జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని జాతీయ సమైక్యతకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వనిత, వార్డు సభ్యులు దంతాలపల్లి సతీష్, సోమారపు పరుశురాములు, గద్దల యాగలక్ష్మి, యాకన్న, యువ జన నాయకులు శ్రీరామ్ నవీన్, కేశబోయిన సోంబాబు, తంగళ్లపల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

మహా పాదయాత్రకు పకడ్బందీ బందోబస్తు.. పోలీసు అధికారులతో ఎమ్మెల్యే ఏలేటి సమీక్ష

-నవంబర్ 3న నిర్మల్‌లో బీజేపీ మహా పాదయాత్ర..

50 వేల మందికి పైగా హాజరయ్యే అవకాశం

అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):

ఓటరు సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై కాంగ్రెస్, ఇండియా కూటమి చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు నిర్మల్ జిల్లా కేంద్రంలో నవంబర్ 3న బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా పాదయాత్రకు భారీగా ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ బెంగాల్ గెలుపు లో కీలక పాత్ర పోషించిన. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ హాజరుకానున్న నేపథ్యంలో బందోబస్తు, హెలిప్యాడ్, రూట్ మ్యాప్ తదితర అం శాలపై బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శనివారం పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని మూడు



నియోజకవర్గాల నుంచి 50 వేల మందికి పైగా పాదయాత్రలో పాల్గొనే అవకాశం ఉన్నందున జనసమీకరణకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్య అతిథి రాక సందర్భంగా హెలిప్యాడ్ నుంచి కార్యక్రమ వేదిక వరకు రూట్ మ్యాప్, వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రతకు సంబంధించిన అంశాలపై చర్చించారు. పాద యాత్రకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముం దస్తు ప్రణాళికతో బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే సూచించారు. భారీ జనసందోహం నేపథ్య ంలో పోలీసు శాఖ సమన్వయంతో అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుల అయ్యన్నగారి భూమయ్య, తక్కల రమణా రెడ్డి, జమాల్, మార గంగారెడ్డి, సాదం అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, కరీపే విలా స్, కౌన్సిలర్లు గంజి రాజు, శ్రీరామోజీ నరేష్, జింక సురేందర్, సూరజ్ నాయక్, బీజేపీ నాయకులు కందుల హరీష్, భరత్, వెంకటేష్, ప్రమోద్, ఉదయ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పుష్కరాల పనులకు నవంబర్ 15లోగా ప్రణాళికలు సిద్ధం చేయాలి

-తాత్కాలిక పనుల టెండర్ల ప్రక్రియను వేగవంతం చేయాలి..

-గోదావరి పుష్కరాలు--2027 ఏర్పాట్లపై జిల్లాల కలెక్టర్లతో దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ సమీక్ష..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31

గోదావరి పుష్కరాలు--2027ను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి భూపాలపల్లి, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, మంచిర్యాల, పెద్దపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పుష్కరాల ఏర్పాట్ల పురోగతిని సమీక్షించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, దేవాదాయ, విద్యుత్తు, ఇరిగేషన్, పంచాయతి రాజ్, మిషన్ భగీరథ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుష్కరాలకు సంబంధించి తాత్కాలిక పనులపై ప్రత్యేక దృష్టి సారించి టెండర్ల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. బాసర, కోటిలింగాల, మంథని, కాళేశ్వరం, భద్రాచలం తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఘాట్ల నిర్మాణం, మరమ్మతులు, భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. తాత్కాలిక పనులకు సంబంధించి తొలి విడత ప్రణాళికలు, అంచనాలను నవంబర్



15వ తేదీలోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన పనులను గుర్తించాలని, చేపట్టే ప్రతి పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. గోదావరి పుష్కరాల సందర్భంగా భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కార్యదర్శి సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు ప్రణాళికలతో పుష్కరాల నిర్వహణను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో దేవాదాయశాఖ కమీషనర్ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

కోటగిరిలో మండల సర్వసభ్య సమావేశం



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 31.



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 31.

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో విష్ణు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సర్వసభ సమావే శంలో వివిధ గ్రామాల అభివృద్ధి,ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలపై చర్చించారు. రాబోయే రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడితే రైతులు ఎదుర్కొనే ఇబ్బందులు, తాగునీటి లభ్యత, గ్రామాల్లో నీటి వనరుల పరిరక్షణ వంటి అంశాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా,పారిశుద్ధ్య నిర్వ హణ,రహదారుల అభివృద్ధి, విద్య,వైద్యం,వ్యవసాయం, విద్యుత్ సరఫరా,ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,మత్స్య, ఆబ్కారి,అటవీ,హాస్టల్ వెల్ఫేర్,స్త్రీ శిశు సంక్షేక శాఖ,నీటిపారుదల,రోడ్లు భవనాలు, తదితర శాఖల పనితీరుపై పలు అంశాలపై సర్వసభ్య సమావేశం లో సమీక్షించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకురాగా,ఆయా శాఖల అధికా రులు తమ శాఖల పరిధిలో చేపడుతున్న కార్యక్రమాలు, పనుల పురోగతిని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల సర్వ ంచ్ల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్ అధికారులు... తహసిల్దార్ గంగాధ ర్, మండల విద్యాభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు, మండల వ్యవసాయ అధికారి టి.రాజు, ఇరిగేషన్ ఏఈ రవికుమార్,ఏపీఎం భాస్కర్,విద్యుత్ ఏఈ బుచ్చిబాబు ,ఎస్సీ హాస్టల్ వార్డెన్ నరహరి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ధనరాజ్, హౌసింగ్ ఏఈ ఆదర్శ గౌడ్,పీఆర్ ఏఈ నవదీష్ గౌడ్,ఇంచార్జ్ ఎంపీఓ అరవింద్ కుమార్,ఏపీఓ, సర్పంచులు పుప్పాల చిన్న గంగారం, రామకృష్ణ శ్రీధర్ తిరువంతరావు పటేల్ గౌస్ దేగం హనుమంతు, సీతా కుమారి, శ్వేత, సూర్యకాంత్ గైని వీరమణి అర్జున్ శారద రాజప్ప పటేల్ విస్లావత్ శాంకీబాయి శంకర్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఏడుపాల రవి మృతి తీరని లోటు

-రవి కుటుంబానికి అండగా ఉంటాం

-రవి అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



పాపన్నపేట, అక్టోబర్ 31: (తెలంగాణ పత్రిక)



కొత్తపల్లి గ్రామానికి చెందిన భారాస కార్యకర్త ఏడుపాల రవి బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి,పట్లోళ్ల శశిధర్ రెడ్డి లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం కొత్త పల్లి గ్రామంలో రవి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రవి భార్య,పిల్లలను ఓదార్చి మనోధై ర్యం కల్పించారు. రవి మృతి పార్టీకి,కుటుంబానికి తీరని లోటన్నారు. ఆయన అంత్యక్రియల్లో పాల్గొని,కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు. గ్రామ సర్పంచ్ పద్మ జగన్నాథం,ఉపసర్పంచ్ రాము, గ్రామ పార్టీ అధ్యక్షుడు రామకృష్ణయ్య, మాజీ సర్పంచులు గురుమూర్తి గౌడ్,లింగారెడ్డి, బద్రీ మల్లేశం,నాయకులు దుర్గాదాస్, సోమశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్ సమీక్ష



కామారెడ్డి ,అక్టోబర్ 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోళ్ల సన్నద్ధతపై శనివారం సమీక్ష నిర్వహించి అధికారులకు పలు ఆ దేశాలు జారీ చేశారు.ప్రతి ధాన్య ం కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలి న్లు అందుబాటులో ఉంచాలని, కొనుగోలు కేంద్రాలకు గోదాములు మరియు రైస్ మిల్లుల ట్యాగింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ధాన్యాన్ని కనీస మద్దతు ధర కంటే తక్కువకు విక్రయించే పరిస్థితి రాకుండా చూడాలని, కొనుగోళ్లను పారదర్శకంగా నిర్వహిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

-రూ. 40 వేల నగదు, బంగారం, వెండి పట్టీలు అగ్నికి ఆహుతి..

-ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబం వేడుకోలు..



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలం చింతలపల్లి గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా బుస్సా తిరుపతికి చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమై తీవ్ర ఆస్తి నష్టం సంభవించింది. అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఇంట్లోని సామగ్రి మొత్తం అగ్నికి ఆహుతైంది. ఈ ప్రమాదంలో ఇంట్లో భద్రపరిచిన రూ. 40 వేల నగదు పూర్తిగా కాలిపోయింది. అలాగే అగ్ని వేడికి సుమారు అర్ధ తులం బంగారం కరిగి బూడిదలో కలిసిపోయింది. అదేవిధంగా సుమారు 10 తులాల వెండి పట్టీలు కూడా మంటల్లో కాలిపోయినట్లు బాధితులు తెలిపారు. మంటలు వేగంగా వ్యాపించడంతో ఇల్లు పూర్తిగా కాలిపోయి, బాధిత కుటుంబం కట్టుబట్టలతో మాత్రమే మిగిలిన దయనీయ పరిస్థితి నెలకొంది. ఒక్కసారిగా జరిగిన ఈ ప్రమాదంతో కుటుంబం తీవ్ర ఆవేదనకు గురైంది. ప్రమాదం విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆర్ఐ శివరామకృష్ణ, లైన్‌మెన్ అనిల్ తదితరులు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఇల్లు పూర్తిగా కాలిపోవడంతో నిరుపేద కుటుంబం నికి చెందిన తమ కుటుంబం తీవ్రంగా నష్టపోయిందని, ప్రభుత్వం స్పందించి తక్షణమే ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితుడు బుస్సా తిరుపతి మరియు కుటుంబం ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు..

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి



కామారెడ్డి, అక్టోబర్ 31 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మాజీ ఉప ప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భంగా బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని జన్మభూమి రోడ్డులో గల ఆ మహనీయుని విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత కోసం తన జీవితాన్ని అంకితం చేసిన భారత ఉక్కు మనిషి, సర్దార్ వల్లభభాయ్ పటేల్ నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని, భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత సంస్థానాలను ఏకం చేసి, ఐక్య భారత నిర్మాణానికి పునాది వేసిన ఆయన త్యాగం, ధైర్యం, దేశభక్తి ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం అని, దేశ ఐక్యతే మన బలం --- జాతీయ సమగ్రతే మన లక్ష్యం అని నినదించిన ఆ మహనీయుడు సైనిక చర్య ద్వారా నియంత నిజాం తల వంచి తెలంగాణ ప్రాంతానికి విమోచనం కల్పించి భారతదేశంలో కలిపారని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ మహనీయుని జయంతి నీ జాతీయ సమైక్యత దినోత్సవంగా జరుపుకోవాలని గౌరవ నరేంద్ర మోదీ పిలుపునిచ్చారని అన్నారు.

పింఛన్‌దారుల కుటుంబాలకు రేవంత్ సర్కార్ భరోసా!

-పింఛన్‌దారుడు మరణిస్తే భార్యకు పింఛన్ సదుపాయం

-57 ఏళ్లలోపు ఉంటే వితంతు పింఛన్.. ఆపై వృద్ధాప్య పింఛన్



సూర్యాపేట, అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక):

తెలంగాణలో చేయూత పింఛన్‌దారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పింఛన్ పొందుతున్న పురుష లబ్ధిదారుడు మరణిస్తే, ఆయన భార్యకు కూడా పింఛన్ సదుపాయం కల్పించే విధానాన్ని ఆరు ప్రధాన పింఛన్ కేటగిరీలకు విస్తరించింది. దీంతో భర్తను కోల్పోయిన అర్హులైన మహిళలకు నెలవారీ ఆర్థిక సహాయం అందే అవకాశం కలగనుంది.

ఆరు కేటగిరీలకు వర్తింపు

వృద్ధాప్య, దివ్యాంగుల, గీత కార్మికులు, చేనేత కార్మికులు, డయాలసిస్ బాధితులు, హెచ్‌ఐవీ, ఫైలేరియా బాధితుల పింఛన్ కేటగిరీలకు చెందిన పురుష లబ్ధిదారులు మరణిస్తే వారి భార్యలకు నిబంధనల ప్రకారం పింఛన్ మంజూరు చేయనున్నారు.

వయస్సును బట్టి పింఛన్ కేటాయింపు

భర్త మరణించిన సమయంలో భార్య వయస్సు 57 ఏళ్లలోపు ఉంటే వితంతు పింఛన్, 57 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే వృద్ధాప్య పింఛన్ కేటగిరీలో ఆర్థిక సహాయం అందించనున్నారు.

దరఖాస్తుకు అవసరమైన పత్రాలు

- భార్య ఆధార్ కార్డు
- బ్యాంకు ఖాతా పాస్‌బుక్ మొదటి పేజీ
- మరణించిన భర్త ఆధార్ కార్డు
- భర్త మరణ ధ్రువీకరణ పత్రం

ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి?

గ్రామీణ ప్రాంతాల్లో సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శికి, పట్టణ ప్రాంతాల్లో బిల్ కలెక్టర్‌కు అవసరమైన పత్రాలతో దరఖాస్తు సమర్పించాలి. అధికారులు పత్రాలు, అర్హతలను పరిశీలించి చేయూత పోర్టల్‌లో వివరాలను నమోదు చేస్తారు. అనంతరం ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్ మంజూరు చేస్తారు.

మహిళలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యం

కుటుంబానికి ఆధారంగా ఉన్న పింఛన్‌దారుడు మరణిస్తే నెలవారీ ఆదాయం నిలిచిపోయి భార్య, కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా భర్తపై ఆధారపడి జీవించే మహిళలకు ఈ పరిస్థితి మరింత భారంగా మారుతోంది. ఈ నేపథ్యంలో పింఛన్ సదుపాయాన్ని ఇతర కేటగిరీలకు విస్తరించడం ద్వారా అర్హులైన మహిళలకు ఆర్థిక భరోసా కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే పింఛన్ ఆటోమేటిక్‌గా మంజూరు కాదు. దరఖాస్తు సమర్పించిన అనంతరం సంబంధిత అధికారులు పత్రాలు, అర్హతలను పరిశీలించి నిబంధనల ప్రకారం ఆమోదం తెలుపుతారు. కాబట్టి అర్హులైన కుటుంబాలు ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు.

దేశ సమైక్యతకు అందరం పాటుపడాలి

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, అక్టోబర్ 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





దేశసమైక్యత,సమగ్రతల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు.జాతీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని శని వారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.దేశాన్ని ఐకమత్యంగా ఉంచడంలో కృషిచేసిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యత దినోత్సవం గా నిర్వహించుకుంటున్నామని , దేశానికి దిశ,నిర్దేశం చేసిన ఆయన చిరస్మర ణీయుడని అన్నారు.అనంతరం దేశ ఐకమత్యం,సమగ్రత,భద్రతను కాపా డటానికి స్వయంగా అంకిత మవుతానని, దేశ అంతర్గత భద్రతను పటిష్ట పరచడానికి స్వీయ తోడ్పాటు నందిస్తానని జిల్లా కలెక్టర్ అధికారులు, ఉద్యోగుల చే రాష్ట్రీయ ఏక్తా దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు .రెవెన్యూ అదనపు కలెక్టర్ విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, డి ఆర్ ఓ పాండు, జిల్లా అధికారులు,కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా అలయ్ బలయ్

-ప్రగతి నగర్‌లో ఘనంగా తెలంగాణ అలయ్ బలయ్ -- 2026 వేడుకలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31:

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ఆత్మీయత, ఐక్యతను చాటిచెప్పే తెలంగాణ అలయ్ బలయ్ -- 2026 వేడుకలు నిజాంపేట్ సర్కిల్ పరిధిలోని ప్రగతి నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణవాదులు, ఉద్యమకారులు, సంస్కృతి అభిమానులు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ చరిత్ర, ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమకారుల పాత్ర, తెలంగాణ అస్తిత్వం, భాష, యాస, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలపై చర్చించారు. తెలంగాణ చరిత్రను, ఉద్యమ స్ఫూర్తిని, సంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వలువురు పేర్కొన్నారు. బతుకమ్మ, బోనాలు, దసరా వంటి తెలంగాణ పండుగలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తూ, పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ప్రగతి నగర్‌లో తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని మరింతగా విస్తరించడంతో పాటు తెలంగాణవాదులంతా ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

సమైక్య భారత నిర్మాణంలో వల్లభాయ్ పటేల్ సేవలు అజరామరం

-కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నవీన్

కామారెడ్డి ,అక్టోబర్ 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



స్వతంత్ర భారత నిర్మాణానికి సమర్థమైన పరిపాలన దక్షతను, వాస్తవిక దృక్పథాన్ని ప్రదర్శించ కలిగిన నాయకుడు, సమైక్య భారత నిర్మాణంలో ఆయన చూపిన రాజ నీతిజ్ఞత భారతీయులకు నిరంతర ప్రేరణ ఇవ్వగలధని, ఆధునిక భారతదేశ చరిత్రలో మహాత్మా గాంధీ ఆదర్శ ప్రధాతగా, నెహ్రూ భావుకుడిగా, సర్దార్ వల్లభాయ్ పటేల్ కార్యాచరణ దక్షుడిగా నిలిచారని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ అంపశయ్య నవీన్ అన్నారు.శనివారం నాడు హనుమకొండ ఎక్సైజ్ కాలనీలోని డాక్టర్ అంపశయ్య నవీన్ గ్రంథాలయంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సంస్థ అధినేత డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన, 31 వ తారీఖు నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని, ఏక్తా దివస్ ను పురస్కరించుకొని రాష్ట్రీయ ఏక్తా అభియాన్ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ నేతృత్వంలో ప్రచురించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్రీయ ఏకత అభియాన్ కన్వీనర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ వల్లభాయ్ పటేల్, మహాత్మా గాంధీ ఆశయానికి ఒక కార్యాచరణ విధానాన్ని రూపొందించడమే కాక, మధ్యయుగాల మనస్తత్వంతో మనుగడ సాగించు సంస్థానాధిపతులలో దేశభక్తిని ప్రబోధించి సమైక్య భారత రాజ్య నిర్మాణం చేసి ఆధునిక భారత చరిత్రలో చిరు యశస్సు గడించారనీ. శతాబ్దాలుగా అర్థ బానిసత్వంలో నిరంకుశత్వం కింద మగ్గుతున్న 544 సంస్థానాల ప్రజలను స్వతంత్ర భారత్ లో విలీనం చేయడం ద్వారా వారికి విముక్తిని ప్రసాదించడం పటేల్ జీవితానికి మణికిరీటం అని, మహాభారత కాలంలో శ్రీకృష్ణుని వలె సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర పోరాట కాలంలో కాంగ్రెస్ సంస్థ క్రమశిక్షణకు, స్వాతంత్ర్యన0తర సమైక్య భారత నిర్మాణానికి ఎదురు నిలిచిన వారిని ఓడించడంలో రాజకీయ రంగం నుండి నిష్కర్షింప చేయడంలో గొప్ప రాజనీతిని అనుసరించినాడని అన్నారు. ఈ కార్యక్రమంలో దొంగరి శశికిరణ్, ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సహజ లతో పాటు సాహితీ అభిమానులు పాల్గొన్నారు.

కాషాయపు నీడలో..కాగడై వెలిగిన గుండా మణికుమార్

-బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా నియామకం

-చిట్యాల మండల కేంద్రంలో కాషాయపు సైనికుల సంబరాలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి :(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31



ఊహ తెలిసినప్పటి నుండి కాషా యపు జెండా నీడలో పనిచేస్తూ.. కాగడై వెలిగిన గుండా మణికుమార్ కు భారతీయ జనతా యువ మోర్చా లో కీలక పదవి దక్కింది. జయశం కర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రానికి చెందిన గుండా మణికుమార్ చిన్నప్పటినుండే ఆర్ఎ స్ఎస్ భావజాలాన్ని పునికి పుచ్చు కొని..అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో సభ్యత్వం పొంది..విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేసిన గుండా మణికుమార్ విద్యార్థి, యువకులలో దేశభక్తి భావాలను పెంపొందిస్తూ..యువతను సన్మార్గంలో నడిపించే విధంగా ప్రేరేపిస్తూ..యువతను జాతీయ భావాల వైపు నడిపించే విధంగా విశేష కృషిచేసిన మణికుమార్..చిట్యాల మండలంలో హిందూ భావజాలాన్ని వ్యాప్తి చేయడంలో ఆయన చేసిన విశేష కృషిని గుర్తించిన భారతీయ జనతా పార్టీ అధిష్టానం ఆయన సేవలను మరింతగా ఉపయోగించుకునేందుకు ఆయనకు భారతీయ జనతా యువమోర్చా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీలో కీలక బాధ్యతను అప్పగించింది. బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆయనకు పదవి బాధ్యతలను అప్పగించడంతో చిట్యాల మండల కేంద్రంలో కాషాయ సైనికులు సంబరాలను చేసుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన గుండా మణికుమార్ మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన బాధ్యతలను అప్పగించిన భారతీయ జనతా పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర నాయకులు చందుపట్ల కీర్తి-సత్యపాల్ రెడ్డి, నాగపూరి రాజమౌళి గౌడ్, బిజెపి చిట్యాల మండలం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బుర్ర వెంకటేష్ గౌడ్, మైదం శ్రీకాంత్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనపై పార్టీ పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం పార్టీ పటిష్టత కోసం సేవ చేస్తానని తెలిపారు.

పేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

-అర్హులైన ప్రతి ఒక్కరూ ఎల్వోసీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి: బీఆర్ఎస్ నాయకులు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 31:

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా మెరుగైన వైద్యం పొందలేని పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అందించే ఎల్వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) సదుపాయం ఎంతో ఉపయోగకరమని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చింతల్‌లోని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో 129వ డివిజన్ సూరారం పరిధిలోని సంజయ్ గాంధీనగర్‌కు చెందిన రాగి పుష్పవతి (భర్త స్వర్గీయ రాగి రవి) కుటుంబానికి మంజూరైన రూ.3.50 లక్షల ఎల్వోసీ పత్రాలను డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ కలిసి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు పేదల ఆరోగ్య భద్రతకు బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని నిరుపేదలకు ఎల్వోసీ సదుపాయం ఎంతో తోడ్పాటునిస్తుందని పేర్కొన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అర్హులైన వారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్ధిక్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ నిర్వహణ ప్రతిజ్ఞ

కామారెడ్డి, అక్టోబర్ 31 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



భారతదేశ ఉక్కు మనిషి, తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివస్ (జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా కామారెడ్డి జిల్లా దోమకొండ మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ సమగ్రత, ఐక్యత, సమైక్యత కోసం సర్దార్ వల్లభభాయ్ పటేల్ చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుని ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి , అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆసక్తిని పెంపొందించడమే లక్ష్యం

-కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, అక్టోబర్ 31,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





ఆర్థికంగా వెనుకబడిన గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఆసక్తిని పెంపొందించి, వారిని పరిశోధన రంగం వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా విద్యార్థులకు ఇస్రో సందర్శించే అవకాశాన్ని కల్పించేందుకు ప్రత్యేక పోటీ పరీక్ష నిర్వహించారు. గత సంవత్సరం నిర్వహించిన ఇస్రో క్విజ్ పోటీల్లో సుమారు 250 మంది విద్యార్థులు పాల్గొనగా, ప్రతిభ ఆధారంగా ఎంపికైన 50 మంది విద్యార్థులతో పాటు 30 మంది ఉపాధ్యాయులకు ఇస్రో సందర్శించే అవకాశం కల్పించారు. ఈ సందర్శన ద్వారా విద్యార్థులు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ సాధించిన విజయాలు, అంతరిక్ష విజ్ఞానం, శాస్త్ర సాంకేతిక అభివృద్ధి గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం పొందారు. గత సంవత్సరం వచ్చిన మంచి స్పందనను దృష్టిలో ఉంచుకొని ఈ సంవత్సరం మరింత ఎక్కువ మంది విద్యార్థులకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఇస్రో క్విజ్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 772 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇందులో కామారెడ్డి డివిజన్ నుంచి 552 మంది, బాన్సువాడ డివిజన్ నుంచి 220 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఈ పరీక్ష ద్వారా ప్రతిభ కనబరిచిన 50 మంది విద్యార్థులను, 30 మంది ఉపాధ్యాయులను ఇస్రో విద్యా సందర్శనకు ఎంపిక చేయనున్నారు. ఇకపై ప్రతి సంవత్సరం రెండుసార్లు ఇలాంటి ప్రత్యేక పరీక్షలు నిర్వహించి, మరింత ఎక్కువ మంది విద్యార్థులకు ఇస్రో వంటి ప్రతిష్ఠాత్మక పరిశోధనా సంస్థలను సందర్శించే అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని అలవర్చుకోవాలని, ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని, నూతన ఆవిష్కరణలు మరియు పరిశోధనల వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఆర్థికంగా వెనుకబడిన గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తి పెరగడంతో పాటు భవిష్యత్తులో శాస్త్రవేత్తలుగా, పరిశోధకులుగా ఎదిగేందుకు ప్రేరణ లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం, వారికి ఉన్నత విద్యా అవకాశాలపై అవగాహన కల్పించడం, అంతరిక్ష పరిశోధనల పట్ల ఆసక్తిని పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ శ్రీ గిరి, జిల్లా విద్యాశాఖ అధికారి సి. మల్లికార్జున్, జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి, వివిధ పాఠశాలల భౌతిక, రసాయన, జీవశాస్త్ర ఉపాధ్యాయులు, వివిధ మండలాల నుంచి హాజరైన ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ విద్యార్థుల కలలకు రెక్కలు తొడిగి, వారిని అంతరిక్ష పరిశోధనల వైపు నడిపించే దిశగా కామారెడ్డి జిల్లా కలెక్టర్ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం విద్యారంగంలో అభినందనీయమైన ముందడుగుగా నిలుస్తోంది.

హుజూర్‌నగర్‌లో నవంబర్ 2న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు సమీక్ష సమావేశం

-బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం..
హాజరుకానున్న మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

సూర్యాపేట , అక్టోబర్ 31 , తెలంగాణ పత్రిక,
జిల్లా ప్రతినిధి:



ఉమ్మడి నల్గొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై సమీక్షించేందుకు హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో నవంబర్ 2వ తేదీన బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టభద్రులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు హుజూర్‌నగర్‌లోని కోదాడ రోడ్డులో ఉన్న లక్ష్మీనరసింహ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో ఈ సమావేశం జరగనుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్సీ ఓటరు నమోదు హుజూర్‌నగర్ ఇన్‌చార్జి కంచర్ల కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, పిల్లుట్ల రఘు తదితరులు హాజరుకానున్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, నూతన సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ, క్లస్టర్ ఇన్‌చార్జిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళా, యువజన నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు, పట్టభద్రులు హాజరుకావాలని నిర్వాహకులు కోరారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించడం, నమోదు కార్యక్రమాన్ని సమీక్షించడం, పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రతి ఒక్కరూ పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ నాయకుడు పిల్లుట్ల రఘు విజ్ఞప్తి చేశారు.

సమాజంలో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడం కోసం ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో పోస్ట్ కార్డ్ ఉద్యమం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 31



విద్యార్థుల్లో నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు సమాజంలోనూ చైతన్యం తీసుకురావాలనే లక్ష్యంతో గంభీరావుపేట మండల కేంద్రం లోని ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ మూవ్ మెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ ప్రభుత్వ అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, వివిధ మండలాల్లోని పాఠశాలలకు పోస్టుకార్డుల ద్వారా నీటి సంరక్షణ, విద్యుత్ పొదుపు, పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేస్తూ సందేశాలు రాశారు. విద్యార్థులు నీటి సంరక్షణపై ప్రతిజ్ఞ చేయడం, పాటలు పాడటం, కవితలు చెప్పడం, అవగాహన సందేశాలు అందించడం వంటి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు నీరు, విద్యుత్ మన దైనందిన జీవితంలో ఎంత ముఖ్యమైనవో, వాటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించడం ఎంత అవసరమో తెలియజేశారు ప్రకృతిని కాపాడుకోవడం, నీటి ప్రతి చుక్కను సంరక్షించడం, అవసరం లేనప్పుడు విద్యుత్ పరికరాలను ఆపివేయడం వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు విద్యార్థుల ద్వారా సమాజంలో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందించడమే ఈ పోస్ట్‌కార్డ్ ఉద్యమం ప్రధాన ఉద్దేశం విద్యార్థులు నేర్చుకున్న విషయాలను తమ కుటుంబాలకు, గ్రామాలకు చేరవేస్తూ సామాజిక బాధ్యతతో ముందుకు సాగాలని ఈ కార్యక్రమం సందేశాన్ని ఇచ్చారు ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. నేటి చిన్న ప్రయత్నాలే రేపటి సురక్షిత భవిష్యత్తుకు పునాది. ఈ నినాదంతో ఆక్స్‌ఫర్డ్ హై స్కూల్ విద్యార్థులు సమాజానికి తమ వంతు బాధ్యతగా పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్కిరెడ్డి సంతోష్ రెడ్డి ప్రైమరీ ప్రిన్సిపాల్ పంతులువారి. పద్మజ వైస్ ప్రిన్సిపాల్ చేపూరి కిషన్ అకాడమిక్ ఇన్‌చార్జ్ చాత్రబోయిన దేవరాజు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

మిర్చి, క్యాప్సికం సాగుతో అధిక లాభాలు

-- రైతుకు కలెక్టర్ ప్రశంసలు
-కూరగాయల సాగుతో తక్కువ పెట్టుబడికి అధిక ఆదాయం పొందవచ్చని తెలిపిన రైతు

కామారెడ్డి ,అక్టోబర్ 31, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ కోమిరెడ్డి అంజయ్య సాగు చేస్తున్న మిర్చి మరియు క్యాప్సికం తోటలను సందర్శించి, పంటల సాగు విధానం, దిగుబడి, మార్కెటింగ్, రైతుకు వస్తున్న ఆదాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు కోమిరెడ్డి అంజయ్య మాట్లాడుతూ, తాను గత మూడు సంవత్సరాలుగా క్యాప్సికం పంటను సాగు చేస్తున్నానని తెలిపారు. ఒక ఎకరా విస్తీర్ణంలో క్యాప్సికం సాగు చేసి సుమారు 30 టన్నుల దిగుబడిని సాధించినట్లు వెల్లడించారు. పండించిన పంటను టన్నుకు రూ.40,000 చొప్పున విక్రయించగా, మొత్తం రూ. 12 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. సాగు ఖర్చులు, ఇతర వ్యయాలు పోను సుమారు రూ. 10 లక్షల వరకు నికర ఆదాయం పొందినట్లు సంతోషం వ్యక్తం చేశారు. సంప్రదాయ వరి సాగుతో పోలిస్తే కూరగాయల సాగు ద్వారా అధిక ఆదాయం పొందే అవకాశం ఉందని, ముఖ్యంగా క్యాప్సికం వంటి ఉద్యాన పంటలను శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేయడం వల్ల మంచి దిగుబడితో పాటు మెరుగైన లాభాలు పొందవచ్చని రైతు తన అనుభవాన్ని వివరించారు. గత మూడు సంవత్సరాలుగా క్యాప్సికం సాగు ద్వారా మంచి ఫలితాలు సాధిస్తున్నానని, ఇతర రైతులు కూడా పంటల మార్పిడి విధానాన్ని అనుసరిస్తూ కూరగాయల సాగుపై దృష్టి సారించాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్

రైతుతో మాట్లాడి, ఉద్యాన పంటల సాగులో అనుసరిస్తున్న పద్ధతులు, పంటల యాజమాన్యం, దిగుబడి వివరాలను తెలుసుకున్నారు. సంప్రదాయ పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు దృష్టి సారించడం ద్వారా వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చుకోవచ్చని పేర్కొన్నారు. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకొని, ఆధునిక సాగు పద్ధతులు పాటిస్తూ అధిక దిగుబడులు, మెరుగైన ఆదాయం సాధించాలని రైతులకు సూచించారు. రైతులు తమకున్న భూమి, నీటి వనరులు, మార్కెట్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని ఉద్యాన పంటల సాగును ప్రోత్సహించుకోవాలని, వ్యవసాయ మరియు ఉద్యాన శాఖల అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ అధికారి శ్రీమతి జ్యోతి , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీ మోహన్ రెడ్డి , ఉద్యాన శాఖ అధికారి సుమన్ , ఉద్యాన విస్తరణ అధికారి బాపురెడ్డి , ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్ కొమ్మ మల్లయ్య పదవీ విరమణ



తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 31

ఓదెల .. కొలనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా సుదీర్ఘ కాలం సేవలందించిన కొమ్మ మల్లయ్య పదవీ విరమణ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు హెచ్.ఎం ఎన్. యేసుదాసు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి రమేష్,ఏం. పి డి ఓ అనిల్ రెడ్డి,స్థానిక గ్రామ సర్పంచ్ పల్లె కనకయ్య, ఉపసర్పంచ్ పాకాల సంపత్ రెడ్డి, పి. ఆర్ . టి యు జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, మల్లయ్య గారు తన విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేశారని కొనియాడారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందించి పాఠశాల అభివృద్ధికి విశేష కృషి చేశారని ప్రశంసించారు. అనంతరం కొమ్మ మల్లయ్య దంపతులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేసి శేష జీవితం ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, బంధుమిత్రులు, పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు వీడ్కోలు పలికారు.

రూ.3.50 లక్షల ఎల్ ఓ సి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొందుతున్న బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించేందుకు మంజూరైన చెక్కును బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అందజేశారు. నిర్మల్ టౌన్ ,కురాన్నపేట్ చెందిన తోకల సాయన్న కుటుంబానికి మెరుగైన వైద్యం కోసం రూ.3.50లక్షల ఎల్ ఓ సి చెక్కును అందజేశారు. ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు ఘన నివాళులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 31 (తెలంగాణ పత్రిక)

భారతరత్న, ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 151వ జయంతి సందర్భంగా నిర్మల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనకు ఘనంగా నివాళులర్పించిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్దార్ పటేల్ జీవితం త్యాగం, ధైర్యసాహసాలు, దేశభక్తికి ప్రతీక అని, ఆయన ఆదర్శాలు ప్రతి భారతీయ యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల దౌర్జన్యాల నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించి, ఆపరేషన్ పోలో ద్వారా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడంలో సర్దార్ పటేల్ కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. దేశ సమైక్యత కోసం ఆయన చేసిన సేవలను భారత ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, అయ్యన్నగారి భూమయ్య, బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్, నిర్మల్ పట్టణ అధ్యక్షులు సుంకరి సాయి, సోన్ మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, నిర్మల్ రూరల్ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు శ్రీరామోజి నరేష్, కూన శశాంక్, మాజీ కౌన్సిలర్ బిట్లింగ్ నవీన్, ఏడిపెల్లి నరేందర్, బీజేపీ నాయకులు పొన్నం నారాయణ గౌడ్, కందుల హరీష్, గిల్లి విజయ్, ప్రసాద్, ముత్యాల బంటి తదితరులు పాల్గొన్నారు.

కన్నీటి కష్టాల్లో కలం యోధుడు.. ప్రాణదాతల కోసం ఎదురుచూపు!

-ఎనిమిదేళ్లుగా కిడ్నీ వ్యాధితో పోరాటం

-గుండెకు శస్త్రచికిత్స పూర్తి.. కిడ్నీ మార్పిడికి రూ.20 లక్షలు అవసరం

-దాతలు, జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని కుటుంబ సభ్యుల వేడుకోలు

సూర్యాపేట , అక్టోబర్ 31 తెలంగాణ పత్రిక , జిల్లా ప్రతినిధి

నిత్యం ప్రజా సమస్యలపై తన కలంతో పోరాడే ఓ జర్నలిస్టు నేడు తన ప్రాణాలను కాపాడుకునేందుకు దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నాడు. ఎనిమిదేళ్లుగా కిడ్నీ వ్యాధితో పోరాడుతూ, వైద్య ఖర్చులు భరించలేక ఆర్థిక ఇబ్బందుల్లో చిక్కుకున్నాడు. సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన జర్నలిస్టు ఆవుల మల్లికార్జునరావు దీనస్థితి పలువురిని కలచివేస్తోంది. మధ్యతరగతి కుటుంబానికి చెందిన మల్లికార్జునరావు జర్నలిస్టుగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. సుమారు ఎనిమిదేళ్ల క్రితం కిడ్నీ వ్యాధి బారిన పడటంతో ఆయన జీవితం తీవ్ర సంక్షోభంలో పడింది. కిడ్నీలు పూర్తిగా దెబ్బతినడంతోపాటు గుండెలో రంధ్రం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. కిడ్నీ మార్పిడి కోసం జీవన్‌దాన్ పథకం కింద దరఖాస్తు చేసుకున్నప్పటికీ గుండె సమస్య కారణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముందుకు సాగలేదు.

గుండెకు ఆపరేషన్ పూర్తి.. కిడ్నీ మార్పిడి కోసం ఎదురుచూపు

ఇటీవల గుండె సంబంధిత సమస్యకు శస్త్రచికిత్స చేయించుకోగా సుమారు రూ.3 లక్షలు ఖర్చయ్యాయి. ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని గుండె ఆపరేషన్ పూర్తి చేసుకున్న ఆయనకు ఇప్పుడు కిడ్నీ మార్పిడి మరో పెద్ద సవాలుగా మారింది. ఈ శస్త్రచికిత్సకు సుమారు రూ.20 లక్షలు అవసరమవుతాయని అంచనా వేస్తున్నారు. ఇప్పటికే వైద్య ఖర్చులతో అప్పులపాలైన కుటుంబానికి అంత పెద్ద మొత్తాన్ని సమకూర్చుకోవడం కష్టసాధ్యంగా మారింది.

నాన్న కోసం ఎదురుచూస్తున్న చిన్నారులు

మల్లికార్జునరావుకు తల్లి, భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. కుటుంబమంతా ఆయనపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కుటుంబానికి అండగా నిలవాల్సిన వ్యక్తి అనారోగ్యంతో మంచానికే పరిమితమయ్యే పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు ప్రాణాలను కాపాడుకోవాలన్న ఆరాటం, మరోవైపు కుటుంబ భవిష్యత్తుపై ఆందోళన ఆయనను వెంటాడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో దాతలు, మానవతావాదులు స్పందించి కిడ్నీ మార్పిడి చికిత్సకు ఆర్థిక సహాయం అందించాలని మల్లికార్జునరావు కుటుంబ సభ్యులు కన్నీటితో వేడుకుంటున్నారు.



ఆర్థిక సహాయం అందించాలనుకునే వారి వివరాలు

గూగుల్ పే: 9010201870

బ్యాంకు ఖాతా వివరాలు:

- బ్యాంకు: ఎస్‌బీఐ, కోదాడ మెయిన్ బ్రాంచ్
- ఖాతా నంబర్: 20070785532
- ఐఎఫ్ఎస్‌సీ: ఎస్‌బీఐఎన్×ఎస్‌బీ0006315

చిన్న సహాయం.. ఒక నిండు ప్రాణానికి భరోసా!

ఒక్కొక్కరు అందించే చిన్న మొత్తమైనా కలిస్తే ఓ నిండు ప్రాణాన్ని కాపాడేందుకు ఉపయోగపడుతుంది. ప్రజా సమస్యలపై నిరంతరం వార్తలు రాసే కలం యోధుడికి నేడు సమాజం అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైంది. జర్నలిస్టు సంఘాలు, తోటి పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, దాతలు మానవతా దృక్పథంతో స్పందించి మల్లికార్జునరావు చికిత్సకు చేయూత అందించాలని విజ్ఞప్తి. మీరు అందించే సహాయం ఆయనకు కొత్త జీవితంపై ఆశను కలిగించవచ్చు.. ఒక కుటుంబానికి తిరిగి చిరునవ్వును అందించవచ్చు!

కొడంగల్ అభివృద్ధికి కేంద్రం సహకారం.. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలి!

-రోడ్ల విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం ఇవ్వాలి: ఎంపీ డీకే అరుణ

-కొడంగల్ అభివృద్ధిపై డీకే అరుణ గళం.. ప్రభుత్వానికి పలు డిమాండ్లు

-ఇళ్లు కోల్పోయిన వారికి న్యాయమైన పరిహారం ఇవ్వాలి: డీకే అరుణ

-పాలమూరు--రంగారెడ్డి ప్రాజెక్టును జూరాల అప్రోచ్‌తో పూర్తి చేయాలి

-ఆరు గ్యారంటీలు అమలు చేయాలి.. ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి

-కొడంగల్ ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి: ఎంపీ డీకే అరుణ

కొడంగల్, (అక్టోబర్ 31) తెలంగాణ పత్రిక ప్రతినిధి:

కొడంగల్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లా సమగ్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తోందని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. శనివారం కొడంగల్ అసెంబ్లీ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె పలు అంశాలపై మాట్లాడారు. రోడ్ల విస్తరణ పనుల్లో భాగంగా ఇళ్లు, ఆస్తులు కోల్పోతున్న బాధితులకు నిబంధనల ప్రకారం న్యాయమైన పరిహారం అందించాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని, అయితే వాటి కారణంగా నష్టపోతున్న ప్రజలకు అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు. పాలమూరు--రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని జూరాల అప్రోచ్‌తో పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కొడంగల్‌తో పాటు ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రతి ప్రాంతానికి అభివృద్ధి ఫలాలు అందాలని అన్నారు. నవంబర్ 2న హైదరాబాద్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా పాదయాత్రలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం కొడంగల్ మండలం రుద్రారం



గ్రామంలో నిర్వహించిన బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి డీకే అరుణ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొడంగల్ ప్రజల పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉన్న బాధ్యతను గుర్తు చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని అన్నారు. ప్రతి ఎకరాకు సాగునీరు అందించడంతో పాటు ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్లు కల్పించాలని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో బీజేపీకి ఒక్క అవకాశం కల్పిస్తే డబుల్ ఇంజిన్ ప్రభుత్వంతో అభివృద్ధి చేసి చూపిస్తామని పేర్కొన్నారు. ఈ రెండు కార్యక్రమాల్లో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె. సత్య యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి, పగడాకుల శ్రీనివాస్, పూనం చంద్ లహటి, ప్రతాప్ రెడ్డి, కొడంగల్ అసెంబ్లీ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు, యువ నాయకుడు ముకుందు, మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, బాబయ్య నాయుడు, రవీంద్ర నాయక్, సాయి కుమార్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భగవంతుడు ప్రాణమిస్తే.. కడదాకా తోడుండే ఆత్మబంధువులు వీళ్లే

-సిరిసిల్ల చివరి వీడ్కోలు గొంతుకలు.. ఏ ఇంట విషాదం నిండినా మొదటి పిలుపు వీరికే!

-ధనవంతుడైనా, పేదవాడైనా, బిచ్చగాడైనా.. ఏ కులమైనా, ఏ మతమైనా తేడా చూపని గొప్ప సేవకులు!

తెలంగాణ పత్రికా ప్రతినిధి సిరిసిల్ల

ఈ సమాజం, ఈ ప్రభుత్వం ఏమి ఇచ్చి వీళ్ల రుణం తీర్చుకుంటుంది?

సమస్త కులాలు, మతాల ప్రజలు సామరస్యంతో నివసించే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో రోజూ ఎక్కడో ఒకచోట మరణ మృదంగం మోగుతూనే ఉంటుంది. ఏ ఇంట విషాదఛాయలు అలముకున్నా, బంధుమిత్రుల కంటే ముందుగా గుర్తుకొచ్చేది.. కన్నీళ్ల మధ్య మొదటి ఫోన్ కాల్ వీరికి అంబేద్కర్ నగర్‌కు చెందిన ఈ ఆత్మబంధువులకే. తెల్లని దుస్తులు, భుజాన డప్పు, నిశ్శబ్దంగా నిలబడే గంభీర ముఖాలు.. వీరు వస్తేనే అంతిమయాత్రకు ఒక రూపు వస్తుంది. ఊరు చివర శ్మశానం దాకా తోడై ఉండి, మట్టిలో కలసే వరకు సాగనంపే నిజమైన ప్రజాసేవకులు వీరే.

రక్తసంబంధీకుల కంటే ముందే వస్తారు:

ఆపద వస్తే ఆదుకోవడానికి బంధువులు వస్తారేమో గానీ, ప్రాణం పోయాక ఆ కడసారి ప్రయాణంలో తోడురావడానికి సొంత చుట్టాలు కూడా వెనుకంజ వేసే రోజులివి. కానీ, పిలవగానే పరుగెత్తుకొస్తారు. కన్నపిల్లలు, రక్తసంబంధీకులు దూర ప్రాంతాల నుంచి రావడానికి సమయం పట్టినా.. వీరు మాత్రం క్షణాల్లో ఆ ఇంటి ముందు వాలిపోతారు. శవం ఉన్న క్షణం నుండి కర్మకాండ ముగిసి మట్టిలో కలిసే వరకు అనుక్షణం వెంటే ఉంటారు.

రోజుకు నాలుగైదు అంతిమయాత్రలు.. ఆగని పిలుపులు:

సిరిసిల్ల పట్టణంలో వృద్ధాప్య సమస్యలు, ఇతర అనారోగ్యాలతో రోజుకు కనీసం ముగ్గురు, నలుగురు చొప్పున మరణిస్తుంటారు. ప్రతి మరణం వెనుక ఒక గుండెకోత, ప్రతి యాత్ర ముందు వీరి బాజా మోత తప్పనిసరి. దీంతో



వీరికి పండుగలు, పబ్బాలు, సెలవులంటూ ఏమీ ఉండవు. అర్ధరాత్రి పిలిచినా, అపరాత్రి పిలిచినా బాధ్యతగా అడుగులు వేస్తారు. ఏటా వందలాది మందిని, తమ జీవితకాలంలో వేలాది మందిని కడసారిగా సాగనంపిన ఘనత వీరికే సొంతం.

సృష్టికర్త తర్వాత స్థానం వీరిదే:

ఈ సృష్టిలో భగవంతుడు ప్రాణం పోసి పంపితే, ఈ లోకంలో బంధాలు, అనుబంధాలు అన్నీ మధ్యలోనే ముగిసిపోతాయి. కానీ ప్రాణం వదిలిన మనిషిని కడతేర్చి, మట్టిలో కలిసే వరకు తోడుండే నిజమైన ఆత్మబంధువులు, స్నేహితులు వీరే. ధనికుడైనా, పేదవాడైనా, బిచ్చగాడైనా సరే.. ఏ కులమైనా, ఏ మతమైనా వీరికి ఎలాంటి తేడా ఉండదు. అందరినీ ఒకేలా ఆత్మీయంగా సాగనంపుతారు. నిశ్శబ్దంగా సాగే దుఃఖంలో అంతిమ మార్గాన్ని చూపే ఏకైక గొంతుగా వీరి నాదం మార్మోగుతుంది.

రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత అందరిదే:

ఇంతటి మహోన్నతమైన, నిస్వార్థమైన సేవ అందిస్తున్న ఈ ఆత్మబంధువుల రుణం ఈ సమాజం, ఈ ప్రభుత్వం ఎలా తీర్చుకుంటుంది అనేది ఇప్పుడు ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన ప్రశ్న. చావు ఇంట్లో ఇచ్చే కొద్దిపాటి మొత్తాన్నే తృప్తిగా స్వీకరిస్తూ, నిరుపేదల వద్ద రూపాయి కూడా ఆశించని ఈ రియల్ హీరోలను ప్రభుత్వం తక్షణమే గురుతించాలి. అధికారిక గుర్తింపు కార్డులు, ఉచిత డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, నెలానెలా పింఛన్, ప్రమాద కాపాడు బీమా వంటి వసతులు కల్పించి ఆదుకోవాలి. మరణంలోనూ మనిషికి గౌరవాన్ని ఇచ్చే ఈ అమూల్యమైన సేవకులకు తగిన న్యాయం చేయడమే సమాజం వీరికి ఇచ్చే నిజమైన గౌరవం....

ఎల్ నినోను అత్యవసర పర్యావరణ విపత్తుగా ప్రకటించాలి, సహాయ చర్యలు చేపట్టాలి



(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31 తార్నాక :

తెలంగాణ ప్రభుత్వం ఎల్ నినోను అత్యవసర పర్యావరణ విపత్తుగా ప్రకటించి వ్యవసాయ కూలీలకు, అసంఘటిత కార్మికులకు సహాయక చర్యలు అందించాలని. ముందు జాగ్రత్త అత్యవసర చర్యలు చేపట్టాలని. తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూని యన్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండ రామ్మకు శనివారం వినతి పత్రం అందించారు. తెలంగాణలో నూటికి 80 శాతంగా ఉన్న అసంఘటిత కార్మికులు, అందులో 50 శాతంగా ఉన్నట ఎంటి వ్యవసాయ కూలీలు పౌష్టికా హారం లేక పనులు లేక ఆర్థిక ఇబ్బందులతో సతమవు తామహుడుతు న్నటువంటి పరిస్థితులలో ఎల్ నినో ప్రభావం గ్రామీణ, పట్టణ ప్రాంతంలోని వ్యవసాయ కూలీలు, అసంఘటిత కార్మికులు ఆకలితో అలమటిం చాల్సినటు వంటి దుస్థితికి నెట్టబడేటువంటి ఒక పర్యావరణ విపత్తు నుంచి కాపాడాల్సినటువంటి బాధ్యత తెలంగాణ ప్రభుత్వం పైన ఉన్నది. కావున యుద్ధప్రాతిపదిక పైన సహాయక చర్యలు తీసుకొని ప్రత్యామ్నాయ పనులను గాని, పనులు కోల్పోయినటువంటి దినాలకు, వేతనాలు ప్రభుత్వమే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ కోదండరాం సార్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దృష్టికి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూని యన్ మహిళా నాయకులు కవిత, కల్లెపు చంద్రశేఖర్ ప్రసాద్ తోపాటు టియు జేఏసీ రాష్ట్ర అధ్యక్షు లు తుమ్మల ప్ర ఫుల్ రామ్ రెడ్డి, కంచర్ల బద్రి 1969 ఉద్యమకారులు రంగారెడ్డి, శంకర్రావు, అంతారి హరి ప్రసద్, తెలంగాణ మహిళా ఉద్యమకారులు బాకారం లావణ్య, సుజీ, పుష్ప ,అంజలి కుమారి, రాణి,లలిత, లలిత తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవే లక్ష్యంగా.. అభివృద్ధే ధ్యేయంగా యువ నాయకుడు



-మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 31

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ వైద్య విద్యను అభ్యసించి సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువై, అనంతరం రాజకీయాల్లో అడుగుపెట్టి ఎమ్మెల్యేగా ఎదిగిన యువ నాయకుడు మైనంపల్లి రోహిత్ రావు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా మెదక్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ప్రజా సమస్యల పరిష్కారం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు.

వైద్య విద్య నుంచి రాజకీయ ప్రస్థానం..

1997 నవంబర్ 1న హైదరాబాద్‌లో జన్మించిన మైనంపల్లి రోహిత్ రావు రాజకీయ నేపథ్యం కలిగిన కుటుంబంలో పెరిగారు. తండ్రి మైనం పల్లి హన్మంతరావు రాజకీయ అనుభవాలు ఆయనకు ప్రజాజీవితంపై ఆసక్తిని పెంచాయి. హైదరాబాద్‌లోని మెడిసిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేసిన ఆయన, మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా పేదలకు సహాయం, కరోనా సమయంలో సేవలు, మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ వంటి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

10,157 ఓట్ల మెజారిటీతో విజయం..

2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున మెదక్ బరిలో నిలిచిన రోహిత్ రావు, బీఆర్ఎస్ అభ్యర్థి పద్మా దేవేందర్ రెడ్డిపై 10,157 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నియోజకవర్గంలో రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, రైతుల సమస్యలు, పేదలకు గృహ వసతి వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో

జన్మదిన శుభాకాంక్షల వెల్లువ..

నవంబర్ 1న జన్మదినం జరుపుకుంటున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతి నిధులు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ప్రజాసేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, మెదక్ నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన ముద్ర వేయాలని ఆకాంక్షిస్తున్నారు.